THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY

OU_204921

UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below.

శ్రీ

ఉషానాటకము

సటిప్పణము.

మదరాసు క్రిస్టియన్ కాలేజిలో
గీర్వాణభాషా ప్రధానోపాధ్యాయుఁడుగాను
ఉపభాషావిచారణాధికారిగాను ఉండిన
వేదము - వేంకటరాయశాస్త్రిచే

విరచితమై

స్వకీయ
జ్యోతిష్మతీ ముద్రాక్షరశాలయందు
మదరాసు ముత్యాలపేట, మల్లికేశ్వరవీధి, నెం 4 లో,
ముద్రితమై
ప్రకటింపఁబడినది.

రెండవ కూర్పు.

1913 - వ సం.

All Rights Reserved.

దీని వెల 8 అణాలు.

నాటకపాత్రములు.

పురుషులు.

సూత్రధారుఁడు.

నలకూబరుఁడు.

బాణుఁడు.

కుంభాండుఁడు.—బాణునిమంత్రి.

ఆహ్లాదనుఁడు.—బాణపుత్త్రుఁడు.

గంభీరవేది.—ఉషకై బాణుఁ డుద్దేశించిన వరుఁడు.

ప్రతీహారి.

హాహా హూహూవులు.—గంధర్వులు.

అగ్ని, ఆదిత్యుఁడు, వాయువు, చంద్రుఁడు.

అనిరుద్ధుఁడు.—కథానాయకుఁడు.

విదూషకుఁడు.

కంచుకి.

పురుషుఁడు —(కారాగృహ సేవకుఁడు.)

[illegible]నాయకుఁడు, పతాకానాయకుఁడు.

శ్రీకృష్ణుఁడు.

శివజ్వరము, విష్ణుజ్వరము.

ఇంద్రుఁడు.

స్త్రీలు.

నటి.

రాణి.—(బాణునిభార్య.)

ఉష.—బాణసుత, కథానాయిక.

చిత్రరేఖ.—కుంభాండసుత, ఉషాసఖి.

కరేణుక.—ఉషాధాత్రేయి.

మదనిక, కుముదిక.—ఉషచెలులు.

రంభ, ఊర్వశి, మేనక.

శంఫరిక, కలవాణి.—ద్వారకలో ఉద్యానపాలికలు.

రుక్మిణి.

శ్రీ

ఉష.

ఉ. శ్రీరమణాత్మచోరుని వశీకృతబాణసుతాభిసారునిన్
మారకుమారునిన్ బలిరమామహితాసురభూవిహారునిన్
గోరకధన్వకూటమునఁ గోవ్రర మెవ్వతె నిల్పి కాచె నా
శారిక పల్కుఁగాత సరసస్వరసంపద మీకు భద్రముల్. ౧

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు.—చాలును. అతివిస్తర మేల? ఆర్యా,

నటి.—[ప్రవేశించి] ఏమివిశేషము ఆర్యపుత్త్రా?

సూత్ర.—ఆర్యమిత్రులు ఉషనే కనఁగోరుచున్నారు.

నటి.—ఆహాహా! మనకు వెండియు మంచికాలము వచ్చినది, ఆర్యపుత్త్రా?

సూత్ర.—మఱి యీయార్యమిత్రులకు శ్రీవేంకటరాయశాస్త్రిలవారి ప్రబంధంబులపై నింతమక్కువకుం గతం బెఱుంగుదువా?

నటి.—ఎఱుఁగ కేమి ఆర్యపుత్త్రా, వక్కాణించెద వినుము.

సీ. ధాత్రిసాహస్రప్రచారంబుగా నాట । కములుఁ దన్నిగమంబుఁ గఱపినారు,
సర్వజ్ఞసింగమసార్వభౌమునిగద్దె । యెక్కనదొరగమది కెక్కినారు.

---

౧. పద్యము—శ్రీపతియగు నారాయణునికి మనోహరుఁడును, తన్ను బాణపుత్త్రియయిన యుష వలచి వనకై ఇల్లు వదలి ఏకాంతభూములకు వచ్చునట్లుగా చేసికొని, బలిచక్రవర్త్తియొక్క సంపదచేత మహనీయము లయిన పాతాళ ప్రదేశములందు విహరించినవాఁడును, అయిన ప్రద్యుమ్నపుత్త్రుని అనిరుద్ధుని ఆపాతాళమార్గ మయిన ప్రద్యుమ్నకూట మనెడి పర్వతగుహయందు ఏశారికాదేవి కోవ్రము నిల్పినదియుం బోలె వెలసియుండి ఆబాణాదులవలననుండి రక్షించినదో, ఆశారికాదేవి (గోరవంక యని శ్లేష) మధుర మయిన కంఠస్వరముతో నాట్య ప్రయోగమునకు సామాజికులకును కవికిని శుభములను పలుకును గావుత.

ఆర్యమిత్రులు=విద్వాంసులయిన పెద్దలు.

౨ ప.—ధాత్రి=పృథ్వి. తన్నిగమంబున్ = ఆనాటకముల లక్షణమును. కఱపినారు=నేర్పినారు. సర్వజ్ఞసింగమనీఁడు వేంకటగిరి సంస్థానము నేలుచున్న శ్రీ శ్రీ రాజ

హూణరూపకరసం బుదరంబు నిండార । దిగఁద్రావి గబ్బునఁ ద్రేఁచినారు,
టాటోటుఁగవులు పటాపంచ లై మాయఁ । గాంచిక వాణి కర్పించినారు,
తే. కాళిదాసుశకుంతల నేలినారు,
మించినప్రతాపకృతిని నిర్మించినారు,
తగదొకో శాస్త్రిగారిగ్రంథమును గోర
మహిత వస్తు పరాయణ మానసులకు. ౨

సూత్ర.—బళి బళి ! రసజ్ఞవుగదా. మఱి యిప్పు డీనాటకము నాడుదము మనము గలుగుకీర్తిచే మనపాత్రము లెల్ల నేమగుదురో !

నటి.—పంచదారబొమ్మ లగుదురు; కాని, చీమలు పట్టవు లే. సరియె కాని, ఇక్కాలమున కవితాకామిని పండితులకడకు వచ్చుట లేదే, ఈమనీషికడకుమాత్రము ఎట్లు వచ్చినదో !

సూత్ర.—ఎట్లు వచ్చినదో, వచియించెద వినుము.

తే. కత మరయుదేని, తదపత్యకములఁ గృతులఁ
జూచి విని మెచ్చు చతురుల సుకృత భరము;
విధ మడుగుదేని, వలరాచవేఁడు ఱేగిచి
కలిమిదొరపట్టి నిదె రంభ గవసినట్లు. 3

[అని నిష్క్రమింతురు.

ప్రస్తావన సమాప్తము.

గోపాలకృష్ణ యాచేంద్ర మహారాజావారి పూర్వులలో మహనీయుఁడు, సర్వవిద్యావిశారదుఁడు. హూణరూపకరసంబు=షేక్స్పియరు లోనగువారి యింగ్లీషు నాటకములందలి రసమును. కాంచికన్ - విమర్శన గ్రంథమాలికను. మహిత...లకున్=పూజిత మయిన యర్థమందు ఆసక్తమైన మనస్సు గలవారికి.

పంచదార—కీర్తి తెలుపుగాన దానివ్యాప్తిచేత తెల్ల నగుదు రని భావము.

మనీషి=విద్వాంసుఁడు.

3 ప.—కవితాకామిని ఈమనీషికడకు వచ్చినందులకు నీవు కారణ మడిగెదవో విధ మడిగెదవో ? కారణ మే మనఁగా,—వీరి శిశువు లయిన గ్రంథములను చూచి విని సంతోషించెడి సామాజికాదులు చేసికొన్న పుణ్యరాశియే కారణము. విధ మే దనఁగా—ఇదె ఈరంభ కుబేరపుత్త్రుని నలకూబరుని తా వలచి మన్మథోద్దీపనచే వెదకికొని వచ్చి కూడిన విధమే ఈయనను కవితాకామిని వచ్చి కూడినవిధము.

శుద్ధవిష్కంభము.

స్థలకము:—అలక, చైత్రరథము.

నలకూబరుఁడు ప్రవేశించును.

నల.—[ఊర్ధ్వ మవలోకించుచు]

క. చల్లనివెలుఁగని యీజా
బిల్లిని డాసితిని ; గందువేఁడిటిపోదగ
యిల్లయి, కేలగు మంటలు
సల్లెడుసోఁకు డిది ; దీనిచదురులు దెలిసెన్. ౪

హా! రంభ లేక నలకూబరుఁడు కల్ల గదా!

రంభ.— [ప్రవేశించి] కలిమిసామిపట్టి లేక రంభమాత్రము కల్ల గాదా? అది సరిగాని, ఏవి మంటలు సల్లుచున్నవి?

నల.—ఈ చంద్రకరములు, నీవు లేనితఱిని, నామీఁదికి.

రంభ.—ఇవి మహోపకారులు గదా! ఇవి గదా అమరావతినుండి నన్నిటకుం ద్రోచినవి!

నల.—మఱి యీతడ వేల గలిగినది?

రంభ.—'ఎట్లు గండము తప్పించుకొని వచ్చితివి?' అని యడుగుము.

నల.—వడివడి సూచాయగా వివరింపుము.

రంభ.—నేఁడు దేవేంద్రుం డోలగంబుండెను. మే మాడుచుంటిమి. దిక్పాలు రెవ్వరును రాలేదు. ఏల యని యింద్రుఁడు కత మరయుచుండఁగా అత్యంతవికృత రూపు లిరువురు ప్రవేశించిరి. అసుర లనుకొని మహేంద్రుఁడు వజ్ర మెత్తఁగా, వారు 'నే నగ్నిని,' 'నే నాదిత్యుఁడను,' అని తెల్పుకొని శరణువేఁడిరి. ఇంద్రుఁడు వికృతికి కారణ మడుగఁగా వారు 'బాణాసురునితపోనలమునకు మాడి యిటులైతిమి,

- - - - - - - - - - - - - - - - - - - -

చల్లనివెలుఁగు గని యీ చంద్రునిఁ గూర్చి వచ్చితిని. ఇది చంద్రుఁడు గాఁడు, మ సేమనఁగా, మచ్చ యనెడు పొదలో నివసించి మంటలు మండెడు కొఱవిదయ్యము. ఇదె దీని టక్కు. నాకు బోధపడినది.

తపోనలమునకు=తపోగ్నికి. హరనేత్రములలో=శివునికన్నులలో (శివునికి చంద్ర సూర్యాగ్నులు కన్నులు గదా.) పాకశాసనుఁడు=ఇంద్రుఁడు.

మమ్ముఁ గావవేని మే మిఁక హరనేత్రములలోఁ దాఁగి వెలువడము.' అనిరి. అంతఁ బాకశాసనుఁడు 'మీ కా శరణ మేని కలదు. ఇఁకె బాణుఁడు తనవేయిచేతులతోను నావేయికన్నులనుం జెఱికవేయును, నాకు దిక్కెవ్వరు ?' అని గద్దియ దుమికి తల్లడిల్లఁగా, అందఱును—

నల.—[నవ్వుచు] మీపావడలే శరణ మని నిశ్చయించిరా ?

రంభ.—[నవ్వుచు] అవును, వా రట్లే నిశ్చయించిరి.

నల.—[నవ్వుచు] అగ్నియుం జొచ్చె నని మీరు భయపడితిరా ?

రంభ.—[నలకూబరునికి లఘుచపేట మిచ్చుచు] మేము బాణతపోగ్నికి భయపడి మావలనఁ గా దంటిమి. వారివలన నేశాపమేని భరింతు మంటిమి.

నల.—మఱి యీగండము మీ కెట్లు తప్పినది ?

రంభ.—అనుకంపమానమానసు లయిననారదమునీంద్రులవలన.

నల.—ఎట్లు ?

రంభ.—ఆసమయమున వా రచ్చటికి విచ్చేసి సత్కృతులై కార్య మడిగి విని, ప్రణతల మమ్ముం గనికరించి బాణతపోవిఘ్నము మావలనం గా దని తెలిపి, నారాయణుఁడే శరణ మని యానతిచ్చిరి.

నల.—మఱి యిపు డందఱును గురుపురస్సరులై కలశాంభోనిధికిం బోయిరా ?

రంభ.—వా రట్లే సమకట్టిరిగాని,—

నల.—మఱి యేమి ?

రంభ.—మఱి నారదులవారు వారించి యిట్లు తెరువు చెప్పిరి.—

ఉ. ద్వారక నున్నవాఁ డిపుడు దానవకాలుఁడు వాసుదేవుఁడై;
మారునిసౌరు మెచ్చనికుమారి యుషాఖ్య వెలుంగు దాయకున్;
మీరు మురారిపౌత్త్రునికి మీయరిపుత్త్రికి స్వాప్నసంగమున్
గూరుపరయ్య; మీయెడరు గొబ్బున వేలుపులార తీఱెడున్. ౫

చపేటము=చెంపకాయ. అనుకంపమాన మానసులు = కనికరించుచున్న మనస్సు కలవారు. ప్రణతలన్=నమస్కరించినవార మగు. గురు పురస్సరు లై = బృహస్పతి ముందు పోవువాఁడుగాఁగలవా రై. కల శాంభోనిధికిన్=పాల సముద్రమునకు.

౫ ప.—అసురసంహారుఁడయిన నారాయణమూర్తి ఇప్పుడు వసుదేవ పుత్త్రుఁడుగా జనించి శ్రీ కృష్ణరూపమున ద్వారకాపురములో నున్నాఁడు. మీవైరి యగు బాణాసురునికి మన్మథుని సౌందర్యమును సయితము మెచ్చకోనట్టి కూఁతురు ఉష యనుకన్య కలదు.

ఇట్లు బోధించి నారదులవారు మాప్రణతులు గైకొని యంతర్ధాన మైరి.

నల.—మఱి యింద్రాదులు ?

రంభ.—ఇంద్రాదులు మదనునిం దలంచిరి. అతఁడు నొయ్యారంబులు మీఱ సపరివారుఁడై యరుదెంచెను.

నల.—అంతట ?

రంభ.—అంతట నగ్న్యాదిత్యపురుహూతు లాతనిని నుగ్గడించిరి:—"ఓయి మనోభవుఁడా,

మత్త. నాదుకీలలు సున్న నీయరుణప్రవాళముముందఱన్ ;
నాదు వెల్గులు సున్న నీతరుణంపుమొల్లలముందఱన్ ;
నాదువజ్రము సున్న నీపికనాదభల్లముముందఱన్ ;
నీదుప్రాభవ మెట్టిదో నవనీతచోరుప్రియాత్మజా !" ౬.

ఇట్లు నచ్చికబుచ్చిక యిచ్చకంబుల మచ్చుఁ జల్లి కార్యముం దెలిపి, ఉషం గోడలిం జేసికొమ్మని వేఁడిరి.

నల.—ఇఁక నీవు చెప్పనేల? ఉష తనకోడ లనఁగానే ఉప్పొంగి మాఱు పలుకక మారుఁ డంగీకరించెను.

రంభ.—అట్లే.

నల.—బాపురే ! ముందు స్వారస్య మున్నది ! అనంతరము ?

రంభ.—అట్లు బాణతపఃకాలంబున దివియందె యుండి కాయవ్యూహవిద్యాప్రభావంబున బాణగృహంబునం గొలుచుమన్నయింద్రాదులు ప్రాప్తవరుఁడై వచ్చు

మీరు కృష్ణ పౌత్త్రునికి అనిరుద్ధునికిని మీవైరికూఁతు రయిన యీ యుషకును కలహో పొందును ఘటియింపుఁడు; అందుపయి మీ దుఃఖము తత్క్షణమే తీఱిపోవును.—ఆశ్రీకృష్ణులవారే తీర్తు రనుట.

ఆదిత్య పురుహూతులు=సూర్యుఁడును దేవేంద్రుఁడును. ఉగ్గడించిరి=స్తుతించిరి.

౬ ప.—కీలలు=మంటలు. అరుణప్రవాళము = ఎఱ్ఱనిచిగురు. తరుణంపుమొల్లల= లేఁతమల్లెపూవుల.

వజ్రము = వజ్రాయుధము. పిక...ము = కోకిలకూఁత యనెడు బల్లెము. నవ...జా = వెన్నదొంగ యనుంగు పుత్త్రుఁడా—మన్మథుఁడా అనుట—నీవు భూలోకమందు పనిచేయవలసియున్న దని సూచించుటయు.

కాయ వ్యూహ విద్య = దేహములను అనేకములనుగా చేసికొను సాధన మయిన

బాణుని యథాపూర్వ మచ్ఛలంబునం గొలువ కాయబాహుళ్యోపసంహారపరు లై యసురలోకంబున కరిగిరి. ఊర్వశ్యాదులును హాహాహూహూవులును వారి నే యనుగమించిరి. నే నటం జంద్రపాదతాడిత నై యిటం బ్రాణనాయకు నొడిం బడితిని.

నల.—బళి బళి !

క. మంటలపోఁ కైన న్నపు
డంటి యెఱియఁ జేసి, యిప్పు డమృతపువెల్లిన్
గెంటి మనుచు నీకొంటుకుఁ
దుంటవిలుతుమామ కెరఁగుదున్ భక్తిమెయిన్. ౨

రంభ.—

క. బాణునికొలువున కల గీ
ర్వాణులు సన, మనము పంచబాణుకొలువుకై
ప్రాణేశ రమ్ము పోదము ;
నాణెం బిది గాదొ యిట్లు నలుఁగుటకంటెన్? ౩

[అని నిష్క్రమింతురు.

శుద్ధవిష్కంభము ముగిసినది.

యోగవిద్య. అచ్ఛలంబునన్ = కపటములేక. కాయ...లై = పెద్దదేహములను తగ్గించుకొనం గడంగినవారై. చంద్ర...నై=చంద్రకిరణములచే కొట్టఁబడినదాన నై-చంద్రుఁడు కాళ్లతో తన్నఁగా అనియు.

౨ ప.—తుంటవిలుతుమామకున్=మన్మథుని మేనమామ యయిన యీచంద్రునికి. ఎరఁగుదున్ = నమస్కారము చేసెదను.

ప్రథమాంకము.

స్థలకము.—శోణపురి, బాణస్వాగతమండపము.

బాణుఁడు కుంభాండుఁడును ప్రవేశించి

యథోచిత ముపవిష్టు లగుదురు.

అగ్నివాయ్వాదిత్యాదిపరివారము యథార్హము నిలిచి కొలుచుచుండును.

కుంభా.—అసురచక్రవర్తీ, త్రిజగతీపతీ, ఏలినవారితపఃప్రకారము విని మా శ్చర్యపడు మంటిమి. వరములు విన్న నేమగుదుమో!

బాణ.—మంత్రిసత్తమా కుంభాండా,

క. బాణుఁ డనుపే రహాహా! వి
న్నాణంబుగ నాకు నిడిరి నాతలిదండ్రుల్;
బాణగతి ముందటికే యను
పోఁడిమి యెఱుఁగవొకో మంత్రిముఖ్యుఁడ ప్రగదా. ౯

ఏరీ మనవా రందఱు?

రాణి, ఆహ్లాదనుఁడు, ఉష, చిత్రరేఖ, గంభీరవేదియుఁ,

ప్రవేశింతురు.

రాణి.—ప్రాణేశ్వరులకు ప్రణామము. [అని మ్రొక్కి] ఆర్యపుత్త్రుని శుభ దర్శనముచే కృతార్థురాలను.

బాణ.—రా రమ్మా, ప్రేయసీ, ఇటఁ గూర్చుండుము. [రాణి కూర్చుండును.

ఆహ్లా.—ఆహ్లాదనుఁడను నాయనగారిపాదములకు ప్రణమిల్లుచున్నాను.

[అని ప్రణమిల్లును.

బాణ.—రా పోయి, నాయనా, రా కూర్చుండు [ఆహ్లాదనుఁడు కూర్చుండును.

ఉష.—నాయనగారిపాదములకు ఉష ప్రణమిల్లుచున్నది. [అని యట్లుచేయును.

బాణ.—రా, అమ్మా, రా. [అని దగ్గఱ కూర్చుండఁ బెట్టుకొనును.

చిత్ర.—మామగారిపాదములకు చిత్రరేఖను మ్రొక్కుచున్నాను. [అని మ్రొక్కును.

---

౯ ప.—విన్నాణంబు = నేర్పు. ఇడిరి = పెట్టినారు. ప్రణమిల్లును = మ్రొక్కును.

బాణు.—కల్యాణము, కల్యాణము, కూర్చుండుము, నీచెలికడనే.

[చిత్రరేఖ ఉషకడం గూర్చుండును.

గంభీ.—మామగారిపాదములకు గంభీరవేదిని మ్రొక్కుచున్నాను.

[అని యట్లు చేయును.

బాణు.—కల్యాణము కల్యాణము, కూర్చుండుము. [గంభీరవేది కూర్చుండును.

బాణు.—మంత్రిపుంగవా, మనవారందఱు క్షేమమా ?

కుంభా.—ఏలినవారిప్రతాపము కాచుచుండ క్షేమము గాకేమి ?

బాణు.—దేవతలు మిమ్ము చక్కఁగా కొలుచుచున్నారా ?

కుంభా.—కొలుచుచున్నారు; అనుకంపనీయులు.

బాణు.—ఊఁ. [ఆహ్లాదనుం గూర్చి] వత్సా, నీవు మాతపఃకాల మెల్ల నేమి సేయుచుంటివి ?

ఆహ్లా.—గురువర్యులను శ్రీమచ్ఛుక్రాచార్యులను శుశ్రూషించుచుంటిని.

కుంభా.—దానవేంద్రా,

శా. ప్రోదిన్ బాలుఁ డితండు భార్గవుని శుశ్రూషించి, వేదంబులన్
వేదాంగంబులుఁ బంచలక్షణపురావృత్తంబులున్ నేర్చి, యా
హ్లాదం బొజ్జకుఁ జేసి, సార్థకనిజాహ్లాదాఖ్యుఁడై, 'వత్స, ప్ర [౧౦
హ్లాదానూనుఁడ వౌదు' వంచు వరముం బ్రాపించెఁ దద్వాక్కునన్.

బాణు.—వంశమునకుఁ గీర్తి దెచ్చితివి వత్సా.

ఆహ్లా.—మహానుగ్రహము, మహానుగ్రహము.

ప్రతీహారి.—[ప్రవేశించి] జయము జయము జగదీశ్వరులకు. స్వర్వేశ్యలు మేళమై నాట్యసేవార్థము వచ్చియున్నారు.

కుంభా.—దానవనాథ, మంగళార్థము వారికి సేవకు సెల వొసంగవలయును.

బాణు.—మంచిది.

[ప్రతీహారి వెలువడి రంభాదులను దోడ్కొనివచ్చి విడిచిపోవును. రంభాదులు బాణునికి మ్రొక్కి నిలుతురు.

---

౧౦ ప.—ప్రోదిన్=చక్కఁగా. భార్గవునిన్=శుక్రాచార్యుని. పంచలక్షణ పురావృత్తంబులున్=పురాణేతిహాసములను. బొజ్జకున్=గురువునకు. సార్థ...డై=ఆహ్లాదనుఁ డనెడి తన పేరిని సార్థకము చేసి. అనూనుఁడవు=తక్కువ కానివాఁడవు.

బాణు.—ఎవ రెవరే మీరు ?

రంభ.— (హంసరుతము.)

సామి, నీదాసి నేఁ, జాటుదురు రంభ యని శ్రోత్రముల నన్ను నసురేంద్రా,

ఊర్వశి.—

సామి, నీదాసి నే. స్వర్వనిత నుర్వశిని, సల్పుదును లాస్య మసురేంద్రా.

మేనక.—

సామి, నీదాసి నే, సంశ్రుతను, మేనకను, స్వాంతజుఁడు మెచ్చు నను దేవా.

హాహాహూహులు.—

సామి, సంగీతిలో నల్పితి మొకింతపని, సాకతము వేఁడెదము దేవా. ౧౧

బాణు.—ఆడుదురుగాని. ఓరి అగ్నీ, ఈకుంభాండాదులు విన మాతపస్సును వర్ణింపుము. [నిర్వర్ణించి] ఏమిరా! నీ విట్లు బొగ్గవలె నల్లఁబడినాఁడవు ?

అగ్ని.—[హుక్కాగొట్టము నజరు మాపుచు కేలఁ బూని]

క. ధ్యానసమయంబోన నెపుడున్
నానిశవే నైచినాఁకు నాకుం గట్టెల్,
దానం గనఁ బొగచూరుదు,
నే నల్లని బొగ్గ నైతి నిర్జరభీమా. ౧౨

బాణు.—ఏమిరా, వాయూ, నీ వేల పొయ్యి యూఁదకుంటివి ?

[అని వాయువును కొట్ట నుంకించుచున్నాఁడు.

వాయువు.—[అమితముగా వణఁకుచు నెచులిపుఱివిసనకట్లు వీచుచు ఆత్మగతము] ఆహా! నేను కోరినప్రశ్నయే వచ్చినది ! ధార్ష్ట్యము చేసెదఁగాక. [ప్రకాశము] లోకనాయకా,

---

౧౧ ప.—శ్రోత్రములన్=శ్రోత్రకర్ణములయందు. స్వర్వనితన్=స్వర్గస్త్రీని. లాస్యము సల్పుదును=ఆటలో నేర్పరిని. సంశ్రుతను=ప్రఖ్యాతి గలదానను. స్వాంతజుఁడు=మన్మథుఁడు. సాకతము=అనుగ్రహము.

౧౨ ప.—ధ్యానసము=వంటయిల్లు. నిర్జరభీమా=దేవతలకు భయంకరుఁడా. ధార్ష్ట్యము=కపటము.

ఆ. ఊరిది యూరిది బుగ్గ లూపిరిబూర్లై,
బుంగలై, మఱింత బూరటింపఁ
బెద్దసిద్దెలట్లు పెరిఁగి చీలినవయ్య
కుట్టుకొంటి నయ్య కొట్టికయ్య. ౧౩

బాణు.—[నిర్వర్ణించి తల యూఁచి] మంచిది; చక్కఁగా వీవుము. మఱి, వాఁ డెక్కఁడరా నీతలమానిసి వేఁటిపిసాసి?

వాయు.—బురుజుమీఁద కోపుర మున్నాఁడు దేవరా.

బాణు.—ఊఁ. ఓసి, ఆదిత్యా, నీ వేలరా కట్టియ లెండింపవు?

ఆదిత్యుఁడు.—[పుండరీకము నజరు వెట్టుచు] మహాప్రభూ,

క. లేమొండయె యెవ్వేళను
గాయుచు నుండు మని నీమకట్టడయ కదా;
పాయక నే నటు సేయుటఁ
బాయును కట్టియల సేమ భండనభీమా. ౧౪

బాణు.—మఱి, వాఁ డెక్కఁడ నీసైదోడు?

ఆది.—వాఁ డెక్కఁడనో ఎఱుంగను, దేవా.

బాణు.—[కినుకతో] ఏమి కారణము?

ఆది.—మహాప్రభూ, మన్నింపవలయును.

ఆ. నిండు పున్నమగనె పండువెన్నెల సదా
కాయు నతని కిడినకట్టఁబాటు;
దాన నతఁడు నేను దాయుటయే లేదు;
నీపదంబు లాన, నిక్క మిదియ. ౧౫

---

౧౪ ప.—లేమొండ=నీరండ. కట్టడయ=ఆజ్ఞయే. భండనభీమా=యుద్ధములో భయంకరుఁడా.

సైదోడు=చెలికాఁడు—చంద్రుఁ డనుట.

౧౫ ప.—దాయుటయే లేదు.—సూర్యచంద్రులు కలసిననాఁడు అమావాస్య. వారు నిండుదూరమున నున్న నాఁడు పూర్ణిమ. నిక్కము=సత్యము. జల్లిక = వీచోపును. సభాస్తారులు=సభవారు.

వాయు.—మహారాజ, నే నెఱుంగుదును. ఏలినవారికి తపస్తాపశాంతికై ఇదె యిటనె తనశీతకిరణంబుల తెల్లని చలువజల్లిం గట్టుచున్నాఁడు. [పరికించి] వాఁడె వచ్చుచున్నాఁడు.

బాణు.—[స్మితముతో] జడాత్ముఁడు, వాని కేరయు ముందుగాఁ గోపము.

[చంద్రుఁడు ప్రవేశించి కలువ నజరుంచి నమస్కరించి జల్లి వీచుచుండును.

బాణు.—[వీక్షించి] ఊఁ. ఓరీ, అగ్న్యాదిత్యులారా, మాతపస్సును చెప్పుఁడు. మీరగగా సాక్షులరు.

ఇరువురు.—అవును మహాప్రభూ.

అగ్ని.—ఓహో సభాస్తారు లెల్లరు నాలింపుఁడు:—

శా. స్కంధగ్రంథులు వ్రస్సి వాయువులు నిర్ఘాతధ్వనిన్ మ్రోఁగఁగా,
సింధువ్రాతము క్రాఁగ నీశ్వరజటాసింధ్వంభముల్ తెర్లఁగా,
బంధం బేది సుమేరుమందరగిరిప్రాగ్భారముల్ దొర్లఁగా,
సంధాబంధురబాణదానవతపస్స్ఫారాగ్ని పర్వెన్ దివిన్. ౧౬

బాణు.—ఆహోహోహో!

అందఱును.—ఆహోహోహో!

హాహూఁడు.—ఏమియాజ్ఞ మహాప్రభూ?

బాణు.—నిన్నెవరురా పిలిచినారు?

తుంబు.—త్రిలోకనాయక, వీఁడు హాహాగంధర్వుఁడు, తపోవర్ణనశ్రవణపరవశుఁడై తమరు ఆహాహా యని సాధువాదము పలుకఁగా తన్నుఁ బేర్కొన్నట్లు భ్రమఁ జెందినాఁడు.

బాణు.—[బిగ్గరగా నవ్వుచు] ఓరి నిర్భాగ్యుఁడా, హహాహహాహహాహహా!

[అని బిగ్గరగా నవ్వును.

---

౧౬ ప.—ప్రతిజ్ఞను దృఢముగా నిర్వహించువాఁడైన బాణాసురుని తపస్సుయొక్క మహాగ్ని ఆకాశమందు వ్యాపింపఁగా, ఒకదానిపై నొకటి గోడకీటులవలె పేటియున్న గాలికీటులు ఎడఁబాసి పిడుగుమ్రోఁతతో చీల సాగినవి, సముద్రముల సమూహము ఉడుకెక్కినది, శివుని జడలలోని యాకాశగంగయొక్క నీళ్లు పొంగుచుండినవి, పాదుచెడి మేరుమందర పర్వతముల శిఖరములు ఊడి దొర్లపడినవి.

సాధు వాదము=మెప్పుం జెప్పుట.

హూహూవు.—విశ్వనాయక, ఏమి యాజ్ఞ ?

బాణు.—[నవ్వుచు] వీని పేరు హూహూవా ?

కుంభా.—అవును దేవా.

బాణు.—భ్రాంతులు నిర్భాగ్యులు ! హేహేహే ! [అని నవ్వి] హేహేగంధర్వుఁడు నొకఁడిటుఁ గలఁడా ? హోహోహో ! [అని నవ్వును.

ఆది.—ఓహో సభాసదులారా, వినుండు :—

శా. వైకుంఠుం డలచక్రవాళ మనునావంబం దటం దోయిఘటం
బైకవ్రాతము పెట్టి భవ్యపరిపాకార్థంబుగా నూఁకఁగా
నాకాశంబు ఘటించి ద్వాదశసహస్రాంశుగ్నులం జొన్ప సం
దీకల్యాణతపంబు గ్రచ్ఛఫల మయ్యెఁ సర్వభంగంబుగా. ౧౭

బాణు.—వహవ్వా వహవ్వా ! చూచితివా కుంభాండా ! అయినను ఈ పాప దేవతలు చక్కఁగా వర్ణింపలేరు. మఱి నేనే వర్ణించెదను విను. మాతపస్సులో నొక వింత, ఏమనఁగా.—

మ. అలరించెన్ నగ వహ్ని మామక తపోమహావ్యాప్తి నో
దలయే యుడ్కుడుకంగఁ, బై కుబికి మీఁల్ దాఁటె స్రోసఁ బ్రవ్రేల్వకే

౧౭ ప.—నారాయణమూర్తి (యనెడు కుమ్మరి) చక్రవాళపర్వత మనెడి యావములో బ్రహ్మాండము లనెడు కుండలయొక్క సమూహమును పెట్టి చక్కఁగా కాలుటకై (క్షేమకర మయిన పరిణామమును బొందునట్లుగా) ఆకాశ మనియెడి యొమును ప్రక్క పన్నిద్దఱు సూర్యు లనెడి నిప్పును పెట్టఁగా, ఆయావములో ఈ కల్యాణమూర్తియొక్క అనఁగా బాణాసురునియొక్క తపస్సు గ్రచ్ఛకాయగా ప్రవేశించినది.—ఆవములో గ్రచ్ఛకాయపడిన యెడల ఆవములోని కుండ లన్నియు పగిలిపోవును. అట్లే నారాయణమూర్తి కాచుచున్న బ్రహ్మాండముల కన్నిటికిని బాణాసురుని తపస్సువలన అపాయము కలిగినది.—విష్ణువుయొక్క కార్యమునకు భంగము కలిగిన దనుట.

౧౮ ప.—నా తపోవహ్ని వ్యాపించినందున శివుని శిగము మీఁది గంగ మిక్కిలి యుడుక సాగినది. అంత నందులోనివి చేపలు తాఁబేళ్లు మొసళ్లును ఆ వేఁడినీళ్లలో నిలువలేక చలువకోసము, మంచుకొండ కూఁతురుగాన చలువగానుండు నని పార్వతియొక్క దేహముపైఁకికి ఉఱికి ఆవరించినవి. ఆమె శివుని దేహములో ఎడమ సగ భాగముగదా. ఆజలజంతువుల తాఁకుడు సహింపలేక ఆమెదైన యా సగము దేహము

యలమట్ డాసగి మాహిమాద్రిజఁ, దదాయాసంబు ద్రోపాడ, వే
యలయుగ్రుం డటు వచ్చి కోరు వరముం జాత్రిక్ ననుట్ వేఁడుటల్.

ఇంకను వినుఁడు.—మాతపోగ్నినుండి.—

సీ. ఒకమిడుంగుఱున నాజ్యోదధి కాఁగి యా । కమఠకిటుల్ కూడు గాఁగనుండ,
ఒకమిడుంగుఱున మేరుకుభృత్తు కరఁగి యా । నిప్పుకేట జగంబు నీళ్లనుండ,
ఒకమిడుంగుఱున శంభుకపర్ద మెరిసి యా । కమరువాసన దెసల్ గడవనుండ,
ఒకమిడుంగుఱునఁ దారకకోట్లు మండి యా । కచ్చికి లిల యల్లఁ గప్పునుండ,
తే. బ్రహ్మపిష్టాయు లెల్ల నీప్రళయ మాఁపు
మనుమఁ దనవెంట రా, సాంబుఁ డాఁటమున
నచ్చి, 'కోరుము కోరుము, వరము వరము,
బాణ బాణ,' యనువిభూతి పరఁగె నాకు. ౧౯

కుంభాండాదులు.—శబాస్ ! శబాస్ !

కుంభా.—ఏలినవారివరములు వినం జెవులు దురదగొనుచున్నవి.

బాణా.—మహేశ్వరుఁ డట్లు ప్రత్యక్షమై నా కిచ్చిన వరములు వినుము.

క. చండికతో వాసం బై
ఖండేందుశిఖుండు నాదుగవనుం గాచుఁ ;
జెండా పసుతలై మద్భుజ
కండూతి శమింపఁపేరుకదనం బొసఁగున్. ౨౦

అందఱును.—అహో ఈశ్వరానుగ్రహము ! అహో తపోమహిమ !

బాణా.—సరియె యఁటోయి సూర్యాగ్నులారా ?

గింజుకొనఁగా కోమ సగ మయిన శివుఁడు ఆ యాయాసమునకు నిలువలేక వేగముగా ఆతీరుననే వచ్చి నన్ను 'ఓరీ బాణా, బాణా, వర మడుగరా అడుగరా.' అని దీనముగా బతిమాలుకొనఁగా, నాకు నవ్వు వచ్చినది.

౧౯ ప.—మిడుంగురునన్ = నిప్పురవచేత. ఆజ్యోదధి = నేతిసముద్రము. కమఠకిటుల్ = ఆదికూర్మము ఆది వరాహమును. కుభృత్తు=పర్వతము. కపర్దము = జటాజూటము. ఎరిసి = కాలి. తారక = నక్షత్ర. ఇల=నేల. సాంబుఁడు=శివుఁడు.

౨౦ ప.—ఖండేందుశిఖుండు = చంద్రకలాశేఖరుఁడు - శివుఁడు. గవనున్ = పురద్వారమును. కండూతి = దురద. కదనంబు = యుద్ధమును.

సూర్యాగ్నులు.—ఔను మహాప్రభూ, మే మప్పుడు తపస్సునకు నిలువ లేక హరనేత్రములందు డాఁగి చూచు చుంటిమి.

బాణు.—మహాత్మా! [రంభాదుల నుద్దేశించి] మఱి మీయాటపాటలు కానిండు.

రంభాదులు.—[ఆడుచు]

(గేయము)

నిన్నుఁ బొగడఁ దరమే!
బలిరాజసుత! నిన్నుఁ బొగడఁ దరమే!

అరహరికోపము నడఁచె నీముత్తాత,
హరిని భిక్షునిఁ జేసె నయ్య,
గిరిశుని గడపకాపరిని జేసితి వీవు,
వరము పోరడుగు కావలుఁడు మ ఱెవ్వఁడు! నిన్నుఁ॥

వేకన్ను లున్న వేవెంట బెదరవచ్చు;
వేకాళ్లు వలసకు వెరవు;
వేకేళ్లు గల్గిన వేవే ట్లాసఁగవచ్చు;
నీ కెవ్వఁ డీరేడు లోకములను నీడు! నిన్నుఁ॥

కలనఁ గాలాశ్వశృంగములు నీవిూసము;
చెలులకు ముదిరధన్వలత;
వెలఁదుల కాయించువిల్లు నీవిూసము;
ఇలలోన నీసాటి బలియుఁ డుం డెవ్వఁడు! నిన్నుఁ॥

అరహరి = సగముసింహము (నరసింహస్వామి)యొక్క. ముత్తాత = ప్రహ్లాదుఁడు. అయ్య = తండ్రి - బలిచక్రవర్తి, గిరిశునిన్ = శివుని. పోరు = యుద్ధమును. కావలుఁడు = బలాఢ్యుఁడు.

వేకన్నులు ఇంద్రునికిఁ గలవు. వేకాళ్లు సూర్యునికిఁ గలవు. వలసకున్ = పారిపోవుటకు. కేళ్లు = చేతులు. ఈరేడు = పదునాలుగు.

కలనన్ = యుద్ధములో. కాల..ములు = యముని గుఱ్ఱము (అగు దున్నపోతు) యొక్క కొమ్ములు. కలన...లు=ఆవిూసమును చూడఁగానే శత్రువులు గుండె బద్దలై చత్తురనుట. ముదిరధన్వలత = ఇంద్రధనుస్సు. చెలుల...లత—సువృష్టి కూపక మయిన యింద్ర ధనుస్సువలె సంతోషపెట్టు ననిభావము. వెలఁదులకున్= స్త్రీలకు, ఇంచువిల్లు= (మన్మథుని) చెఱకువిల్లు—మనసులు గొల్పునని భా.

బాణు.—మీకు గృహసమ్మార్జనాదిక్లేశమునకు బదులు ఇఁకమీఁద సంగీతవ్యాపారమున యుండ ననుజ్ఞ యిచ్చితిమి. చాలునా యీబహుమానము?

కంభాండులు.—[వడవడ వణంకుచు] మహాప్రసాదము.

బాణు.—[ఉషం దరియం దివిచి, చేయి పట్టుకొని,] అమ్మా, ఎంతసుందరాంగునిం జెప్పినను రూపహీనుఁ డందువు. ఇప్పటికేని తెలివి కలిగినదా? ఇఁకనైనఁ బెండ్లి చేసికొందువా అమ్మా.

[ఉష మెల్ల మెల్లన తండ్రిచేయి విడిపించుకొని నిష్క్రమించును, చిత్రరేఖ ఉష ననుగమించును. గంభీరవేది ఉషను గంటికగపడునంతవఱకు వీక్షించి తర్వాత ఉస్సురనును. ఆహ్లాదనుఁడు చిత్రరేఖ పోకం గని తల వాంచి చింతిల్లును.]

బాణు.—హా! ఏమి దీనిస్వాతంత్ర్యము! ఓయి గంభీరవేదీ, చింతిల్లకు. నేను బోధించి ఉషను ఒప్పించి నీకు వివాహముచేసి మాయక్కను సంతోషపెట్టెదను లే.

గంభీ.—మామగారియనుగ్రహము.

[చిలుకలును గోయిలలును స్వాగత మంటపము చెంత మెండుగా కూయును. తుమ్మెదలు కరము ఝుంకరించును. మంటపమున మలయమారుతము వీచును. పుష్పముల పరిమళము వ్యాపించును.]

బాణు.—ఏమి యిది! ఋతువు వచ్చియున్నను, ఋతుధర్మము లెల్ల నిట్లిప్పుడిపట్టు యౌగపద్యంబునం బ్రకట మగుట వింతగా నున్నది?

కుంభాండాగ్నిసూర్యాదులు.—చేతనాచేతనంబులెల్ల ఏలినవారి యభ్యుదయము నభినందించుచున్నవి.

కుంభా.—కుమార, మీనాయనగారు సంతసిల్ల నీవిద్యాప్రభావమును వసంతవర్ణనం జూపుము.

ఆహ్లా.—నాదియు నొకవిద్యయా! అయినను పెద్దలమాట నతిక్రమింపఁగాల.

సమ్మార్జనాది = ఊడ్చుట లోనగు.

ఋతువు = వసంతర్తువు. యౌగపద్యమునన్ = ఏకకాలమున. అభ్యుదయమును = గొప్ప మేలును.

మ. సరవిన్ వేడికి డస్సి, శీతలజలస్నానంబుగా, నిర్మలాం
బరశాలిం దడియార్చి, మంచుఁజెమరున్, మాఘ్యానిలం బార్పఁగా,
బురుసాపట్టుజరీబుటాపరికిణీముస్తీబుతో సాదరా
బురఖాత్రోడ జవాహరీపటలితో భూకాంత గూడెన్ మధున్. ౨౧

బాణాదులు.—బళిబళి! వహవ్వా!

ఆస్థా.—మఱియు నిపుడు,

ఉ. అక్కియకౌతుకంబు వొలయంగ, నశోకలతావధూటి యా
దక్షిణగంధవాహు బలితంపుఁగవుంగిటఁ గ్రుచ్చి, వే సమ
స్తక్షితిజాత సాలతలతావుల కల్గి, మరందవారి పు
ష్పాత్కులఁ జిప్పిలన్ గిసలయాధర మీయక త్రిప్పెఁ జూపవే. ౨౨

బాణాదులు.—బళిబళి! శబాస్.

బాణా.—అట్లైన నగరి కేఁగి యుద్యానంబున వసంతశోభం దిలకింతము.

[బాణరాజ్ఞీసుతకుంభాండులు నిష్క్రమింతురు.

---

౨౧ ప.—భూమి యనెడినాయిక వరుసగా వేడికి బడలి (గ్రీష్మధర్మము), పన్నీళ్ల స్నానమాడి (వర్షర్తుధర్మము), తెల్లనివలిపములతో తడియార్చుకొని (నిర్మలమయిన యాకాశములో జలము తగ్గిపోఁగా—శరద్ధర్మము) నునుమంచువంటి చిఱుఁజెమటను (హేమంతధర్మము) మల్లెలమీఁది గాలి తీర్పఁగా (శిశిరర్తుధర్మము), సరిగబుటాలు గల బురుసాపట్టు పావడ ధరించి (నానావిధము లయిన పువ్వులతోడి చిగురాకు లంతటం గలిగి), సర్వము బంగారు జల్తారగు మేల్ముసుఁగు దాలిచి (బంగారుఘూటివంటి పుప్పొడి పైపైనంతటను వ్యాపించుచుండఁగా), మెండుగా నగలు (చిత్రవర్ణముల పూవులు పిందెలు పక్షులును) గలిగి, వసంతుఁ డను నాయకునిం గలసెను.

౨౨ ప.—మితిలేని తమకము ఉప్పొంగఁగా, అశోకశాఖ యనెడి జవరాలు పరిమళములు వెదచల్లుచున్న యీదక్షిణపు వాయుదేవుని (చందనాది పర్చలు వాల్చి గదంబించుచు వచ్చిన దక్షిణనాయకుని) బిగువుగా ఆలింగనము చేసి, అంతట తోఁటలున ఎల్ల తావులందును మొలచిన తీఁగల పరిమళములు ఆతనిదేహమం దున్నందున (నానా ప్రదేశములలోను సందుగొందులలోను నుండు నాయికల పరిమళములు అతని దేహమందు

[నేపథ్యమందు]

ప్రేయసీ, ఈరాత్రియే మనతనయునికి స్వప్నమున గాంధర్వ వివాహమును నిర్వర్తింపుదము.

ఆది.—[జనాంతికము, అగ్న్యాదులతో] మదనభాషితమును వింటిరిగదా. మనకు మంచికాలము వచ్చుచున్నది.

[దేవతలు నిష్క్రమింతురు. గంభీరవేది మెల్లఁగా ప్రయాసతో వెడలును.

కరేణుక.—[వెనుకనుండి ప్రవేశించి గంభీరవేదిచేయి పట్టుకొని దివిచి] ఉష పోతూ వున్నప్పుడు ఎందుకు ఉస్సురన్నావు? చెప్పు.

గంభీ.—కరేణుకా, అ దంతా, మామకు వెరిచినకపటం; నామాట నమ్ము. నాకు ఉషా అక్కర్లేదు, గిషా అక్కర్లేదు. నీమీద తప్ప నామనసు ఇంకెక్కడా లేదు.

కరేణు.—అట్లైతే మరరా యిప్పుడే వెళ్లి శోభనం అన్నీ కానీ.

గంభీ.—నీపుణ్యం, ఇక్కడ మాట్లాడకు, నాతో అవతలికి రా చెప్తాను.

[అని నిష్క్రమింతురు.

ప్రథమాంకము ముగిసినది.

ఉన్నందున) ఆతనిపై ఈసువహించి, మకరంద మనెడు బాష్పములు, పువ్వులనెడి కన్నుల నుండి కాలుచుండఁగా, అతనికి ముద్దుగొనుటకై తనచిగురాకనియెడి పెదవిని ఇయ్యక ఇటునటు త్రిప్పుకొనుచున్నది మాదుఁడు.—మలయమారుతము నానాజాతి పుష్పపరిమళములతో వచ్చి అశోకశాఖలో వీచి అందలి పూవులనుండి మకరందమును క్రిందికి జార్చి దాని చిగురుటాకులను ఆడించుచున్నదని భా.

ద్వితీయాంకము.

స్థలకము:—శోణపురి, ఉషాప్రమదవనము.

ఉష, సఖీయుగళము, చిత్రలేఖయు, ప్రవేశింతురు.

[ఉష తామరసెజ్జపై మూర్ఛితయై యుండును.
సఖు లిరువురు తామరాకులతో వీచుచుందురు.

చిత్ర.—[ఉషను కేలఁ దడవి నిర్వర్ణించి, ఆత్మగతము] ఇది కామజ్వర మని నేను మొన్ననే శంకించితిని.

ఆ. లలన డీలుపడియు లావణ్యమున మించె
నలుపుతెక్కు చందుకలయుఁబోలె ;
ఇట్లు జవ్వనులకు హితశత్రు వౌకూళి
మధుని వేఁడి యగునె మరుఁడు గాని. ౨౩

నేను క్షణము ఉషతో నొంటిపాటున నుండి గుట్టు తెలిసికొనియెదను. [ప్రకాశము] చెలీ మదనికా, చెలీ కుముదికా, ఈవాసంతాతపము సఖికి దుస్సహ మైనది, తామర సెజ్జలకు శమిల్లినది గాదు. అల్లయాయవ్వలిబాలచందనషండమునకుం బోయి చలికై గందపుఁబూలు కొని రండు.

చెలులు.—నీవు వచ్చిన నంతయుం జక్కఁబడు నని మేము ముందే అనుకొంటిమి. [అని నిష్క్రమించిరి. ఉష తేరును.

చిత్ర.—ఉషా !

ఉష.—[అనాకర్ణితకముగా] నాసఖు లెక్కడ ? హా ! మూర్ఛిల్లితిఁగావలయు. అహా ! మూర్ఛయే యుపకారిణి యైనది. చిత్రరేఖను డేర సఖులు చనియుందురు.

ప్రమదవనము = ఆటతోఁట. సెజ్జ=శయ్య.

౨౩ ప.—ఈజవరాలు కృశించియు కృష్ణపక్ష చంద్రరేఖవలె కాంతి హెచ్చియున్నది. ఈవిధముగా యువతులను వన్నె హెచ్చించుచునే క్లేశపెట్టెడు క్రూరుఁడు మన్మథుఁడుగాని వసంతపు టెండవేఁడిమి గాదు.

షండము=గుబురు.

ఆ. చిత్ర మేమొ నేను జిత్రరేఖను జూడ
నిపుడు కోరినట్టు లెపుడుఁ గోర;
తాపదీన మైనతఱి డెంద మన్నులఁ
బెల్లు దలఁచు ననుట తెల్ల మయ్యె. ౨౮

చిత్ర.—ఓహో! చెలి నన్నుం గనలేదు. ఇది మఱియు ననుకూలము. నేను డాఁగి యీ మెవృత్తముం బరికించి రహస్య మెఱిం గెద. [అని యట్లు చేయును.

ఉష.—ప్రాణేశ్వరా, నిన్ను వెండియు నేఁ గాంతునో!

చిత్ర.—ఆహా! 'ప్రాణేశ్వరా' యనుచున్నది! నాతలంపే నిజ మైనది. వృత్త మి ట్లుండ శీతలోపచారముల నేమి ప్రయోజనము?

క. మందునిదాఘముచేఁ గల
గుండె పసిచెడినబండిగురివెందలతన్
వెండియు విలసిలఁ జేయఁగఁ
బండితుఁ డామనియ గాక పన్నిగ్గునే! ౨౯

మఱి యెవ రాధన్యుఁడు?

ఉష.—ఇఁక నేను ఈవిరాళికి దేహమును ధరింపఁజాలను.

చిత్ర.—ఆహా! ఎంతబలీయమైనయనురాగము.

ఉష.—ఛీఛీ! ఏల కలిగినది యీపాడులజ్జ! నారెండవమేనికి చిత్రరేఖకు అపరాధ మొనర్చితిని.

చిత్ర.—ఏమి యపరాధము? ఎట్లు?

ఉష.—హా! చిత్రరేఖకుఁ జెప్పక నారహస్యమును దాఁచితిని.

చిత్ర.—ఆహాహా! ఏమి నావీఁడికూరిమి!

ఉష.—చిత్రం దలఁచిన ప్రత్యాశ కలుగును. చెలి యట్టియుపాయశాలిని.

---

౨౮ ప.— తా.—తాపముచే దిగులుపడి యున్నప్పుడు హృదయము ఆప్తులను చూడ మిక్కిలి కోరు నన్నమాట స్పష్ట మయినది.

౨౯ ప.—నిదాఘము=వేసవి. ఆమనియ=వసంతుఁడే.

ప్రత్యాశ=ఆశ తీఱు నను నమ్మకము.

తే. చెలియ నాదుగుట్టు తెలియు నం చలికితిఁ,
తెలియదాయె నేమి తెన్ను నాకు !
తల్లి నేమఱించి వెళ్లి తోఁడేటిఁ గాంచి
తల్లిఁ బసవు లేడిపిల్ల నైతి. ౨౬

అట్లు కాదు, ఆశ నన్ను వెక్కిరించుచున్నది. స్వప్నవిహారవిషయమున చిత్రయేనియు నేమి సేయఁగలదు.

చిత్ర.—ఏమి యద్భుతము ! ఏమి యద్భుతము ! స్వప్నమునం బ్రాణేశ్వరునితో విహరించినది నా ప్రియసఖి. ఆధన్యునికై యీ విరాళి.

ఉష.—సఖి నాకడ కేల రాదు నేఁడు ! నా నేరము దిద్దుకొని క్షమ వేఁడి జీవితము ననంగవ్యాఘ్రుని కిచ్చి శాంతిం బొందెద.

చిత్ర.—ఈ మెపలుకులలో నే అతఁ డెవరో తెలియునో చూచెద.

ఉష.—చెలి వచ్చునంతలో నాశిశువులం గని యామంత్రించెద. [అని ఆయా లతావృక్షముల నుద్దేశించి]

చ. కురవక పుత్త్రికా, తిలక కూరిమితమ్ముఁడ, మావి యల్లుఁడా,
యఱిదిగఁ బుష్ప మొందె సొబగారెడుచంపకవల్లి పుత్త్రికా,
తరలెద మిమ్ము వీడి యొకతాప్రసకున్, సరి యింతతోన మి ౨౭
మ్మురమునఁ జేర్చి కాంచి కయి నొత్తిడి మోమున రాగ మూనుటల్.

[అని ఆయాతరులతలను యథోక్తముగా సంభాషించి నల్గడ లరసి] ఆహా ! నాకంటికే మసకపడుచున్నది !

---

౨౬ ప.—అలికితిన్=భయపడితిని. పసవు=ఏడ్చునట్టి.
విరాళి=వియోగదుఃఖము. ఆమంత్రించెదన్=సెలవుగొనియెద.

౨౭ ప.—కురవక=ఓ గోరంటా. తిలక=ఓ బొట్టుగుఁ జెట్టా. మావి = మామిడి. పుష్ప మొందె=పువ్వులు పూచి (రజస్వలవై). సొబగు ఆరెడు=అందములుగులుకుచున్న. కయిన్ ఒత్తు ఇడి=చేతితో ఒత్తి (మీ చేతులకు ఒత్తు లనెడి యాభరణములను బెట్టి). ప్రమదలు ఉరమునఁ జేర్చుట, చూచుట, చేతితో తాఁకుట, ముఖరాగము చూపుటయు వరుసగా కురవక తిలక సహకార చంపకములకు పూత గలిగించెడి దోహదములు.

ఉ. ఎక్కలి తేఁటిబొగ్గుగమి నీతలిరుంగుమిఁ గొల్మినిప్పుపైఁ ౨౮
జక్కఁగఁ బేర్చి మారునికిఁ జైత్రుఁడు దక్షిణవాయు వూఁదఁగా,
నుక్కుటశోకకోరకశరోత్కర మెఱ్ఱఁగఁ గాల్చు; నయ్యయో!
యిక్కడ నిల్వఁజాల; నిఁక నెక్కడి కేఁగుదు నేమి సేయుదున్!

అయినను ఎటకేనియుం బోయెద. [అని పరిక్రమించి] హా! ఈతావు దానికన్న దుస్సహముగా నున్నది!

మ. కొరడా వ్రేటులు గాఁగఁ బైపయికి జోగున్ వల్లికాకోటి; బం
భరసేనల్ గయిగాళ్లసంకెలలుగాఁ బాటిల్లెడున్; మాకరం
దరసాసారవితప్తలోహమయదండవ్రాతసంప్రోతపం ౨౯
జర మయ్యెన్ బువుఁదోఁట; నాకిచట నేజాడన్ శుభం బయ్యెడున్!

చిత్ర.—సత్యము, చెలిమీఁద నిట దురమే విరచిత మగుచున్నది!

శా. వాయవ్యాస్త్రము దక్షిణానిలము, భాస్వత్పల్లవవ్రాత మా
గ్నేయాస్త్రంబుఁ, బ్రఫుల్లకాంచనసుమానీకంబు బ్రహ్మాస్త్రమున్,

---

౨౮ ప.—ఈచోట వసంతుఁడు అను కమ్మరి ఈచిగుళ్లనెడి కొలిమి నిప్పుమీఁద తుమ్మెద గుంపు లనెడి బొగ్గు మొత్తములను పెట్టి, దక్షిణపుగాలి యనెడి తిత్తిగాఁడు తిత్తి యూఁదుచుండఁగా, అశోకపు మొగ్గ లనెడి యుక్కుబాణములను ఎఱ్ఱఁగా కాల్చి మదనునికి ఇచ్చుచున్నాఁడు! కావున ఇచ్చోట నే నుండలేను! మఱియెక్కడికి పోదును? ఏమి చేయుదును?

౨౯ ప.— ఇచ్చట, తీఁగల సమూహముల పైకొమ్మలు కొరడాదెబ్బలుగా నామీఁదికి ఊఁగుచున్నవి; తుమ్మెదల బారులు చేతులకును కాళ్లకును సంకెలలుగా చుట్టుకొనుచున్నవి. ఈ పూఁదోఁట చెట్లనుండి కాఱుచున్న మకరందధార లనెడు కాల్చిన యినుపశలాకలతో చేసిన పంజరముగా నున్నది. ఇట నున్నచో నాకు క్షేమ మెట్లు గలుగును?

దురము=యుద్ధము.

30 ప.— ఈ మలయమారుతమే వాయవ్యాస్త్రము, మెఱయుచున్న యీ చిగుళ్లగుంపే ఆగ్నేయాస్త్రము, వికసించిన సంపెంగపూవులమొత్తమే బ్రహ్మాస్త్రము,

స్ఫాయత్కోకిలకాహళార్భటి యిదే నారాయణాస్త్రంబయో!
కామోత్పన్నుఁడు నాలుగస్త్రములతోఁ గాఱించెడిన్ నెచ్చెలిన్!

ఉష.—నాలోలితావునకే పోయెద. [అని పరిక్రమించి, కని,] ఏమి యిది, యీనాముద్దులకూనలందు ఈపువ్వురాసులు! ఈతేనెసోనలు! ఇదేమి యింద్రజాలమా! ఓహో కాదు కాదు.

(తరళము.)

కడిఁదిపూఁతయుఁ గాదు, తేనియక్రందు వైఖరి గా, దిదే
విడిచి యేఁగెద నన్ను మాత్రన విన్ననై యివి దిగ్గనన్
ఒడలు వే నయనంబులై నయనౌఘము మెల్లను బాష్పమై,
విడక మమ్మని చూడ్కులన్ నను వేఁడుతీ రిది చూడఁగాన్. ౩౧

[మదనబాధ నభినయించి] అహాహా! ఏమి యివి! న న్నేఁచుచున్నవి! ఇవి నిక్కముగా పూములుకులే. అయ్యో! నాకూనలారా,

(తరళము.)

పుడికి బుగ్గలు ముద్దుగొంటిని; బుచ్చి చుంచులు దువ్వితిన్;
గడకు మీరును వైరిపక్షమె కన్నలార యి ట్లైతిరే!
పుడమి నింతటివంత యుండునె, పోలునే మనఁగా సిఁకన్!
గడిఁదిమారునిచిత్రరేఖకుఁ గాన్క నాయుసు రిచ్చెదన్! ౩౨

హా ప్రియసఖి! [అని మూర్ఛిల్లును.

వ్యాపించుచున్న కోకిలకాహళా (సన్నాయి) ధ్వనియే నారాయణాస్త్రము; అయ్యో! ఇచ్చట మన్మథుఁడు ఈనాలుగస్త్రములతో చెలిని ఉషను బాధించుచున్నాఁడు. [బ్రహ్మ బంగారుబొజ్జవాఁడు చంపకము బంగారువన్నెగలదియు కాంచన నామము కలదియుఁ గావున దానికి బ్రహ్మాస్త్రసామ్యము, నారాయణుఁడును కోకిలయు నలుపు, కావున సామ్యము.]

౩౧ ప.—కడిఁది=అధికమయిన. క్రందు=తఱుచు. దిగ్గనన్ = తటాలున. ఒడలు=దేహము. వే=వేయి. నయన ఓఘము=నేత్రముల సమూహము.

౩౨ ప.—బుచ్చి చుంచులు=చిన్నపిల్లజుట్టులు. వైరిపక్షమె = మన్మథునిపక్షమే. కన్నలార=నన్నుఁ గన్నతల్లులార. వంత=దుఃఖము. మనఁగన్=బ్రతుకుటకు.

చిత్ర.—[వడివడిగాఁ దఱిసి] హా! చిత్రరేఖా! నీవు ప్రాణ మిచ్చెదవు! అహహా! ఎంత ప్రమాదము! ఎంత ప్రమాదము! నెచ్చెలీ, ఉషా, నేనే తప్పు చేసితిని. నేనే కూళను. నిన్ను వంచించి నీయాయాసముం గంటిని. నీతోడిదే గదా లోకము నాకు. నేను లేక నీ వెట్లు? [అని యుష నొడి నిడుకొని] ఆశ్వసిల్లుము సఖీ, ఆశ్వసిల్లుము.

(స్రగ్విణి.)

లేవె లేవే, సఖీ! లేవె నన్ గానవే!
యీఁపు నే నొక్కఁడం చేఁ దలంతుంగదే!
కావవయ్యా హరీ! కావవయ్యా హరా!
జీవలోకం బిదే చీఁకటిన్ మున్గదే. 33

ఉష.—[ఆశ్వసిల్లి చిత్రలేఖకవుంగిట లేచి చూచుకొని] ఆహా! చిత్రలేఖా, ఇప్పుడు నీదర్శనముచే నాకుఁ గరము తాపోపశాంతి కలుగుచున్నది.

చిత్ర.—కర మేమి? నీమనోహరుని పేరు చెప్పుదువేని పూర్ణముగానే తాపోపశాంతి యగును.

ఉష.—[ఆత్మగతము] ఏమి యిది! ఈవృత్తాంతము ప్రియసఖి కెట్లు తెలిసినది? ఎఱుఁగ దని తలంచితిని! [ప్రకాశము] సఖీ, నీకు అది యెట్లు తెలిసినది?

చిత్ర.—ఇతరవిషయములు పెక్కులు తెలిసినట్లే.

ఉష.—[ఆత్మగతము] ఈమెమార్గములు తెలియరావు. అటయిన సఖికి ఆమహాపురుషుని పేరుమాత్ర మేల తెలియదు? నే నుచ్చరింప వినఁగోరికగా నుండును. [ప్రకాశము] సఖీ, అంతటిపుణ్యమా నాకు? నా కది తెలియదు సఖీ.

చిత్ర.—ఏది తెలియదు?

ఉష.—నామనశ్చోరుని నామధేయము.

చిత్ర.—ఆశ్చర్యముగా నున్నది? అటయిన ఆమహానుభావుని యసాధారణ రూపరేఖావిలాసముల వర్ణింపుము.

ఉష.—శక్యమేని. [ఆత్మగతము] నే నెక్కడ, ఆయనను వర్ణించు టెక్కడ! అయినను చెలియాజ్ఞ? ఏమి సేయుదు! ఎట్టు లీలజ్జాసింధువును దాఁట నేర్తు!

చిత్ర.—[నిర్వర్ణించి, ఉషమోముం దడవుచు,] ఇదేమి, సఖీ, నీమే నెల్ల పులకలమొలకలు నిండుచున్నవి?

---

33 ప.—ఒక్కఁడు=ఒక్కటియే.

ఉష.—[తన్నుదాఁ జూచుకొని]

ఆ. పులకపటలి గాదు, మోహనాకారుని
మొలకనగవు మదిని బొలసినంత,
సురిగి సన్నసన్న శోకాంధకారంబు
వలస పోవుతీరు వనజనేత్ర. 38

చిత్ర.—నీవు చెప్ప నక్కఱలేదు, ఈరోమాంచనక్రమమునసే తెలియుచున్నదిలే, నీమనశ్చోరుఁడు నిన్నుఁ దేల్చినకేళీక్రమము.

ఉష.—సఖీ, నీప్రతిభ కగోచరము కలదా !

చిత్ర.—ఏదీ, మఱి వర్ణింపు మాయనస్వరూపమును, నాప్రణయము నుల్లంఘింపవుగదా.

ఉష.—మన్నింపుము సఖీ, చిత్తవృత్తి కుదురకున్నది.

చిత్ర.—[ఉషను నిర్వర్ణించి]

ఆ. హా ! యిదేమి సకియ రేయెండ దాఁకిన
తమ్మివెరితాతిబొమ్మ వైతి !

ఉష.—
ప్రాణనాథుసరసఁ బాసినవలవంత
నంగకములు గురియునశ్రువు లివి. 39

చిత్ర.—నిన్నుఁ గన్న నీకై యతఁడును ఇట్టియవస్థనే పొందును. చంద్రునికై రోహిణి యెట్లో చంద్రుఁడును రోహిణికై యట్లే యువ్విళులూరునుగదా.

ఉష.—సఖీ, నీపలుకులు ఆశాజనకములు, దీవెనలు, యోగదృష్టవిషయములుగాఁ దోఁచుచున్నవి.

చిత్ర.—అట్లే అగుఁగాక. మఱి నీవల్లభుని స్వరూపముం జెప్పుము.

---

38 ప.—పులకపటలి=గగుర్పాటుయొక్క సమూహము. రోమాంచనక్రమమున నే=గగుర్పొడిచినవరుసవలననే.

39 ప.—రేయెం...వైతి=వెన్నెల తగిలిన చంద్రకాంతశిలాప్రతిమ కరఁగినట్లు నీవు చెమరు దాల్చితివేమి? వలవంతచే=వియోగ దుఃఖముచేత. అంగకములు=నా యవయవములు. అశ్రువులు=కన్నీళ్లు.

ఉష.—అనిర్వచనీయముం జెప్పు మనుచున్నావు.

చిత్ర.—వెండియు యత్నింపుము.

ఉష.—నీయాజ్ఞ.

ఆ. ఒకరిఁబోఁటియాతఁ డొకమాత్రమును గాఁడు,
ఎల్లసొబగులందు హెచ్చువాఁడు,
మంచిరీతి కెల్ల మందిరం బగువాఁడు,
పొచ్చె మేమి లేక పొలుచువాఁడు. ౩౬.

చిత్ర.—బళిబళి! అయినను ఇట్టివర్ణన ఎంత యేనియు నొక్కనామమునకు సరిగాదు గదా! వాస్తవముగా నట్టిపురుషుఁ డుండు నేని నే నతని నెఱుంగకయుండను.

ఉష.—'వాస్తవముగా' అనుమాటచే నాకు దిగులు గలుగుచున్నది.

చిత్ర.—భయపడకు, అతనిప్రతిమను వ్రాయుము. సాధనములం దెచ్చెద. [అని, పోయి రంగులపెట్టెయు పటంబులును గొని వచ్చి యథోచితముగ నుంచి] సఖీ కానిమ్ము, నారదులవారికృపచే నీత్రిజగతియందు నే నెఱుంగనివారు లేరు.

ఉష.—[ధ్యానించి] ప్రియసఖీ, మహానుభావురాలా, ఇదె యత్నించెదను.
[అని వ్రాఁత నభినయించి, కన్నీళ్లు వెల్లి గొనుటయు,
వ్రేళ్లు చెమర్చుటయు వణఁకుటయు, సూచించును.

చిత్ర.—[నిర్వర్ణించి, నవ్వుచు,] చెలీ, ఏమి యిది! చివరకు ఆగంభీరవేదిగాఁడేనా నీమనోదయితుఁడు!

ఉష.—[ఉలికిపడి] వానిం బేర్కొనకుము సఖీ. హా! నాకన్న మందభాగధేయలు ధరిత్రిఁ గలరే?

ఉ. నాహృదయంబు తల్లడిల, నాయన నన్ను గభీరవేది కు
ద్వాహము సేయఁ బూనెఁగద,
చిత్ర.— దంతికిఁ దామరతీవియన్ బలెన్;
ఉష.—
సాహసవర్తనంబునకుఁ జాలను నాయనమ్రోల; నెట్టు లీ
మోహము దెల్పుదాన నెటు మౌఢి వహించెడిదానఁ! జెప్పుమా.

అనిర్వచనీయము=చెప్పుటకు మాటలు లేనిది.

౩౬ ప.—సొబగులు=అందములు; మందిరంబు=ఇల్లు; పొచ్చెము=కొఱఁత.

౩౭ ప.—ఉద్వాహము = వివాహము; దంతికిన్ = ఏనుఁగునకు; మ్రోలన్= ఎదుట; మౌఢి=మూర్ఖతను.

అయ్యో! నన్నేల సృజించెనో విధి! సఖీ, మృత్యువు దప్ప నాకు శరణము గలదా!

చిత్ర.—నా సాముద్రికజ్ఞానమున నీకు నమ్మకము గలదేని నీరూపము దుఃఖమునకై పుట్టినది గాదు.

ఆ. కాదు భంగపాటు, కల్యాణ మగుఁ గాని,
నిష్కళంక రూప నిధుల కెందు;
రాహు వక్త్ర గోచరం బౌనె శశిరేఖ?
పరమ శివుని మౌళిఁ బరఁగుఁ గాక. ౩౭.

ఉష.—నీ వేదేవతవు చెలీ?

చిత్ర.—మఱి గంభీరవేదిగా నింబోలె వ్రాసితి నేను?

ఉష.—[కన్నీళ్లు నించుచు] హా! ఏమి చేయుదును? మందభాగ్యేయను!

మ. చెలిరో, వ్రేళులు కంప మొందె ప్రతిమం జిత్రింపలేవాయెఁ; బి
చ్చిలులేఁ జెమ్మట లల్కి పుచ్చుఁ; గనఁగన్ జిడ్డాడ నీబాష్పముల్;
బలుడప్పిన్ నది డాసి రే వెడసి జంబాలంబునం గూలితిన్;
లలనా, దైవము దాయ యైనతఱి నేలా లగ్గు వాటిల్లెడిన్! ౩౮.

అయ్యో! నేను వ్రాయఁజాలను సఖీ! [అని యేడ్చును.

చిత్ర.—[కన్నీళ్లు తుడుచుచు] ఏడువకు చెలీ. నాయెఱుంగనివారు జగతిని లేరంటినిగదా. ఇదె చూడు, నే వ్రాసెద; నీ చెలువుని ఇందుం జూపుము.

[అని పటములు గొని వ్రాయును. ఉష ఆశ్వసిల్లి పరికించును.

చిత్ర.—[పటము చూపి] సఖీ, దర్శనమాత్రముననే నీనాయకుఁడితఁడో కాఁడో నీకుం దెలిసినను గుణోత్తరుల నిఁకముక స్వరూపకథనముచే సంభావించెద.

---

౩౭ ప.—చంద్రరేఖకు కళంకము లేదు, నిండు చందురునికి కలదు. రాహువు నిండు చందురుని మ్రింగునుగాని చంద్రరేఖను మ్రింగఁడు. అట్లే ఉష నిష్కళంకరూప కావున ఆమెకు భంగము కలుగదు, కల్యాణమే కలుగును. చంద్రరేఖను శివుఁడు శిరమునఁ దాల్చినట్లు ఉషను భర్త తలకెక్కించుకొనును (గారవించును) అని భా.—

౩౮ ప.—పిచ్చిలు=జాఱుచున్న; అల్కి పుచ్చున్=ప్రతిమలోని రంగలను ఒక్కుమ్మొత్తముగా కరంగించి కలిపి వేయుచున్నవి; రేవు ఎడసి=రేవునకు దూరమై; జంబాలంబునన్=బురదలో; దాయ=వైరి; లగ్గు=మేలు.—చిత్రరేఖ నదివంటిది—కడకు భావమూహించుకొనవచ్చును.

ఉప.—నీవాగమృతమును వీనులారఁ గ్రోలెద.

చిత్ర.—సఖీ, ఈతఁడు భగదత్తుఁడు ప్రాగ్జ్యోతిషాధీశ్వరుఁడు.

ఉ. అంతులు మీఱుదొమ్ములఁ జటాలున వీనికటారి వ్రేటులన్
గొంతులు ద్రెస్సి నెత్తురులు గుబ్బలివాఁకలపోల్కి దూఁకుటల్
వింత దలిర్పఁ దన్నపుడె పెండిలి యాజయలక్ష్మి యీతఁడున్
సంతస మొప్పఁ గ్రోవుల వసంతము లాడెనుజూడఁగాఁ జెలీ. ౪౦.

ఇతఁడా నీమనోదయితుఁడు ?

ఉప.—నామనోహరుఁడు కల్యాణమూర్తి గదా.

చిత్ర.—ఈమాఱు గనుము. [అని వ్రాఁత నభినయించి, పటము చూపి,] సఖి, ఈతఁడు సహస్రకిరణునిపుత్త్రుఁడు; సహజకవచకుండలుఁడు; కౌరవులదళవాయి; ఇతఁడు దానవీరుఁ డెట్లో అట్లే యుద్ధవీరుఁడును; ఇతనియాహవములయందు:—

సీ. చుక్కలెల్లను దోఁకచుక్కలై పెక్కులై । ఝంఝాభినయ మాడు చదురనఁగ,
కరములెల్లను గొఱకచ్చులై హెచ్చులై । మిడుతపోఁకు నటించు వడువనఁగ,
మిడుఁగురులెల్లఁ గ్రొమ్మించులై మించులై । యొకపందెముగ దాఁటు నోజ యనఁగ,
వార్ధిబాళ్లెల్ల నౌర్వంబులై డంబులై । యిఱుకు లేనిపయోధి నెనయు టనఁగ,
తే. బుగులు వర్ణింతు రితని కార్ముకమునుండి
యరిమొనలఁ గప్పు విశిఖ పరార్ధములను;
తరుణి నీ చిత్తచోరుఁ డితండ యేని,
చెప్పుము, చేఁ బట్టి తెచ్చి నీచెంత నిడెద. ౪౧.

ఉప.—ప్రియసఖీ, నాదయితుఁడు ఒకరిసేవకుఁడు గాఁడు.

---

౪౦ ప.—గుబ్బలి వాఁకల పోల్కిన్ = కొండ యేళ్లవలె; తన్ను = ఈరాజును; అపుడె = ఆయుద్ధసమయమందే; క్రోవులన్ = గొట్టములతో (పిచికారులతో).

౪౧ ప.—చుక్కలు = నక్షత్రములు; పెక్కులు = అనేకములు; ఝంఝాభినయము = వానతోడి తుపానుగాలియొక్క నాటకమును; చదురు = సభ; కరములు = కిరణములు; మిడుతపోఁకు = మిడుతదండు పఱ్ఱటను; వడువు = విధము; మిడుఁగురులు = నిప్పురవలు; క్రొమ్మించులు = క్రొత్త మెఱుపుఁదీఁగెలు; మించులు = అతిశయమైనవి; ఒక...ఓజ = పందెము వేసి దాఁటు విధము; వార్ధి = సముద్రముయొక్క; ఔర్వంబులు = బడబానలములు; డంబులు = అతిశయములు—పెక్కులు; పయోధిన్ = సముద్ర

చిత్ర.—అటుయిన నీమాఱు చూడుము. [అని వ్రాంత నభినయించి, పటము చూపి,] సఖీ, యీతఁడు పాండవమధ్యముఁడు, పార్థుఁడు, అర్జునాది ద్వాదశాభిఖ్యుఁడు.

క. ఏఁకరె సీతనికై యల
నాకాంగన యుర్వశియు మనఃప్రభవాగ్నిన్;
చేకొని చని యీతని నిజ
లోకమునన్ నాగసతి యులూపి వరించెన్. ౪౨.

మఱియు నీతఁడు,—

సీ. నీడమచ్చెముఁ గన్చి నింగిమచ్చెము నేసి । కడిమిపందెపుమచ్చెకంటిఁ గొనియు,
ఒకతూరి వేల్పులయొకిమీని వీక్షించి । డంబు మీఱినకిరీటంబు గొనియె,
సురరాజుఁ ద్రోచి చిచ్చునకు ఖాండవ మిచ్చి । తఱుగనికవదొన లనువు గొనియె,
ముక్కంటియాదల నొక్కటి వడ్డించి । పాశుపతాస్త్రంబు పంచికొనియె,
తే. ఇట్టి త్రైలోక్యవీరుఁ డీయెమ్మెకాఁడు;
చెలియరో, యీతఁడే నీదుచెల్వుఁడేని,
చిన్నిచిన్నారినుడుల వచింపవమ్మ,
మీసములు పట్టి తెత్తు నీమోసలకును. ౪౩.

ఉష.—ఇంతకన్న సుకుమారుఁడు నాప్రాణవల్లభుఁడు.

చిత్ర.—[వ్రాంత నభినయించి, పటము చూపి,]

మత్త. చూడు వీరల వాఁడిసింగపుసూటిపాఁఖుల జాణలన్
బాడికోడియగబ్బికొమ్ములఁ బార్థుతమ్ముల నిర్వురన్

మును; ఎనయుట=చేరుట; కార్ముకమునుండి=ధనుస్సునుండి; అరిమొనలన్=శత్రువుల సైన్యములను; విశిఖ పరార్ధములను=లెక్కకు మించిన బాణములను.

౪౨ ప.—ఏఁకరెన్=కృశించినది. నాకాంగన=దేవస్త్రీ - అప్సరస. మనఃప్రభవాగ్నిన్=మదనానలముచేత.

౪౩ ప.—మచ్చెకంటిన్=ద్రౌపది ననుట; వేల్పులయొకిమీనిన్=దేవేంద్రుని; చిచ్చునకున్ = అగ్ని దేవునికి; తఱుగనికవదొనలు=అక్షయతూణీరద్వయమును; ఒక్కటి=ఒకగ్రుద్దు-లేక-దెబ్బ.

౪౪ ప.—ఉషా, అర్జునుని తమ్ములయిన నకుల సహదేవులను ఈ యిరువురను చూడుము, పరాక్రమ మనెడి సింహముయొక్క సూటితప్పని పంజాలుగాను ధర్మ

నాఁడెవ్వ జ్జవరాలి గుబ్బల నర్ఘ్యపుం గరి కొమ్ముల౯;
జేడె నీదొర నిందుఁ జూపుము, చెచ్చెరం గొని వచ్చెద౯. ౨౨.

ఉప.—ఇంతకన్న సులక్షణుఁడు నావల్లభుఁడు.

చిత్ర.—[వ్రాఁత నభినయించి, పటము చూపి,]

(తరళము.)

ముదితరో, కనుఁగొమ్ము వీరల మోహనోజ్జ్వల మూర్తుల౯
గొదలు దీఱ జయంతుని౯ నలకూబరు౯ సుషమాభరు౯
త్రిదశనాయకుముద్దుఁబట్టి నుదీచినాయకుపట్టిని౯;
మదిరలోచన, నీప్రియుం జెపుమా యిటం గనుపట్టిన౯. ౨౪.

ఉప.—సఖీ, ఇట్టిసామాన్యులను వ్రాసెద వేల?

చిత్ర.—అటయిన, ఈమూఱు గనుము. [అని వ్రాఁత నభినయించి, పటము చూపి,]

శా. వర్ణింప౯ ననుబోంట్లకౌనె సఖి యీద్వారావతీవల్లభు౯
అర్ణోరాశిసుతా మనోహరుని విశ్వాత్ము౯ స్థితివ్యాపృతు౯
శీర్ణావిద్య హృదంబుజోదర మహాసింహాస నాధ్యాసుని౯
బూర్ణుం గేవలుఁ గేళిమానుషతను౯ భోగీంద్రతల్పు౯ హరి౯.

మనెడి వృషభముయొక్క గుబ్బకొమ్ములుగాను, అందమనెడి గుబ్బెతయొక్క గుబ్బలుగాను కేళియనెడి యేనుఁగుయొక్క కొమ్ములుగాను ఉన్నారు. (తుల్యులు పరాక్రమవంతులు ధర్మవంతులు సుందరులు, కేళికుశలులు అని భా.) నీనాయకుఁడు వీరిలో నొకఁడేని చెప్పుము; తత్క్షణమే పోయి తెచ్చెదను.

౨౪ ప.—ముదితరో=ఓచేడియా; కొదలు తీఱ౯=కొఱఁతలు తీఱునట్లుగా-తనివి తీరునట్లుగా; జయంతుండు త్రిదశనాయకుని (దేవేంద్రుని) ముద్దుఁగుమారుఁడు, నలకూబరుఁడు ఉదీచినాయకు (కుబేరుని) కుమారుఁడు; సుషమాభరు౯=ఉత్కృష్టమయిన శోభను భరించువానిని-అత్యంతప్రకాశమానుని [ఇది జయంతి నలకూబరులకు విశేషణము]; మదిరలోచన=చూచువారికి మదమెక్కించు నేత్రములు గలదానా.

౨౫ ప.—సఖీ, ద్వారకానాథుఁడును (క్షీర)సాగరకన్య యగుమహాలక్ష్మియొక్క చిత్తమును హరించినవాఁడును, ప్రపంచ స్వరూపుఁడును, ప్రపంచరక్షణమందు పనిచేయువాఁడును, ఎవరికి అవిద్య (అహమ్మతి) నశించినదో వారి హృదయకమల మనెడి సిం

ఉష.—నీమహిమ నాకు వెఱఁ గగుచున్నది !

క. నాలుకలో శారదయున్,
దూలికలో నజుఁడుఁ, గ్రాలుదురు నీకుఁ జెలీ;
కేలన్ లిఖియించుటగాఁ
గైలాటము సల్పి నన్నుఁ గలఁగింతు గదే ! ౪౨.

చెలీ, నన్ను వెక్కిరించుటకా నన్ను ముందు వ్రాయు మంటివి?

చిత్ర.— ఈవేమాయలవాఁడేనా నీమనోదస్యుఁడు?

ఉష.—ఈయన కాఁడు. (వణంకుచుం జేలు మోడ్చి) ఈయనం గనఁగా నాయదను భయభక్తి సంభ్రమంబులు పొడముచున్నవి ! నా ప్రాణదయితుఁ డీపాలిక నుండును.

చిత్ర.—ఆహా ! ఏమి నీయోగము ! ఏమి నీతలిదండ్రులభాగ్యము ! [అని మరల వ్రాసి, చూపి,] ఈమూఁడు కనుము.

సీ. నీకన్ను లీడోదు నెఱనిగ్గుఁ జేక్రొమ్మల్, నీయాస్య మీడోర నేర్తు కాఁడు,
నీయూర్పు లీడౌని నిఖిల జైత్రరథంబు, నీపల్కు లీడౌతు నీటుఁ దేఁటి,
నీదుమే నీడూరు నిర్నిద్రచాపంబు, నీరోమరాజి యీడీరుమౌర్వి,
నీనడు మీడేవు నిరుపమాకారంబు, నీదులావణ్య మీ నేత తాత,

హాసనమందు కూర్చుండువాఁడును, నిండిన వాఁడును, అద్వితీయుఁడును, లీలార్థమైమానుష దేహమును దాల్చినవాఁడును, నాగేంద్రశయానుఁడును అయిన యాశ్రీకృష్ణుని వర్ణించుటకు నా బోంట్లకు శక్యమా.

౪౨ ప.—శారద=వాగ్దేవి; తూలిక=ప్రతిమను వ్రాయుకుంచె; అజుఁడు=బ్రహ్మదేవుఁడు; [సాక్షాత్సరస్వతివలె అద్భుతకవనముతో వర్ణించుచున్నావు, బ్రహ్మవలె (పటమునందు) మూర్తులను సృజించుచున్నావు అనుట.] కేలన్=చేతితో; కైలాటము=మాయ; కలఁగింతు=కలఁతపెట్టుచున్నావు.

దస్యుఁడు=దొంగ.

౪౩ ప. ఇది మన్మథావతార మయిన ప్రద్యుమ్నుని వర్ణన. వరుసగా—నీకన్నులు మచ్ఛములు, నీనెమ్మొగము చంద్రుఁడు, నీశ్వాసము మలయమారుతము, నీ వాక్కు-చిలుక, నీశరీరము పుష్పము, నీనూఁగారు తుమ్మెదలబారు, నీకు నడుము లేదు, నీ దేహకాంతి పాలసముద్రము, నీ యడుగులు చిగుళ్లు, అని భావము; ఈ చెప్పిన యుపమానములు మన్మథునికి వరుసగా ధ్వజము మిత్రుఁడు విజయరథము వాహనము విల్లు నారి అం

తే. నీపదచ్ఛాయ యీతని ప్రాపుసురియ,
సిరికి సిరి, చిట్టకములకుఁ జిట్టకంబు,
అందముల కంద, మితఁడ నీయనుకుఁడేని,
భాగ్యవతులందు సకి నీవె భాగ్యవతివి. ౪౭

ఉష.—[లేఖోద్ది వణంకుచు] ఆహా! ఏమి నీమహిమ! నావల్లభుఁడు కేవల మిట్లే యుండును. కాని, ఈయన మ్రోల నే నిలువఁజాల. ఈయనకు నేను కొలువుకత్తెను గాని దయితం గాను. నాసామి యింతకన్నం గోమలాంగుఁడు.

చిత్ర.—మఱి యీమాఱు గనుము. [అని వ్రాయును.

ఉష.—ఆహా! ఈమాఱు నీవు వ్రాయుచున్నావు!

[అని హర్షాశ్చర్యములు పెనఁగొన నిర్వర్ణించును.

చిత్ర.—

మత్త. భూరిపుణ్యము జన్మకోటులఁ బ్రోవు సేయనివారికిన్
దీరు సూడఁగ నేని యందని ధీర కాంత శరీరునిన్
శూరునిన్ గుణి వీరునిన్ బుధ సూరి గేయ విహారునిన్
మారు ముద్దుఁగుమారునిన్ సుకుమారునిన్ గనుమా చెలీ. ౪౮.

[ఉష చిత్రరేఖం గవుంగిలించును.

చిత్ర.—ఈమహాభాగుఁడేనా నీసామి?

ఉష.—[లజ్జతో] అవును.

చిత్ర.—బళిబళి! కృష్ణపౌత్త్రుని ప్రద్యుమ్నపుత్త్రుని అనిరుద్ధకుమారుని వరించిన నీకన్న నెవ్వతె ధన్యురాలు! హరివంశమునం దక్కట మహాలక్ష్మి మఱి యేమిటం జేయును!

గము (మదనునికి దేహము లేదుగదా) మాతామహుఁడు నై యుండుట ప్రసిద్ధము; కావున ఈతఁడు ప్రద్యుమ్నుఁ డని భావము; నిఖిలజైత్ర = ఎల్లవారిని జయించునట్టి; నిస్తంద్ర=అమందమైన; చాపంబు=విల్లు; నిరుపమ=సాటిలేని; నేత=దొర; ప్రాపుసురియ= ముఖ్యసాధనమయిన సురెకత్తి; చిట్టకము=శృంగారచేష్ట; అనుకుఁడు=ప్రియుఁడు.

౪౮ ప.—విస్తారమయిన పుణ్యమును అనేకకోటిజన్మములయందు ప్రోగు చేసికోనివారికి ఇతనితీరును చూచుట యైనను ఘటింపదు. అట్టి యీతఁడు గంభీరమనోహరమూర్తి పరాక్రమవంతుఁడు గుణవంతుఁడు ఉత్సాహవంతుఁడు విద్వాంసుఁడు జ్ఞానులు మెచ్చి పాడఁదగినవర్తన కలవాఁడు ప్రద్యుమ్నుని ముద్దుఁగుమారుఁడు కోమలాంగుఁడు. ఇతనిం జూడుమీ ఓ నెచ్చెలీ.

ఉష.—ప్రాణసఖీ, నీమహిమ యనిర్వచనీయము! ఇది మొదలు నేను నీదాసిని.

చిత్ర.—కావు, నాప్రాణమవు. [అని కడమపటముల నుఱుమాడి దాఁచును.

ఉష.—[అనిరుద్ధప్రతిమ నుద్దేశించి] ప్రాణేశ్వరా,

(దక్షిణాంతిక.)

నవనీత సనాభి మూర్తి వై
పవిధారా పరిభావి గా మదిన్
సవరించితి సామి యేలొకో
వివరంబున్ వినిపింపుమా యుషన్. ౫౦.

చిత్ర.—ఆయన నుపాలంభింప నేల? స్వప్నమే గదా. నీవృత్తాంతము ఆయన ఎఱుంగఁడేమో? అట్టియుదారప్రకృతులు దయాదూరములు గానేరవు.

ఉష.—సత్యము సత్యము. నీ వెప్పుడును వివేకమంజులవు. [ఆలోచించి] ఎఱుఁగనిచో ఆమహాభాగుఁడు ఈమందభాగ్యను సరకుగొనునా?

చిత్ర.—ఎఱిఁగినచో, 'ఈమందభాగ్యని ఉష సరకుగొనునా' యని యామహాభాగుండును వచించును.

ఉష.—సఖీ నీ వాశ్వాసము పలుకుచున్నావు.

చిత్ర.—నే నెప్పుడును వివేకమంజుల నంటివిగదా.

ఉష.—నీచిత్తము.

చిత్ర.—నీవల్లభుని ఈమందాకినీప్రాసాదమునకుం దెచ్చెద.

ఉష.—[కవుంగిలించి] ఏల నాతోఁ బుట్టవైతివి?

చిత్ర.—ఇంతటియనురాగము ఉండదని.

ఉష.—[చిత్రరేఖం గవుంగిలించి ముద్దుగొని] నానాలుక కృతజ్ఞతాజడ మై యున్నది. ఏమియుం బలుక నేరకున్నాను. [ఆశ్చర్యముతో కవుంగిలి సడలించి] ఏమి యిది! నీయొడలును ఇంత వేఁడిగా నున్నది.

నుఱుమాడి=చింపివైచి.

౫౦ ప.—ఓసామీ, వెన్నకు తోఁబుట్టువైన రూపము కలవాఁడ వయ్యును నీహృదయమును మాత్రము వజ్రాయుధపు వాదరకన్న కఠినముగా చేసికొంటివే, అందుల కేమి కారణమో ఉష నయిన నాకు వివరించి చెప్పుము.

చిత్ర.—[నవ్వుచు] నీకౌఁగిట నాలనే వుంటిని గదా.

ఉష.—నిజము చెప్పవా?

చిత్ర.—[నవ్వుచు]

క. ప్రాణంబు క్రాఁగెనేనిన్,
మేనుం దాఁ గ్రాఁగు టరుదె మేదినిలోనన్?
ప్రాణమవు నీవు క్రాఁగిన,
మేనను నేఁ గ్రాఁగితిని దమీరమణాస్యా. ౫౧.

ఉష.—మృషవచించుచున్నావు. కానీ, తర్వాత ఎటకుం బోయెదవు!

మదనికా కుముదికలు.—[ప్రవేశించి]ఇదిగో చందనక్షీరము.

చిత్ర.—ఉష యిప్పటికి స్వస్థపడినది. ప్రకృతము ఉషను కర్పూరసరసికిం గొనిపోయి జలక మాడించి యీమదనప్రతిమను,— ఆహా! ఇందు కేలం బూవిల్లు వ్రాయ మఱచితిని! ఇదె వ్రాసెద. [అని అట్లు సేయుట నభినయించి] ఈమదన ప్రతిమను పూజసేయింపుఁడు. [అని యాపటము నుషచేతి కిచ్చి] తర్వాత ఉషను మందాకినీప్రాసాదమున వదలుఁడు. నేను ఉషకు అప్రతిరుద్ధోపచారముం దెచ్చెదను.

మద., కుము.—నీయాజ్ఞ.

చిత్ర.—ఉషా, నేను పోయి తెచ్చెదను. [అని పైకెగసి]

భుజంగ. జోహారో కపాలీ, జోహారో కరాళీ,
జోహారో గురూ, నాసుతన్ బేశలాంగిన్
గోహార్త్సేయు దగ్ధాంగు చెయ్యంబు దిద్దన్
మహామాయ, నాకున్ మహాసిద్ధి యిమ్మా. ౫౨.

[అని నిష్క్రమించును. కరేణుక తొంగి చూచును.

మద.—రారమ్ము ఉషా, కర్పూరసరసికి. చిత్రరేఖ ఎవరో దేవత. ఆమెమాట మనము జవదాఁటఁగూడదు. [అని ముువ్వురు నిష్క్రమింతురు.

---

౫౧ ప.—తమీరమణాస్యా=నిశానాథవదనా=చంద్రముఖీ.

౫౨ ప.—పునుకదాల్పవైన యోశివుఁడా, నీకు నమస్కారము; చండీదేవీ, నీకు నమస్కారము. ఓ గురూ నారదమునీ, నీకు నమస్కారము. కోమలమూర్తి యయినయీ రాజకన్యను ఉషను కాలిపోయిన మన్మథుఁడు చంపుచున్నాఁడు. వాని చెడుచేఁతను దిద్దుటకై, ఓమహామాయాదేవీ, నాకు ఉత్తమ మయిన ఆకాశయానాది కార్యసిద్ధిని అనుగ్రహింపుము.

కరే.—[ముందటికి వచ్చి] వుషకి యెండదెబ్బ తగిలిం దని నాతో మదనిక చెప్పింది. [నిర్వర్ణించి] యీతామరాకులపడక దానితాపాన్ని పోగొట్టిందిగదా. గంభీరయ్యవిరాదిమర్లమూలంగా నావొళ్లు వుడుకెక్కిపోతూవుంది. యీపరుపుమీద నేను చల్లబడతా. [అని యీతామరసెజ్జపై బడి దొరలుచు] నాకు మొదలే వుషమీద మహాప్రేమ. దానికి నారాయడిమీద మనసులేదుగనక యిప్పుడు చెప్పాలిశిందేలేదు. యీపరుపుకోసం కూడా నాకు దానిమీద ప్రేమే. [దొరలుచు] సీత్, యిది నా కేమూలక? యి దేమి వేడిగావుందే! వోయి బాబో! రోగం వొకశే అయినా అందటికీ వొకశే మాత్ర పనికిరా దని మునుపు వైద్యు లన్నారు. మాతత్వాలు వేరుగదా. అది సన్నగా తెల్లగా గోతేస్తూ వుంది. నేను గుండ్రంగా నల్లగా ముద్దొస్తూవున్నాను. అయితే వెలపలికి వేడయితే లోపలికి చలవట, చిత్రమూలంలాగ. కనక లోపలికాక పోవడానికి వీట్ని తినేస్తా. [అని అట్లే చేసి] యివి నా కేమూలకి! మాయింటికాడి పెద్ద చెఱువులోపడి అందులో వన్నీ తినేశి ఆచన్నీళ్లన్నీ తాగేస్తా. చన్నీళ్లకంటే చలవ మర్లేదు. పాడతా.

నేను గంభీరుణ్ణి పెళ్లాడి తే, బళీ! నేను..., వవ్వా! నేను..., సెబాస్!
నే నాత డికి కూడు వొండిపె డ్తాను.
నన్ను గంభీరయ్య పెళ్లాడి తే, బళీ! నన్ను..., వవ్వా! నన్ను..., సెబాస్!
నాకాత నూ మంచి నగలు పె డ్తాడు.

వొరులు స న్నూ నవ్వ కుండా, బళిబళీ! వొరు..., బాపురె! వొరు...,
సరికి సరి గానె వొలి చితిని. „ సరి... „ సరి....
కొండలూ జంటల లాగ, „ కొండ.., „ కొండ...,
ఎందునా మేము పో రాడం. „ ఎందు.... „ ఎందు....
పొంతనా ల్వాళ్లకీ కు దరా, „ పొంత..., „ పొంత...,
అంతాను మాకూ కు దిరికే. „ అంతా... „ అంతా....

కడుపూ, కుడుపూ,
నలుపూ, బలుపూ, అంతా.... „ „ „ „
జగడం, నగడం,
అరనడం, కరవడం, „ „ „ „ „
అన్నిటికి పైగా అడ్డగా పెరగడం. „ „ „ „ „

[అని వికృత నాట్యము లాడి నిష్క్రమించును.

ద్వితీయాంకము ముగిసినది.

ప్ర వే శ క ము.

స్థలకము :—ద్వారక, శ్రీకృష్ణప్రాసాదోద్యానము.

ఉ ద్యా న పా లి క ప్రవేశించి

తోట నలంకరించుచుండును.

ద్వితీయ.—[ప్రవేశించి] వోశే బంబరికా, యేమే నువ్వింకా యీతోటని అలంకరించకున్నావు, కొమారమహారాజు అనిరుద్ధులవారికి మరీ యిష్టమైనతోట గదశే యిది !

బంభరిక.—వోశే కీరవాణీ, నీపని రవ్వంత ముంగట అయిందని యేంబడాయే నీకు ! యిదుగో ముగించాను చూడు. మరి మొన్నడిగితే ఆనక చెస్తానన్నావే యిప్పుడు చెప్పు, మునుపంతా యెప్పుడో యిక్కడికొచ్చే కొమారమహారాజు యిప్పుడు రోజల్లా వొంటరిగా యీతోట్లోనే తిరుగుతూ వుంటాడే అదేమిటి ?

కీరవాణి.—ప్రెబువులచిత్తానికి కారణం యెందుకే !

బంభ.—మరి, జక్కవపిట్ట లని జతలుకట్టి వాటిమీద యేమిటేమిటో చిత్రాలు రాస్తాడే అదెందుకే ?

కీర.—నువ్వెకగోడవే ! వీటికోసమే. [అని బంభరిక హాలిండ్లం జూడుమను.

బంభ.—ఎగతాళశే ?

కీర.—కాదు దిగతాళే. ఎవతెమీదనో మనసుపడ్డాడే.

బంభ.—పడితే ?

కీర.—ఆమెపి అవే యివని వీటికి ఆలాగ అలంకారాలు చేస్తాడు.

బంభ.—సెమలిపిట్టల్ని పట్టుకొని వాటికుంచెలు దువ్వి వాటిక పువ్వులు చుడ్తాడే అదెందుకూ ?

కీర.—వొకటి చెప్తే కడమన్ని తెల్సుకోలేవశే? ఆమెతలకట్టు తలుచుకొని వీటికి శేవలు చేస్తున్నాడు.

బంభ.—శబాస్ శబాస్. మరి ఆగుడ్డిచెంబడికి వాకకాడ తెలవనీకుండా వాడిగాలానిముల్లు తీశేశి వుత్తతాటికి జిలేబీలు కట్టినాడు నిన్న, వాడికి తెలవనీకుండానే వాడిబుట్టలో వొరాలపిట్లం వేశినాడు.

కీర.—చాపలు ఆబాగ్గెమంతురాలికళ్లలా గున్నాయట. అటుమైని తెల్సుకో. చాపలు పడకుంటే ముసలివాడికి మేమకు ల్లేవని వొరాలు పడేశినాడు.

బంథ.—నువ్వొకర్ణ్లో మడకని పడ్డావే.

కీర.—రాయే లంజా, నువ్వు కూడా పడుదుగాని.

బంథ.—యింకొకటిమాత్రం చెప్పు. ఆవాకిలోకి దిగి ఆయ నెందుకే ఆసుళ్లని వెతికి వెతికి ముద్దెట్టుకొంటాడు ?

కీర.—చాల్లే యీపాటికి. నువ్వెవణ్ణయినా వొకరంగణ్ణి తగులుకొని రాత్రి వాణ్ణడుగు చెప్తాడు. నీకేమి చీకటిబయం లేదటే ? [అని నిష్క్రమింతురు.

ప్రవేశకము ముగిసినది.

మడకని = మడకలో = అరకలో. మడకని బడ్డావే = పురుషునిం బొందితివని భా.

తృతీయాంకము.

స్థలకము :—మునుపటిదే.

చిత్రరేఖ ఆకాశయానమున ప్రవేశించును.

చిత్ర.—ఆయుద్యానపాలికల సంభాషణవలన కుమారమహారాజు అనిరుద్ధుఁడు ఏధన్యురాలికొఱకో విరాళింగూరుచున్నాఁడని తెలిసెఁగదా. తిరస్కరిణీప్రభావంబున రాచనగరు సొచ్చి యామహాపురుషుం గంటిని. విరాళిచే వాడి వత్తియయ్యును సాయోపాసనలు చేతస్సమాధితో యథావిధి ఒనర్చి కృతాహారాభినయుండై శయనం బొల్లక యీయుపవనికే యేతెంచుచున్నాఁడు. తటి వేచి కొనిపోయెదఁగాక. ఈ విరాళి నా ప్రాణసఖికొఱకే యగును. [పదలంగాంచి] ఆహా! యీ చంద్రుఁడింత రమణీయుఁడయ్యును ఏఁచును కదా!

అనిరుద్ధుఁడు విరహాకృశుఁడు ప్రవేశించును.

అని.—[నిట్టూర్పు పుచ్చి] హా! ఈవెన్నెలకు చలువగుణము వెండియు నెన్నఁటికిఁ గలఁగునో! అహహా!

(ఔపచ్ఛందసికము.)

విరహార్తుల ద్వేషియై దహించున్,
విరహాతీతుల నెయ్యుఁడై భజించున్.
'పరికింతు రవస్థ' నన్న సూక్తిన్
బరమార్థంబుగఁ జద్రు నేని సేయున్. ౫౩

చిత్ర.—ఓహో! సత్యము సత్యము.

అని.—ఓయి చంద్రుఁడా, నీపగకుఁ గారణము తెలిసినది!

మ. నిరతజ్యోత్స్నఁ జెలంగుచుందదద్వదనమున్ నే మెచ్చుటం జేసి కా
యరవిందాహిత నన్నుఁ జూఁచెదవు నీహస్తాగ్రదీపార్చులన్;

---

౫౩ ప.—ఈచంద్రుఁడు విరహపీడితులను శత్రువై కాల్చును. విరహము దాఁటినవారిని మిత్రుఁడై సేవించును. 'లోకులు మనుష్యుని వానియవస్థకు తగినట్లు చూతురు,' అనఁగా, 'బలవంతునికి మ్రొక్కుదురు, దుర్బలుని కొట్టుదురు;' -అన్నసుద్ది వాస్తవమని ఈచంద్రుఁడు తననడవడిచేత నిరూపించుచున్నాఁడు.

౫౪ ప.—సదా వెన్నెల గలయట్టిదని ఆప్రాణేశ్వరిముఖమును నేను మెచ్చినందునఁ గదా ఓకమలవైరీ, నన్ను నీచేతికొననున్న దివ్యజ్వాలలతో (నీకిరణముల తుదల

శరముల్ సూదులు బాఁకు లీఁటెలు కళల్ సారింతు నాపైఁ; నహో!
ధరలోనన్ నిజ మాడ నిష్ఠురము కాదా! సామెతల్ దప్పునే. ౫౮

చిత్ర.—'నిరతజ్యోత్స్న మటం చుషావదనమున్' అనఁడాయె నే!

అని.—ఓయి కళంకీ,

శా. చోక్రంపుంగలశాబ్ధిపట్టి కెటు వచ్చెన్ మచ్చ! నీగుట్టు నే
వక్కాణించెద:—నంశునాళకము నావక్షంబునన్ నాటి, నీ
వక్కాంతాస్యము దోఁపమిన్ రగులు నా స్వాంతంబు గంజాయిగా
హుక్కాగ్రోలుపొగ ల్గొంగం బలమె నం;-చోతుర్కమాన్వేలుపా. ౫౯

చిత్ర.—ఆహా! ఎంతసరసోపాలంభము!

అని.—అయ్యో, ఓషధీశ్వరా, నీవు ముగ్ధుఁడవో క్రూరుఁడవో.

మ. సతమున్ రోహిణిఁ గూడ లేనివనటన్ జాఁజిక్కు-నీవే యిటుల్
వ్రతమో నాఁగ వియోగిపాళిపయి నావాల్ నూఱు విం తౌ శశీ!

జ్వాలలతో) కాల్చుచున్నావు; నామీఁద బాణములు...కొరడాలు ప్రయోగించుచున్నావు. అయ్యో! భూలోకములో నిజ మాడిన నిష్ఠుర మన్న సామెత తప్పదాయెగదా.—చంద్రునికి రాత్రియేగాని పగట వెన్నెల లేదు, ఉషావదనమునకు వెన్నెల రేలం బవళులం గలదు, కావున అనిరుద్ధుఁడు చంద్రునికన్న ఉషావదనమే ఉత్కృష్టమని మెచ్చినాఁడు...విరహబాధలో చంద్రుఁడు సేయు నుద్దీపనమును అనిరుద్ధుఁడు సహింపకున్నాఁడని భా.

౫౯ ప.—పరిశుద్ధుఁడైన క్షీరసాగరుని కుమారునికి నీకు ఈకళంకము ఎట్లు వచ్చినది? (ఇది నీపుట్టువులో వచ్చినది కాదని భా.) నీ రహస్యమును నేను చెప్పెదను విను. నీవు తురకలదేవుఁడవు కావున వారివలెనే హుక్కా త్రాగెదవు. నీవు నీకిరణ మనెడుహుక్కాగొట్టమును నాహృదయములో గ్రుచ్చి, ఆ ప్రాణేశ్వరి వదనము నా కగపడ సందుకై రగులుకొనుచున్న నా హృదయకమలమే గంజాయిగా హుక్కా త్రాగుచు పొగను వెలిఁబుచ్చుచున్నావు; ఆపొగ ని న్నావరించినది, అదియే నీమచ్చ.

ఉపాలంభము=నింద. ఓషధీశ్వరా=ఔషధపు మొలకల దొరా. ముగ్ధుఁడవో=తెలియనివాఁడవో.

౬౦ ప.—అన్ని తిథులయందును నీ ప్రియతమ యైన రోహిణితోనే కూడియుండమిచేఁ గలిగిన దుఃఖముచేత చచ్చినట్లుగా కృశించుచున్న నీవే వియోగులను బాధిం

మతమో నీకును నోషధీశుఁడ భిషఙ్మర్యాదగా సృష్టిలో
నితరప్రాణులగాయ మవ్యథము నీదే దుర్వ్యథాఖ్యంబుఁ గాఁ.

[గాలి సోఁకినందులకు ఒడలు జలదరించుట నభినయించి] ఓయి మలయానిలా, ఏల నన్ని ట్లేఁచెదవయ్యా?

ఆ. చలువతెమ్మెర యను పలుకు దబ్బఱ సూవె;
దక్షిణుండ వనెడుతత్త్వ మిదిగొ;
విరహిజనుల జీవవితతి నుష్ణత్తుగా
నూఁదివైచు జముని యూర్పవీవు. ౫౭

చిత్ర.—అయ్యో! సుకుమారుఁడు ఎంత గాసిలుచున్నాఁడు!

అని.—రహస్యము దాఁచుట యను నీపుటపాకమున నెంతకాలము వేఁగుదును? బిగఁబట్టిన యూపిరిని సడలించుట గదా రహస్యము చెప్పికొనుట? వయస్యుఁ డేనియు నగపడఁడుగదా?

చిత్ర.—అయ్యో! కుమారమహారాజు మహావిరహతాపమునం బొగులుచున్నాఁడు! [మఱియొకదెస నిర్వర్ణించి] ఈతఁ డెవరో విప్రకుమారుఁడు ఇతనిమిత్త్రమువలె నున్నాఁడు. ఇతనిం గడుం గూర్మితో వెదకి వెదకి కనిపట్టి హర్షపరవశుఁడై పరుగున వచ్చుచున్నాఁడు.

విదూషకుఁడు ప్రవేశించును.

అని.—[చూచి] ఆహా! నారాయణా, కూర్చుండుము కూర్చుండుము.

విదూ.—వయస్యా, నీ వేమి యీవొంటిపాటును వెళ్లాడినావా? ఈమో కోసం మమ్మల్ని వదిలేశినావే?

అని.—దుఃఖితుఁడు మంచిసహవాసము గాఁడని మిమ్ముం గూడనైతిని.

చుట కై దీక్ష వహించితి వేమో యనునట్లుగా వారిని హింసించుచున్నావు! ఇది వింతగా నున్నది. లోకములో ఓషధులను వినియోగించువాఁ డగు వైద్యుఁడు తనవ్రణంపుఁ గోఁతయే సహింపరాని నొప్పి గాని ఇతరులవ్రణముం గోసిన నొప్పి యేమియు లేదని తలంచినట్లు నీవును ఓషధులకు దొరవు గాన వారివలెనే అభిప్రాయపడి యున్నావా?

౫౭ ప.—తెమ్మెర=గాలి; దక్షిణుండు=దయగలవాఁడు (దక్షిణదిక్కు-వాఁడు)—నీ దక్షిణత్వము దయాగ్రమందు లేదు; వితతిఁ=సమూహమును; ఉష్ణత్తుగాఁ=క్షణములో; జముని=(దక్షిణదిక్పతియైన) యమధర్మరాజుయొక్క - ఊర్పవు=శ్వాసమవు.

విదూ.—దుఃఖితుడికి దుఃఖితుడు మంచిసావాసమే గదా.

అని.——కానీ ;

విదూ.—అటయితే సునసహవాసం మంచిదే.

అని—ఎట్లు?

విదూ.—నిన్ను చీమ కుట్టిందో దోమ కుట్టిందో ఆదుఃఖం నీకు, నిన్ను చూడని దుఃఖం నాకు.

అని.—నన్ను చీమయుఁ దోమయు గుట్టినవా ?

విదూ.—మఱి నీకు దుఃఖ మేమి? పడకలో నల్లి కుట్టిందా ? తలకాయలో యెవతెదైనా పే నేమైనా కుట్టిందా ?

అని.—ఛీ ! మూర్ఖా !

విదూ.—అవును, మ రేమి దుఃఖకారణం ?

అని.—ఏల యడిగెదవు వయస్యా !

విదూ.[ఆటోపముతో] చెప్పకపోతివా జంఘాలు వురి పోసుకొని నీకు బ్రమ్మహత్య కడతా.

అని.—అంతపని చేయకు. నీపరాక్రమము నే నెఱుఁగుదును. చెప్పెదను.

విదూ.—చెప్పు మరి.

అని.—మదనసర్పము కఱచినది, విష మెక్కినది.

విదూ.—మదన మంటే నాకు తెలియదు. ఏజాతో మనపేళ్లతో చెప్పు, మంత్రం వేస్తా.

అని.—వయస్యా, నే నొకనాఁడు కలలో నొకజగన్మోహినిని వరించితిని.

విదూ.—[పకపక నవ్వి] ఆవేళ వుండ వేసుకొన్నావా యేమి !

చిత్ర.—ఈయనకును కలలోనే గాంధర్వము! అహో ! సంవిధానము !

అని.—[విదూషకునిచేయి పట్టుకొని] కుదురుగా వినియెదవా లేదా?

విదూ.—అయ్యో, అయ్యయ్యో, అమ్మ కొక్కుల్లో; అబ్రంహణ్యం అబ్రంహణ్యం ! నన్ను బ్రమ్మహత్య కట్టొద్దన్నావే, నీవే ఆరంభించావేమి మహారాజా !

అని.—[చేయి వదలి]. కలలో వరించి మేల్కొని కానక యీయవస్థకు వచ్చినాఁడను.

విదూ.—(పకపక నవ్వి) వొకనాడు నేను మంథానభైరవం మింగి సొమ్మసిల్లి

మంథానభైరవము=ఎంత భక్షించినను చాలనట్లుగా చేయునట్టి యొకమందు. పే పావారిపిల్ల యనఁగా ప్రేఁపబెత్తము, దానిని పెండ్లి చేయుట యనఁగా దానితో కొట్టుట.

కలలో మిఠాయికొండ వొకటి నేనొక్కణ్ణే తిని, మునపటికంటే ఎక్కువ ఆకలితో మేలుకొన్నాను. అప్పట్నుంచి పదిహేనురోజులు ఆకొంటే కావాలని ఇంట్లోవాళ్లని యేడిపించాను. పదహారోనాడు పెదనాయన నాతో చెప్పకుండా జుట్టు పట్టుకొని పేపావారిపిల్లని నాకు పెళ్లిచేశాడు. ఆమహోత్సవంలో మిఠాయికొండని మరిచిపోయి స్వస్థపడ్డాను. నీవున్నూ నా దారికే వొస్తూ వున్నావు. ఎటయినా నావయస్యుడివే గదా.

అని.—తిన్నగా వినియెదవా లేదా ?

విదూ.—వున్నమాట చెప్తావా లేదా? కలంటేమాత్రం నేను నమ్మను. కల కోసం వొకడు నీలాగ యేడుస్తూ వుంటాడా? పాడుకలొస్తే కుఱ్ఱాడైతే అప్పుడు రవంత సేపు యేడుస్తాడు.

అని.—సత్యము వచిస్తా, నామాట.

విదూ.—అయితే అదేదో పిశాచం. కామినీ మోహినీ శాకినీ ఢాకినీ బడబాకినీ దయ్యాలలో ఒకటి. ఆకథ వింటే నన్నుకూడా ఢాకిని వెంబడిస్తుంది.

అని.—మిత్త్రునివిూఁదియాఁగను కత్తితోఁ గొట్టుక్రోఁతిపి నీవు.

విదూ.—[మొగము చిట్లించుకొని] నీవో, వెతుక్కొని వొచ్చినందుకు వేళ్లు నలిపి బ్రహ్మహత్య చేశే రాజాధిరాజవు. [మందహాసముతో] పోనీగాని, అయితే, తూచా తప్పకుండా ఆమెస్వరూపాన్ని వర్ణించు, నాకు సాటొస్తుందేమో చూస్తా. నిజమైతే ఆనక నేను మాడకపోతానా?

అని.—మంచిది, నా కిష్ట మైనపనియే; వినుము.

విదూ.—సిద్ధము. అందుకే చెవులు చికిలీచేసుకొంటున్నాను. [అని చెవులు దీటుకొనుచు] ఇందుకు బదులు పేపావారిపిల్లని నేనూ వర్ణిస్తాను. అది నువ్వు వినక పోతే యిది నేనూ వినను.

అని.—

ఆ. చిమ్మచీఁకటులను జిమ్మి పవ ల్సేయు
మోహనాంగి ముద్దు మొలక నగవు ;
రమణిమోముమ్రోల రాకామృగాంకుండు
కాముఁ డెత్తు దృష్టిఘటము సూవె. గిర.

గిర ప.—రాత్రి ఆ మోహనాంగియొక్క ముద్దులేఁతనవ్వుచేత గాఢాంధకారముం బాసి పట్టపగటివలె వెలుంగును; నిండుపున్నమచంద్రుఁడు ఆమె ముఖమునకు దృష్టి తగులకుండుటకై మన్మథుఁడు నిలిపిన దృష్టిపిడత సుమా.

విదూ.—ఇదేమో అపూర్వమే. మరి మాపేపావారిపిల్లకి కుక్కతల, పూస కళ్లు, ఎంతస్వారస్యంగా చెక్కివున్నవి ! వయస్యా, అటుపైన?

అని.—వయస్యా,

ఆ. సాజవేళ లేతజాజొంది చుట్టురాఁ,
దలను చగలిసీడఁ దాల్చి సూత,
జంట నొప్పు దొడ్డ జన్మేటి బుగ్గ లా
కొమ్మ గబ్బి గుబ్బ కోరకములు ! ౫౯.

విదూ.—బళిబళి ! మాపేపావారిపిల్లకి [అనిరుద్ధుఁడు విదూషకునికిం దెలియనీక చెవులు మూసికొనును.] అవి లేవు. మెడలో రెండుపట్టుకుచ్చులుమాత్రం వేలాడు చున్నవి, వయస్యా, ఇంతేనా ?

అని.—విను వయస్యా,

ఉ. చందున కాత్మబింబసదృశంబుగ గుండ్రకనల్ జనించి యా
పిందెలు చుక్కగా నడుమ బింబములన్ జిలుమచ్చ దాల్చి పైఁ
బొందుగ జాభరారసము మూర్తుల లేతగ నద్దికొన్న నా
సుందరిగబ్బిగుబ్బకవసోయుగ మొందెడి నేమొ మిత్రమా. ౬౦.

విదూ.—ఆపిల్లమూలంగా కవీశ్వరుడివై పోతున్నా వేమి వయస్యా! చెడిపో తావు సుమా ! పోనీ ఆమెబాహువు లెటువంటివయ్యా?

---

౫౯ ప.—ఆకోమలియొక్క మొగ్గలవంటి నిండు గుబ్బలు—సంధ్యాకాలమందు తమచుట్టును లేతగా ఎఱుపుం బొంది, కొనతలయందు ఆకాశపు నీలిమయొక్క ప్రతిబింబము కొంచెము కలవై, జంబూనదిలో జంటగా నొప్పుచున్న పెద్ద బుడగలా ఏమి ?

౬౦ ప.—చంద్రునికి తనబింబమునకు పోలికగా ఇరువురు కవల పిల్లలు పుట్టి, లేతపిందెలవంటి యాకవలు దేహమధ్యమందు చిన్నమచ్చను గుండ్ర మయిన చుక్కగా ధరించి, పైఁగా చక్కఁగా జాభరాద్రవమును లేతగా తమమూర్తులకు అద్దుకొన్నయెడల అప్పటికి ఆకవలు ఆసుందరియొక్క నిండు పాలిండ్ల సౌభాగ్యమును పొందు నేమో.

అని.—

క. తాఁకియుఁ దాఁకనిమాత్రన
యేకపదమ వింతమోహ మిడుమరునిప్రసూ
నాకలితపాశరాజము
లాకోమలిబాహువల్లు, లలవియె చెప్పన్! ౬౧.

విదూ.—అ దేదో పిశాచ మని నేను మొదటనే చెప్ప లేదా. మా పేపావారి పిల్లమాత్రం [అనిరుద్ధుఁడు మునుపటివలెనే చెవులు మూసికొనును.] మదనపాశంలాగ లేదుగాని యమపాశంలాగ వుండినది. మొత్తానికి పోలిక వుంది. బళిబళి! కనకనే నీకింత వెఱ్ఱిపట్టింది. ఇంకా? ఆబొబ్బట్లమనిషిలను వర్ణించవయ్యా.

అని.—వినుము మిత్త్రమా;

చ. హృదయజుఁ డాత్మకామినికి నీఁతలు నేర్పుటకున్, దదర్థ మా
మృదుచరణావతారమున మెచ్చదవన్, బరువంపుమంత్రి వే
పదిలము సేయు డిగ్గియయు, బంగరుఁదాపలు, నీలిమొహ్వాలు
న్నదపసనంబుఁ గా, దయితనాభియు, మత్తిఱు, లారుఁ, జెన్నగున్.

విదూ.—[అనిరుద్ధునిచేయి పట్టుకొని] బాపురే! బాపురే! వయస్యా మూఁడు ముడతలకే యింతవర్ణనైతే మా పేపావారిపిల్ల వెనకనుంచి కౌగలించుకోగానే నావీపంతా వళ్లే, అది తగిలినచోటంతా వళ్లే! అందు కెంతవర్ణన కావలెనో?

అని.—ఎంత తెలియనివాఁడవు వయస్యా!

విదూ.—[కనికరముతో] మన్నించు వయస్యా, యిక ఆపిల్లని వర్ణించను.

అని.—అట్టియాచెలువ నేపథ్యము—

---

౬౧ ప.—ఏకపదమ=ఒక్కుమ్మడిగా. మోహము = పరవశత్వము. ఇడు...జములు=కలిగించునట్టివి పుష్పములతో చేసిన మన్మథుని పాశాయుధశ్రేష్ఠములు.

౬౨ ప.—దొరయైన మన్మథుఁడు భార్య యయిన రతీదేవికి ఈఁతలు నేర్పుటకుఁగా యౌవన మనుమంత్రి నిర్మించిన దిగుడుబావివలె పొక్కిలియు, అందులో దిగునప్పుడు మెచ్చుగలిగించుటకై మృదువుగా నుండునదిగా కట్టించిన బంగారపుమెట్లవరుసబలె వళిత్రయంబును, ఆ మెట్లవరుసపై పాదములకు ధూళ్యాదిక మంటకయుండు మృదువుగాను ఉండుటకై దారిగా పఱపించినట్టి నల్లమొహ్మలుపట్టు రేకుబలె ఆ తరుణీమణి నూఁగారును ఒప్పుచున్నవి. నేపథ్యము=అలంకారము.

(పంచచామరము.)

మృషావలగ్నజల్గుపైఁట మించుసన్నమం చగున్;
ఝషాక్షిదట్ట మన్న సంజజాజులోని రే కగున్.
తృషాకృగోష్ఠిభూషణాళి రిక్కలున్ మెఱుంగు గాన్;
నుషావతార మంచుఁ గాంత నూహ సేయుదున్ సఖా. ౬౩.

చిత్ర.—ఆహాహా! ఉషావతార మనుకొన్నాఁడు! ఉషయే యని యెఱుంగఁడు!

అని.—అట్టియాజగన్మోహిని

ఆ. అట్లుగానె పుట్టినట్లుగా నగపడు;
నోలి నెదిగె ననుట యొప్ప రాదు;
మార్పువొందురీతి మదిలోనఁ దోఁపదు;
అసురమాయొ కొమ్మ యమరమాయొ! ౬౪.

చిత్ర.—ఉభయమాయ సుమా.

అని.—అట్టియాముద్దుగుమ్మ నన్నుఁ దేర్చినమహాత్మ్యము నాటకములో నెట్టిదో చెప్పవలయునా?

విదూ.—[ఆత్మగతము] వయస్యునిదుఃఖ మేమో వాస్తవంగా మేర మీఱంచగా వుంది. అయ్యో పాపము! అట్టికన్య వుండునా? కలలు నిజంగా ఫలించునా! [ప్రకాశము] వయస్యా, వగవకు. నీకు మేలు కలుగుతుంది. వయస్యా, నీవన్నవలచేత ఆమెను నేను తర్వాత యేలాగ ఆనవాలు పట్టగలను?

అని.—ఇదిగో ఈశిల్పముచే నెఱుంగుము.

---

౬౩ ప.—మిథ్యామధ్య (అనఁగా నడుము లేనిది) అయిన యాచెలువయొక్క సన్నని పయ్యెద ప్రకాశమాన మయిన సన్ననిమంచుగా నగపడుచున్నది. (తెల్లనిది), ఆమీననయనయొక్క పావడ యన్ననో సంధ్యారాగములోనుండి కత్తిరించిన రేకుగా నున్నది (జాభరావన్నెది), ఆసగొల్పునట్టి కెమ్మోవిగలదైన యాతరుణియొక్క నగలవరుస నక్షత్రములు మెఱుపుఁదీఁగలుంగా నున్నవి. కావున ఆకాంత రాత్రియొక్క యవతార మని నేను తలంచుచున్నాను.

౬౪ ప.—ఓలిన్ = క్రమముగా. అసురమాయొ = అసురలక్ష్మియొ. అమరమాయొ = దేవలక్ష్మియొ.

[అని చిత్రఫలకము నిచ్చును. విదూష
కుఁడు చూచి ఆశ్చర్యపడును.

చిత్ర.—[నిర్వర్ణించి] ఆహాహా! నాప్రియసఖియే కన్నులయెదుట నగపడు చున్నది! ఏమి యీశిల్పనైపుణి! ఏమి నాచెలిభాగ్యము!

ఆ. మణియుఁ దేజు, జందమామయు వెన్నెల,
వేగుతటియు వెల్గు, విరియు వల్పు,
నెల్లొ యట్టు లెసయు నీయిర్వురం గూర్చి
బ్రహ్మ వేదజడతఁ బాసె నిపుడు. ౬౫.

విదూ.—[నిశ్వసించి, ఆత్మగతము] యిటువంటి, సృష్టి వుంటుందా? [ప్రకాశము] వయస్యా, నాచపలబుద్ధిని మన్నించుమా. మరి యీమెను యథావిధిగా పెళ్లి చేసుకోరాదా?

అని.—ఎవ్వతెయో తెలియదు, మిత్త్రమా!

విదూ.—అయ్యో! నిజంగా నీవు అపస్నుడవె వయస్యా!

చిత్ర.—ఇరువురయవస్థయు తూఁచినట్లు సమానముగా నున్నది!

అని.—వయస్యా,

మ. ముదితారత్నముమోము గాంచునపు డామోమే గనం జొచ్చితిన్;
మదిరాక్షిద్యుతిఁ జూడఁజొచ్చిన నదే మాద్యద్దశన్ జూచితిన్;
సుదతిన్ బేరడిగన్ గులంబుఁ దెలియన్ సున్నయ్యె నాతెల్వి; హా!
యిదిగో బం డిదిగో హుళిక్కి యని నన్నేఁచె న్విధాత్రుం డయో.

[దక్షిణనేత్రస్పందము సూచించి] వయస్యా, నాకుడిమూరు వదరుచున్నది.

విదూ.—నీ కిప్పుడే మళ్లీ ఆజగన్మోహినిపొందు కలుగుతుంది. త్వరగా యింటికి వెళ్లి నిద్రపోయి కల గను.

---

౬౫ ప.—తేజు=కాంతి. వేగుతటి=తెల్లవాఱువేళ. విరి = పువ్వు. వల్పు= పరిమళము. ఎసయు = సరిపోవునట్టి. వేదజడతన్ = వేదాభ్యాసజడుఁ డనునపకీర్తిని.

౬౬ ప.—మదిరాక్షిద్యుతిన్= మాదకములైన కన్నులకాంతిని. మాద్యద్దశన్= మత్తెక్కుచున్నవాఁడనై. సుదతిన్=ఆయువతిని. విధాత్రుండు = బ్రహ్మ.

అని.—అంత పుణ్యమా ? అయినను బ్రాహ్మణవచనమును పరిగ్రహించితిని.
[అని చిత్రఫలకమును వక్షమం దుంచుకొని కన్నులారం గాంచి, యున్మాదంబున]

(దక్షిణాంత్రిక.)

నవనీత సనాభి మూర్తి వై
పవిధారా పరిభావి గా మదిన్
నవరించితి చామ యేలొకో
వివరంబున్ వినిపింపుమా దయన్. ౬౭.

విదూ.—ఏమి యిది వయస్యా, వృత్తచిత్తరువేగదా, దీని కందు కింతియనివి?

అని.—అయ్యో ! చిత్తరువేనా ! హా ప్రాణేశ్వరీ ! [అని మూర్ఛిల్లును.

విదూ.—వయస్యా, వయస్యా, హాహా ! ఏమిచెయ్యవొచ్చును ! అయ్యోచిత్తరువని నే నెందు కన్నాను ! పాపాత్ముడను మృత్యువులాగ నే నెందుకొచ్చాను! [ఆలోచించి] కానీ యీవాకలోనుంచి తామరలు నీళ్లు తెచ్చి తేస్తా.

[అని పరుగునం బోయి తామరలు
కోయుట నభినయించును.

చిత్ర.—ఇదే సమయము. [అని యనిరుద్ధుని ఆకాశవీథికిం గొనిపోవును.

విదూ.—[శీతలోపచారోపకరణములు తెచ్చి] వయస్యా, వయస్యా, [అని కడుంగడు వెదకి] యెక్కడా లేడు. [క్రింద చూచి] యీచిత్తరువుపలక యిక్కడ్నే వుంది. [అని ఫలకముం బుచ్చుకొని] వయస్యు డేమయినా నేను వేళాకోళంగా అన్న మాటప్రకారం నిద్రపోవడానికి యింటికి వెళ్లా డేమో ! అక్కడికే వెళ్లి విచారిస్తా. అక్కడ లేకపోతే యీచిత్రపుపలకని శ్రీకృష్ణులవారికి వొప్పగించి యీవృత్తాంతం వారికి విన్నపంచేస్తా. [అని పరుగున నిష్క్రమించును.

చిత్ర.—ఈఫలకముచేత ఉషాస్వరూపము శ్రీకృష్ణాదులకు తెలియనగునుగాక, నాతిరస్కరిణిచే నితండును విదూషకునికిం గానరాడయ్యె. నాసమ్మోహినీవిద్యచే నీయన ఉషచేయి తగులువఱకు ఇట్లు మూర్ఛామగ్నుండుగానే యుండును. మహావిద్యా, మందాకినీప్రాసాదమునకుం గొనిపొమ్ము. [అని ఆకాశగమన మభినయించి] ఆహా విద్యాప్రభావము !

చ. ఇటియుంగ నుద్ద గించినవహిన్ బురణించెడి రక్కమొత్తముల్,
కటిజలదాళిలో మెఱపు గ్రాలుగతిన్ దివి నేం జెలంగెదన్,

౬౭ ప.—చామ=ఓ యింతి.

బిఱబిఱ వర్షగోత్రపృథివీధరవర్గముతోడ ధాత్రియున్
వఱలు దవిష్ఠమై తఱిమెనం గవబొంగరమున్గులై వడిన్. ౬౮.

ఎట్టి దైవసంవిధాన మిది !

క. పువ్వువింటిసోఁకుబారికి
జవతప్పినచెలియ కిట్టిసంజీవమణిన్
దివిఁ గేలఁ దెచ్చితే సఖు
లెవ రేనియు నెంచునేని యెన్నండేనిన్. ౬౯.

ఈమణిని త్వరగా ఉపశ నిచ్చి కృతార్థ నయ్యెద.

[అని నిష్క్రమించును.

తృతీయాంకము ముగిసినది.

---

౬౮ ప.—నక్షత్రసంఘములు ఒక తిన్నని గీఱప్రక్క మఱియొక తిన్నని గీఱగా సుద్దతో గీఁచినట్లుగా తెల్లని తిన్న గీఱలుగా కనఁబడుచున్నవి. నల్లని మబ్బులో ఈమూల నుండి ఆమూలకు మెఱుపుఁదీఁగ మెఱసినట్లు నల్లని యాకాశములో నేను మహావేగమునం బోవుచున్నాను. భూగోళము నాకు అతిదూరమై రెండువైపులను ములికి వేయఁదగిన జంటబొంగరము తిరిగినట్లు వర్ష పర్వతములతోను కులాచలములతోను గిఱ గిఱం దిరుగుచున్నది.—బొంగరములో త్రాడుచుట్టెడు నడుదలవలె భూగోళముమీఁద పర్వతము లున్నతావు మిట్టగాను లేనితావు లోఁతుగాను ఉన్నవని భా. కడమ పాటిని ఆలోచించుకొన వచ్చును.

౬౯ ప.—పువ్వువింటిసోఁకు బారికిన్=పూవిలుకాఁడనెడు పిశాచుని బాధకు. ఇట్టి సంజీవమణిన్=ఈయనిరుద్ధునివంటి జీవనప్రదుని. దివిన్=ఆకాశమార్గమున.

తురీయాంకము.

స్థలకము 1.—శోణపురి, బాణుని సభామంటపము.

కరేణుక ప్రవేశించును.

కరే.—[ఒకపండ్లపాణకను నిర్దేశించి] యీపళ్లపాణకలో గూరి వుండి నాముద్దులరాయణ్ణి, సభలో యేలాగ ఠీవిగా వుంటాడో చూస్తూ వుంటాను. నా రాయుడు కూర్చునేయీకుర్చీలో వాళ్లొచ్చేదాకా కూర్చుంటా. ఇదైతే నాకు సరిపోతుంది. నౌకర్లంతా నాపక్షమే. నామీద యెవ్వరూ కొండ్యాలు చెప్పరు. [అని పెద్దయాసనమునఁ గూర్చుండి దానిని ముద్దు పెట్టుకొని] ఆయన ముందొస్తే నేను లేవకుండా గర్వంగా వుంటా.

గంభీరవేది ప్రవేశించును.

గంభీ.—యీరోజు రెండిట్లో వొకటి సిద్ధాంతం అవుతుంది. యేలాగయినా యీపెళ్లి నాకు తప్పునా యీశ్వరా! [నిర్వర్ణించి] యేమిదీ! నాకుర్చీలో గడ్డిమేటి! [వెండియు నిర్వర్ణించి] కాదు కాదు, కరేణుక! కరేణుకా.

కరే.—[గర్వముగా] అక్కడ కూర్చో.

గంభీ.—మనకు ఒకరొకరికీ సరిపడే ఆసనం యిదొకటే.

కరే.—నువ్వు ముందరొచ్చావేమీ?

గంభీ.—నువ్వు ముందరొస్తావనే?

కరే.—ఏపెళ్లి తప్పాలని మొక్కులు మొక్కుతున్నావు?

గంభీ.—వుషకీ నాకూ.

కరే.—నీకూ నాకూ గాదు గదా.

గంభీ.—కాదు.

కరే.—అయితే ఆతలుపేశొచ్చి నన్ను కౌగిలించికొని నాకు ముద్దియ్యి.

గంభీ.—[పోయి తలుపువేయుట నభినయించి వచ్చి] రా మరి.

[అని యిరువురును స్థౌల్యంబుచేత చేతులు కడుపు చుట్టు రానందున ఒండొరులం గౌఁగిలింపలేక మాని, ముద్దిడుకొనంబూని కడుపు లడ్డపడుట చేత సాధ్యపడక ఎంతయు యత్నించి భగ్న మనోరథు లగుదురు.

కరే.—యిది మనవల్ల గాకపోతే పోనీ. యిద్దరం చెట్టాపట్టాలు పట్టుకొని నాట్యమాడేదాం రా. [ఇద్దఱు ఆడుచు పాడుదురు.

(గేయము)

ఆకలైతే వెళ్లి ఆడాడ తారాడి [మాను...
మానుసులను మింగి మాయం చేతాం, మాయం...మాయం...
మూడియేనుగడ్డాల్ల సొక్కా తొడుక్కొని
మంచు కొండకి వెళ్లి మళ్లీవొత్తాం, మళ్లీ...మళ్లీ...మంచు...
నే మొగ వేసాము నీవాడ వేసాము
ఆహిరి విటకారా లారంబిస్తాం, ఆరం...ఆరం...ఆహిరి...
కల్లు సంద్రాన్కెళ్లి కల్లంతా తాగేశి
ఆరే సంద్రా లని అరిచి వొత్తాం, అరిచి...అరిచి...ఆరే...
మనలోనే యేమైనా మరికిత మొత్తేరు
నావేటు లన్నిట్నీ నీవేతిను, నీవే...నీవే...నావేటు...

[నేపథ్యమున మహాతూర్యధ్వనులు.]

గంభీ.—[శ్రవణ మభినయించి] అదె! ప్రభువు వస్తున్నాడు. నువ్వు పో.

కరే.—పోతాను. [అని పొణకలో చేరును.

గంభీ.—దీనియిల్లు బంగారం గానూ, యిదేమో యీవేళ కొంప ముంచేలా గుంది. [అని పోయి తలుపు తీయుట నభినయించును.

గానాహ్లాదన రాష్ట్ర కుంభాండులు ప్రవేశించి
యథోచిత ముపవిష్టు లగుదురు.
యథావిభవము పరివారంబును ప్రవేశించును.

గంభీ.—మామగారికి నమస్కారము. [అని బాణునికి ప్రణమిల్లును.

బాణు.—కల్యాణము. వత్సా, నీశ్రద్ధకు సంతోషము. కూర్చుండు. ప్రేయసీ, నీయత్న మే మయినది? ఉష వివాహమున కంగీకరించినదా? ఇపుడు స్వస్థముగానే గదా యున్నది? వివాహము సేయక పెండ్లియాడువచ్చినపిల్లను ఇంట నుంచుకొని యుండుట యవమానము గదా. పెండ్లిచేత దానికిని మనకును ఎడఁబాపు గలుగకుండ ఈ గంభీరుని కిచ్చి వీనిని ఇల్లంట్రట ముంచుకొన నిశ్చయించితిని గదా. ఇంతకన్న దాని కేమి గావలయును! అంగీకరించిన సంతోషవార్త చెప్పుము ప్రేయసీ.

రాణి.—ప్రాణేశ్వరా, ఏమి సేయుదును! ఎంత బోధించినను, ఎంత బతిమాలినను, ససేమిరా యనుచున్నది. నిర్బంధించిన అది ప్రాణము విడుచును, నిశ్చయము.

బాణు.—[కోపావేశముతో] ఆ! ఆ!

గంభీ.—[ఆత్మగతము] ఈలాగైనా నాకు తప్పునుగాక! [ప్రకాశము] త్రిజగతీనాయకా, ఏల నిర్బంధము? ఉష సుఖముండుఁగాక.

(మదనము)

దూరాన నేనియును గందును గన్నులారఁగ
నీరేరుహానన యెదఁగ నెన రూనదేనిఁగ;
ధారాధరాళిఁ గని సంతస మొందదోకో
నీరియ్యకే యుటిమినఁగ శితికంఠ మూర్తిఁగ. ౭౦.

బాణు.—[క్రోధావేశముతో] అంగీకరింపదేని యుఁక నుండదు.

(వనమయూరము)

కానను దనూజ యని, కాఁటియల నైతుఁగ,
మాన నిఁక బాసటయు మాధవుఁడె గాసీ;
ఈ నిసుఁగు నాయెదకు నీతి యిడ సాగెఁగ;
ఏనికకుఁ దొండమున నింగిలము సొచ్చెఁగ. ౭౧.

ముల్లోకముల జేతను పిల్ల సరకుగొనదఁట! మంత్రీ, కంచుకిని రప్పించి ఉషను తెప్పింపుము.

కుంభా.—ఎవరరోయి, అక్కడ? [అని యగ్గోక్తిలోనే పరికించి] దేవా, కంచుకియే వచ్చుచున్నాఁడు. [బాణుఁడు గ్రుడ్లుఱుముచు మీసలు వడివేయును.

---

౭౦ ప.—నీరేరుహానన = కమలముఖి. నెనరు = కరుణ. ధారాధర ఆళిఁగ = మేఘపంక్తిని. శితికంఠము = నెమలి.

౭౧ ప.—తనూజ = కూఁతురు. కాఁటియలఁగ = బాధలయందు. బాసట = సహాయుఁడు. నిసుఁగు = శిశువు (ఉష). ఎదకుఁగ = హృదయమునకు. ఈతి = ఈతిబాధవంటి బాధను. ఇంగిలము = ఒక తెగ చేప, అది సన్నగా జెట్టివలె నుండును, అది కుట్టినయెడల తేలు కుట్టినట్లు విష మెక్కును.

శలభంబు = మిడుత.

కంచుకి.—[ప్రవేశించి యాత్మగతము] అయ్యో! నేఁటికాలమునకు ఎట్టి పని నాకు సంభవించినది! ఇతరులది తప్పు నాతలకు ముప్పు! నాగతి యీగడియలో నేమి కానున్నదో! నాగతి యేమైన నేమి, ఆ మంగళవిగ్రహము ఉషకా యిట్టికీడు కలుగుట! అయ్యో! ఇందులకా నే నింతకాలము బ్రదికితిని! హా! దైవమా! హా! దైవమా! వీఁడుగో ప్రభువు. ఎట్లు వాకొందును! హా! ప్రళయకాలరుద్రుఁడుగాఁ నగపడుచున్నాఁడు. దావాగ్నిలో శలభంబువోలె పోయిపడెద. ఈతనికోపము నాలో చల్లారి ఉషకు అపాయము తప్పును గాత. [సమీపించి ప్రకాశము] జయము జయము జగదీశ్వరునికి! [స్వగతము] ఆచారోక్తి పలికితిని. నోట తడి లేదు. మాట రాదు. [వడవడ వణఁకుచు] జగదీశ్వరా,

బాణు.—ఏ మోయి నీ తత్తరబాటు? నీముఖము చూడఁగా ఏమో చావువార్త తెచ్చినవానివలె నున్నావు? నిర్భాగ్యుఁడా!

కంచు.—మేము జాగ్రత్తగానే యుంటిమి! ఆమహేశ్వరునిపాదములాన! ఏలినవారిపాదములాన; అయినను, మఱి, [అని గుటకలు మ్రింగును.

బాణు.—పాపిష్ఠుఁడా, అయినను ఏమిరా? ఏమైనను? [అని కత్తి దూయును.

కంచు.—అమ్మాయి ఉష గర్భిణిగా నున్నది! పురుషుఁ డంతఃపురములోనున్నట్లు తెలియుచున్నది!

బాణు.—ఏమి! ఏమిరా! ఉష గర్భిణి! పురుషుఁ డంతఃపురములో! ద్రోహీ, ఇదా నీమాట! ద్రోహీ, నీవు కూర్చితివఁటరా?

[అని కత్తితో పొడువ నుంకించును. అహ్లాదనుఁడు కత్తిని పట్టుకొని తప్పించును. కంచుకి కృతాంజలియై వినయనమ్రుఁడునై యుండును.

గంభీ.—[ఆత్మగతము] ఇందుచేతనే పెళ్ళి వొల్లనన్నది! అహాహా!

బాణు.—ఓహోహోహో! నాయింటనా విటకోలాహలము! ఓరీ ద్రోహులారా! [అని భద్రాసనము డిగ్గనుఱుకును. అందఱు లేతురు.

బాణు.— (స్రగ్ధర)

ఘూర్ణీపాళీకరింతున్ ధుతి హతిఁ బుడమిన్ ధూర్జటిప్రీతి గాఁగన్,
శైలవ్యూహంబులన్ ఆజడిగ దెసదెసన్ జల్లెదన్ వేసవేల్గన్,

---

౭౨ ప.—ఈభూలోకమును ఇటునటు ఆడించుటచేతను కొట్టుటచేతను నుగ్గునూచము చేసి శివునికి ప్రీతి గలిగించెద.—(ఆయన సంహారము చేయువాఁడు, ఆపని నేనే చేసినచో ఆయన విశ్రాంతి పొందినవాఁడై ఆసేవకు నన్ను మెచ్చుకొను నని భా.) శైల

సాలోలద్భ్రూఘరుపుల్ రాట్నము గొలిపి యజాండవ్రజంబులు నెమల్తున్,
వే లంఘనంగతిన్ నిర్విధి యహరిగ నీవిశ్వముల్ జూడ్గానర్తున్. ౨౨.

ఇదె యిపుడె దానియంతఃపురము సొచ్చి—

[అని పటపట పళ్లుకొఱుకుచు కోపావేశ మాను మండును.

రాణి.—అయ్యో నాపట్టీ!

అహ్లా.—అయ్యో నాసోదరీ మంగళమూర్తి!

గంభీ.—[ఆత్మగతము] నాతంటా తీరింది. యీగండరగోళంలో నాయదృష్టం మంచిది!

బాణు.—దానిచెలువునిం బట్టి మెడపట్టి యీతీరున నులిమెదను.

[అని గంభీరవేదిని మెడ నులుమును.

గంభీ.—కో [అని యేడ్చి] అయ్యో! అయ్యో! అమ్మ కొక్కుల్లి! అమ్మ కొక్కుల్లి!

బాణు.—దౌర్భాగ్యదూషితుఁడా, నీయవలక్షణముచేత నిట్లు సంభవించినది! పొడుముండకొడుకా!

[అనికొట్టును. గంభీరవేది క్రింద పడి దొరలి తప్పించుకొని పోయి పరిజనము వెనుక నణఁగును. కరేణుక పాణకనుండి దొరలి పెద్దద్వారమునం బాఱిపోవును.

బాణు.—

క. వానిని గ్రద్దల కేసెద,
దాని మహాంభోధిక్రిందితలమున దాఁతున్,
వే నాశోదరము సారం
గానఁ దద్గేహమునకుఁ, గట్టుదు వానిన్. ౨3.

——(*)——

వ్యూహంబులన్ = కొండల సమూహములను. బాజడి=శిలావర్షము. లోలత్=చలించుచున్న. అజాండవ్రజంబులన్ = బ్రహ్మాండ సమూహములను. లంఘనంగతిన్=దాఁటుటయందలి నేర్పుతో. నిర్విధి=బ్రహ్మలేనిదిగాను. అహరి = విష్ణువు లేనిది గాను. విశ్వమున్=లోకమును.

౨3 ప.—అంభోధి=సముద్రము. తద్గేహమునకున్=దానియింటికి.

స్థలకము II.—మందాకినీ ప్రాసాదము.

ఉషానిరుద్ధులు సంగీతగోష్ఠిగా ప్రవేశింతురు.

[ఆహ్లాదనాదులు స్తంభములందు లీనులై యుందురు.
బాణుఁడు నేలతలుపును ఎత్తి అచ్చట తలచూపును.

ఉష.—ఆర్యపుత్రా, ప్రేయసిని కాంతుఁడెట్లు చూచుకొనవలయునో దానిని నీదివ్యగానమున బాడుము.

బాణు.—[ఆత్మగతము, కోపముతో] 'ఆర్యపుత్రా!' 'ఆర్యపుత్రా!' [ఇంచుక శాంతితో] అయినను వీఁడేవఁడో మహాపురుషుఁడే.

రాణి.—[నిర్వర్ణించి] ఆహా! ఇట్టియల్లుఁడు దొరకుట మహాభాగ్యము గాదా!

ఆహ్లా.—ఏమి నాచెల్లెలిపుణ్యము! ఏమి మాపుణ్యము!

అని.—ప్రేయసీ, కాంతంగూర్చి కాంతుఁ డిట్లు నడచుకొనవలయును.

(మధురాక్కర.)

ప్రియసఖివిబోలె, శిష్యఁగా, గృహదీపకళికఁగాను,
దయ దొలంక వివిధ భోగ దాత్రి కల్పలతఁగాను,
అయము గా నవనవరక్తి నర్ధాంగలక్ష్మి నెప్డుఁ
బ్రియుఁ డఖిలజన్మసతిఁ గన్న, వేఱింద్రభోగ మేలా! ౨౮.

ఉష.—మహాప్రసాదము.

అని.—సతీ, ప్రియునియెడల ప్రేయసి యెటుండవలయునో నీముద్దువాక్కుల నావీనులకు విందొనర్పుము.

ఉష.—ఆర్యపుత్రా, నా నమ్రబాయిపల్కులను మన్నింపవలయు.

(మధ్యాక్కర.)

కాంతుని దనమేటిదేవుఁగా గురుంగా దొరంగాఁగ
సంతసంబెమొగానఁ గోరు సంతానపాదపంబుగను
స్వాంతముఁ జేతలుం దాను నతనికై తనకుఁగాఁ గాక
కాంత రెండిండ్లకుం గీర్తి కలుగునోజను గొల్వవలయు. ౨౯.

---

౨౮ ప.—దాత్రి=ఇచ్చునట్టి. అయము = శుభము. అర్ధాంగలక్ష్మిఁ—భార్య పురుషుని దేహార్ధ మని శాస్త్రము.

౨౯ ప.—సంతానపాదపంబు=కల్ప వృక్షము - సకలము నిచ్చువాఁడు అనుట. స్వాంతము=మనస్సు. ఓజన్=విధమున

అని.—ఆహాహా! ప్రియా, నీమృదువాణి వినవినం దృష్ణ హెచ్చుచున్నది!

రాణి.—[ఆత్మగతము] వానిఁ గీర్తి తెచ్చితివి నాయనా.

బాణు.—[పైకి, దుమికి ఆత్మగతము] వీనిం జూడ నా మొదటికోపము మొక్కపోయినది. అయినను అనాసురవృత్తమును నేనొల్లను. [ప్రకాశము] ఓరీ, పట్టుఁడు వీనిని. [బాణపరివారము అనిరుద్ధుని చుట్టుకొనును.

బాణు.—ఎవఁడవురా నీవు?

అని.—[లేచి] నీయల్లుఁడను మామా. [అని కత్తి దూయును.

బాణు.—ఛీ! దొంగా! అల్లుఁడవా మల్లుఁడవా!

[అని అనిరుద్ధుని కత్తితో వేయఁబోవును.

ఆహ్లా.—[ఆకత్తి పట్టుకొని] నాయనా, ఇట్టియల్లుఁడు నీకు సులభుఁడా? మహాపురుషుని సత్కరింపుము. [అని యడ్డపడును.

రాణి.—ఆర్యపుత్రా, ఉషను రక్షింపుము.

బాణు.—[రాణిని] ఛీ! దుర్జాతా! [అని, కుమారుని గోడకు విసరి] రారా దొంగా. [అని అనిరుద్ధుని చీరును.

కుంభా.—[ఆత్మగతము] హా! ఈమాటు నారాయణుఁడు ఈదివ్యమంగళరూపమున నసురనాశార్థ మవతరించినాఁడు. కాన, జగడాన చావు, రాజాజ్ఞ.

[అని అనిరుద్ధుని చుట్టవేసికొనును.
గంభీర వేదియు నట్లు చేయును.

ఉష.—ఆర్యపుత్రా, నిన్నుఁ గాచుకొమ్ము, మానాయనం గావుము.

అని.—ప్రేయసీ, భయపడకు.

[అని యాయుధము పాఱవైచి, కుంభాండుని
త్రోసి, గంభీరవేదిని కడుపుపైఁ దన్నును.
ఇరువురును మూలకొకఁడు ఒఱగుదురు.

కుంభా.—[కడుపు పట్టుకొని నొప్పి సూచించుచు, ఆత్మగతము]

క. నీలోత్పలకోమల మీా
బాలునిమే నేదొ యొక్క బ్రహ్మాస్త్రమురా!

గంభీ.—[కడుపు పట్టుకొని యేడ్చుచు]

---

౨౬ ప.—ఈబాలుని దేహము నల్లగలువవలె మృదు వయినను వీని దెబ్బమాత్రము బ్రహ్మాస్త్రమువలె అప్రతిహతముగా తగులుచున్నది. పెద్దనల్లకొండను చిన్నవజ్రాయు

విజ్ఞాపనము.

ప్రౌఢజనైకవేద్యరసం బగు ప్రతాపరుద్రీయనాటకము వలెం గాక కోమలమతిసుగమం బగు దృశ్యప్రబంధం బొకటి అర్ధయామ మాత్ర ప్రయోజనీయము నిర్మించి యిమ్మని, నన్ను, విక్రమసింహపుర్యాంధ్రభాషాభిమానిసమాజమువారును మదరాసు విద్వన్మనోరంజనీసమాజమువారును కోరంగా, వారి ప్రణయము నుపేక్షింపంజాలక, నాకుం బ్రతిభయు శక్తియు వేనికి ననుగుణంబుగా, ఈ చిన్నిరూపకమును రచియించినాండను. గుణదోషనిర్ణయమునకు విశాలహృదయులగు విద్వాంసులు ప్రమాణము.

వేదము - వేంకటరాయశాస్త్రి.

తా. 1, మే, 1901.

శ్రీ

ఈ నాటకమును

వీణాగానకళానారదులును

సాంగవేదములం దధీతులును సర్వదర్శనములందు నదీష్ణులును

సంస్కృత ప్రాకృ తాంధ్ర ద్రావిడ కర్ణాట మహారాష్ట్రాంగ్లేయ గ్రీక లాటి

నాద్యష్టాదశ భాషా లక్ష్యలక్షణాభిజ్ఞ సార్వభౌములును,

ద్రావిడభాషా ఫైలాలజీ దర్శన ప్రథమ ప్రవర్తకులును,

మదరాస్ ప్రెసిడెన్సీకాలేజి ఫైలాలజి ప్రాక్తన భాషా మహోపాధ్యాయులును,

బోధిసత్త్వకల్పులును

అగు

నస్మన్మిత్రరత్నంబు

తాతవల్లి మిరాదార్

శ్రీయుత శేషగిరిశాస్త్రులు ఎమ్. ఏ. గారి

కీర్తిమూర్తికి

సమర్పించినాఁడను.

వే. వేం.

నీలాద్రి నల్ప మూదం
భోళికరణి వీనితన్ను గ్రుచ్చిలె నన్నుఁగా ! ౭౬.

జన్మజన్మమునను నాకు ఉష అక్కఱలేదురా బాబూ !

[బాణుఁడు నాగపాశముతో అనిరుద్ధునిఁ గట్టివేయును. అనిరుద్ధుఁడు నిశ్చేష్టుఁడై పడును.

గంభీ.—ఏమి మహాప్రభువుమహిమ !

కుంభా.—మేఘనాదునిబ్రహ్మాస్త్రమునను ఆంజనేయులువలె ఇతఁడేమో కారణవిశేషముచే ఈసర్పాస్త్రమునకుఁ గట్టుపడినాఁడు. కావున మనలను నొంపవచ్చువాఁడు మఱియొకఁడు కలఁడు.

బాణు.—[కుంభాండుని, గంభీరుని లేపి] ఓరి నిర్భాగ్యులారా, వీనిం జెఱకుం గొనిపొండు. వీనికి చండికాద్వీపములో అంధకారప్రాసాదము కారాగృహము. గంభీరా, ప్రకృతము నీవు కావలి.

గంభీ.—[నొప్పికి డొక్కపట్టుకొని] మహాప్రసాదము.

బాణు.—మంత్రీ, ఈపిల్లకు భ్రాంతిద్వీపమున నక్షత్రప్రాసాదము కారాగృహము. [అని నిష్క్రమించును.

[కుంభాండగంభీరాదులు అనిరుద్ధుంగొని నిష్క్రమింతురు.

ఉష.—హా ! ఆర్యపుత్రా ! [అని మూర్ఛిల్లును.

రాణి.—అయ్యో, నాపట్టీ ఆశ్వసిల్లుము, ఆశ్వసిల్లుము. [ఉష ఆశ్వసిల్లును.

రాణి.—రా అమ్మా, బయలిగాలి ప్రాణ మిచ్చును.

[అని ఉషం దోడ్కొని నిష్క్రమించును.

ఆప్ల.—అహా ! ఏమి యాశ్చర్యము !

ఉ. నా యనుజాత యేమి ! కుహనావిధి మ మ్మిటు కన్నుఁగప్పి తా
నీ యసహాయశూరుని రతీశసమానునిఁ గూడు టేమి ! య్యే
మో యిది దేవకైతవముఁ బోలెడు; మా కిట లగ్గొ యెగ్గొ ! హా!
నాయన చండదర్పపరిణద్ధ రణోద్ధతుఁ డేమి సేయుఁడుఁగా ! ౭౭.

ధము కూల్చినట్లు చిన్నవాఁడయిన వీని తన్ను నన్ను నొంగిలించినది (నాశముచేసినది).

కారాగృహము=చెఱసాల.

౭౭ ప.—అనుజాత=చెల్లెలు. కుహనావిధిఁగా = కపటోపాయముచేత. రతీశ=మన్మథ. దేవకైతవము = దేవతల మాయ. లగ్గొ=మేలో. ఎగ్గొ = కీడో. చండ... తుఁడు = తీవ్ర గర్వముతో కూడుకొన్న యుద్ధమునందు విజృంభించువాఁడు.

క. నళినియు నభోమణియు న
ర్గళి నెండారఁ గూడిమాడి మెయిమెయి నుండన్
ఫెళఫెళ నుఱుముచు మెఱుముచుఁ
బ్రళయఘనాఘనుఁడు వచ్చి ప్రళయం బొసఁగెన్. ౭౮.

నేను పోయి శివదర్శనము చేసికొని మంగళావహానము వేఁడుకొనియెదను.

[అని నిష్క్రమించును.

తురీయాంకము ముగిసినది.

---

౭౮ ప.—నళిని=తామరతీఁగ. నభోమణి=సూర్యుఁడు. కూడిమాడి=కలసిమెలసి. మెయిమెయిన్=అనుపద్రవముగా. ఘనాఘనుఁడు=వర్షించుచున్న మేఘుఁడు. కూడి మాడి = కలసిమెలసి.—నిరుపద్రవమున నున్న యుషానిరుద్ధులకు బాణుఁడు చెఱుపు చేసె నని పద్య భా.

పంచమాంకము.

స్థలకము I.—భ్రాంతిద్వీపము నక్షత్రప్రాసాదము.

ఉష ప్రవేశించును.

ఉష.—ఎవ్వరును దృష్టిపథమున లేరు. అందఱును కనుమొఱంగి వచ్చితిని. [క్రిందికి తొంగిచూచి] క్రిందిభూమి యగపడుటయే లేదు. చిత్రలేఖకుంగూడ అక్కఱ లేనియీదుఃఖజన్మమును ఇక్కడినుండి పడి సమాప్తి నొందించెద.

క. గౌరీ! నీ కిదె నాకడ
సారిప్రణామంబు, వర మొసంగుము తల్లీ,
వారక ప్రతిజని నా కతఁ
డే రమణుఁడు గాఁగ చిత్రయే సఖి గాఁగన్. ౭౯.

[అని దుముకును.

చిత్రలేఖ ఆకాశయానమునఁ బ్రవేశించును.

చిత్ర.—

క. చూడవు పతిఁ, జూడవు సఖిఁ,
జూడవు గర్భస్థ మైనసుందరమూర్తిన్;
మోడిగఁ బ్రాణసఖీ, యీ
పాడువిధిమతంబె సిద్ధపఱిచెద వేమే! ౮౦.

[అనుచు మధ్యనిలువులో పట్టుకొని మేడమీఁదికి తెచ్చియుంచి సేదదేర్చుచు] ఆశ్వసిల్లుము సఖీ, ఆశ్వసిల్లుము.

ఉష.—[కన్ను దెఱచి, ఆత్మగతము] నే నెచట నున్నాను. ఉషను గదా. మందభాగ్యను గదా. మృతికై గదా పడితిని. ఇ దేమి జన్మాంతరమా? ఇది యే

---

౭౯ ప.—వారక=తప్పక. ప్రతి జనిన్=ఎల్ల జన్మములందును.

౮౦ ప.—మోడిగన్=పంతముగా. విధి=నియతియొక్క.

ఆశ్వసిల్లుము=ఊఱడిల్లుము. హర్మ్యశిరఃపృష్ఠము=మేడపై తలము.

లోకము? [చిత్రరేఖం జూచి] ఈదేవత యెవరు? చిత్రరేఖగా నున్నది! [కలయం గని] అదే యీహార్మ్యపృష్ఠము. ఈమె నన్నుఁ గాచినది. [ప్రకాశము] చిత్రరేఖా,

చిత్ర.—ఉషా, ఏమి యిట్లు చేసితివి?

ఉష.—నన్నేల కాచితివి?

చిత్ర.—ఓసి గోలా,

క. పతి యేమి తప్పు చేసెన్?
సుతుఁ డీగర్భస్థుఁ డేమి సొం కొనరించెన్?
వెత నేమి నేను గుడిసితి?
మృతి నొక్కట మాకు ముగ్గుర కిపుటకుఁ జేసియా? ౮౧.

ఉష.—నే నేల బ్రదుకవలయును సఖీ?

చిత్ర.—ఏల యిట్లు పల్కెదవు?

ఉష.—సఖీ,

సీ. ఒడిలోన నేను లే కోలగం బుండని । తండ్రికి నేఁ బగదాన నైతి,
నన్నుఁ గైసేయించి కన్నదే దినమైన । తల్లికి నే విషవల్లి నైతి,
ప్రాణంపుఁబ్రాణంబు పగిది నన్నోమెడు । నన్న కేఁ దలవంపువ్యాధి నైతి,
నను గోరి తనప్రాణమునకుఁ దెగించిన । దయితుని కే బంధదాత్రి నైతి,
తే. ప్రాణనాథుని నేఁ గొల్చి బంది నైతి,
తప్పు లేక కుశీలపతాక నైతి,
డెప్పరము మాని సఖి నీవ చెప్పవమ్మ
మాన మేఁదినవెలఁదికిఁ బ్రాణ మేల? [అని యేడ్చును.

చిత్ర.—[కన్నీళ్లు తుడుచుచు] ఏడువకు చెలీ, ఏడువకు; సతీమతల్లికి నీ కేటి కొంత! నాజతనము నెఱవేఱియుండిన మీ కీయిడుమలు వచ్చియుండవు.

[ఉష యేడ్పు మాని నిట్టూర్పు పుచ్చును.

---

౮౧ ప.—ఓలగంబు ఉండని = కొలువు తీరని. కైసేయించి = అలంకరింపించి. వల్లిన్=తీఁగను. పగిదిన్=వలె. ఓమెడు=రక్షించెడు. దయితునికిన్=ప్రాణనాథునికి. బంధదాత్రిన్=చెఱ గలిగించినదానను. బందిన్=ఖయిదిని. కుశీలపతాకన్=చెడునడతకు జెండాను. ఏదిన=పోయిన.

అస్పృశ్యకరణి=ఒరుల కగపడకుండుటకు సాధనమైన విద్య.

చిత్ర.—[ఉషాహృదయముం దాఁకి] సఖీ, నీగుండియ లింకను అదరుచున్నవి. సమాశ్వసిల్లుము, సమాశ్వసిల్లుము.

ఉష.—ఈ మందభాగ్యకై నీపడిన క్లేశమును చెప్పుము. నీ సుచరిత్రము నా దౌర్భాగ్యము నడంచి సమాధి నొసంగును.

చిత్ర.—నాఁడు నీమీఁద మీనాయన యేమి యుద్యమించునో యెఱుంగఁగోరి తత్సభలో నదృశ్యకరణిమై నుంటిని. ప్రకృత మెఱింగితిని. వారు మాకడకు రాకమున్నే మిమ్మిరువురను ద్వారకం జేర్పఁ దలంపుగొని మీకడకు వెఱపువడిని వచ్చుచుంటిని.

ఉష.—మఱి యేల యట్లు కొనిపోవైతివి సఖీ?

చిత్ర.—దారిలో నారదులవారు వారించిరి.

ఉష.—హా! ఎంతటి పాపాత్మురాలను! ఆ లోకైకకుటుంబికి సయితము అనుకంపనీయనైతిని!

ఆ. దేవమౌని యహహా! దీనమందారుండు
జాలి వెట్ట నాకు జాలి లేక ;
సఖులలోకులకును నీరిచ్చు మేఘుండు
పిడుగు నైచు భాగ్యవియుతు మీఁద. ౮౩.

చెడ్డకాలమున మంచివారికింగూడ ద్వేషము కలుగును.

చిత్ర.—నీ శ్రేయోవిశేషమునకై వారట్లు చేసిరి.

ఉష.—నాకును శ్రేయమా?

చిత్ర.—నీకడుపులోని మహాపురుషుని శిశురూపలాలితుని నీప్రాణనాథునికి కానుక యిచ్చుభాగ్యము ఎవరిది?

ఉష.—అంతభాగ్యమా!

చిత్ర.—అంతకన్న వేయిమడుంగులు. మఱి యిట్టి దారుణారంభములు సేయ నని నాకు మాట యిమ్ము.

ఉష.—నీవు దివ్యప్రభావవు. నేఁడు నాప్రాణేశ్వరుని నాకు మాపుదువేని, మాట యిచ్చెద. మాపనిచో, నాబుద్ధి నాది గాదు.

---

౮౩ ప.—దీనమందారుండు = దీనులపాలిటి కల్పవృక్షము. జాలి = దుఃఖము. జాలి=కనికరము. వియుతున్=హీనుని.

గంతవ్య = పోవలసిన. ప్రాసాద పృష్ఠమునన్ = మేడపై తలమున. దీప్తి= కాంతి.

చిత్ర.—రాణమ్మా. నాఁ డతనిని నీకుం దెచ్చితిని. నేఁడు నిన్నతనికిఁ గొనిపోవచ్చితిని. [అని ఆకాశయానమున ఉషం గొనిపోవును.

స్థలకము II.—ఆకాశము.

ఉష.—సఖీ, ఈయాకాశగమనము నాకుఁ గడువింతగా నున్నది. సఖీ, నాతప్పులు మన్నింపుము. నిన్ను బ్రహ్మ నాకై చేసినాఁడు. ప్రాణసఖీ, నాప్రాణేశ్వరులు ఎట్లు ఆరగింతురో, ఎట్లు నిద్రింతురో, ఎల్లెట్లు కాలము పుత్తురో చెప్పఁగలవా?

చిత్ర.—తెలియదా?

ఆ. నిన్నుఁ బాసినట్టివన్నెకానికి నెట్లు
కన్నుఁగవకు నిదుర గల్గునమ్మ?
ఆరగింపు టెట్లు కల్గ-యభినయం బస్రుఁ జుమీ;
క్షణము యుగ మటంచుఁ గనఁగ లేరా? రాగ.

ఉష.—[నిశ్వసించి] ఎంతదారుణదిత్తను చెలీ!

స్థలకము III.—చండికాద్వీపము, అంధకారప్రాసాదపృష్ఠము.

చిత్ర.—గంతవ్యదేశమునకు వచ్చితిమి. ఆహా! ఏమిమంచిసమయము! చూడుము. ఇతఁడె నీప్రాణవల్లభుఁడు ప్రాసాదపృష్ఠమునం బరుండియున్నాఁడు.

ఉష.—ఔనౌను, దీప్తిచేత నేగాని ఆకృతిచేఁ దెలియరాకున్నాఁడు సఖీ.

చిత్ర.—నీకృత్య మెంతదారుణమో యితనిభాషితముల నెఱింగెదవులే. ఈతరుశిఖరమందు ఈదట్టంపుటాకుజీబాలో నిలిచి పరికింతము గమ్ము. [అట్లు చేయుదురు.

అనిరుద్ధుఁడు యథానిర్దిష్టుఁడు ప్రవేశించును.

అని.—[దిగ్గన లేచి కూర్చుండి ఊర్ధ్వము చూచి] ఆహా! నాకొక సాధనము దొరకినది!

ఆ. కప్పుమాలిమి కాఁడ, ఖండేందుతరి నెక్కి
వెల్గుఁదెడ్లు వయిచి విన్నువాఁక

రాగి ప.—చంద్రునిలోని నల్లనిభాగ మనెడి యోమాలిమీ, చంద్రరేఖ యనెడి పడవనెక్కి కిరణము లనెడి తెడ్లు వైచి ఆకాశ మనెడి యేటిలో వడివడిగా జరుగు

సురవణింతు పహాహా ! యుదిరి కే విచ్చెదఁ,
జెలియ యుండు రేవుఁ జేర్పు నన్ను. ౮౫.

హా ! లత్యక్రోట్టఁడు గదా నిశాచరుఁడు! ఓయి ద్విజరాజా,

ఆ. రెండు కరములందు రెండు చేతులు వట్టి
యుషను వీచి నాకు నొసఁగవయ్య ;
అట్లు సేయవేని యట్టె నన్నె యెత్తి
యుష కొసంగి సుకృత మొందవయ్య. ౮౬.

ఏమియుం జేయవా ? కాలకూటసహోదరుఁడవుగదా.

ఉష.—సన్నిహితను నన్నెఱుంగక యెంత తపించుచున్నాఁడే ఆర్యపుత్త్రుఁడు! చంద్రునిచేఁ జక్రవాకముల కగుగతి దైవముచేత మా కయినది? [ఉఱుము.

అని.—[ఊర్ధ్వ మరసి] ఓయి మేఘుఁడా, నీవుపకరించెద ననుచువా? అట్లని ?

ఆ. పకపకా యటంచుఁ బవి ద్రోఁగ భీరువు
లులికి తావుదప్పు టుర్వి నిజము ;
అట్టె యుషామి నీవు నసఘాత్మ యుఁరలింపు
ముషను నాదు పేరు టురమునకును. [ఉఱుము.

అని.—ఏమి ? ఉషను గుర్తెఱుఁగ నందువా ?

క. ఏయువిదమేని ద్రోలను
నీరుబల తటిన్మతల్లి నిగుఱు గవిసి యు

దున్నావు; ఆశ్చర్యముగా నున్నది ! నీకు బంగారము కేవుగా నిచ్చెదను ! నన్ను నీ పడవలో ఎక్కించుకొని నాప్రాణేశ్వరి యుండు రేవునకుం గొనిపొమ్ము.

నిశాచరుఁడు=చంద్రుఁడు — రాక్షసుఁడు క్రూరుఁడు ననియు భా.

౮౬ ప.— కరములందు=నీచేతులందు. వీచి=విసరి. సుకృతము=పుణ్యము.

సన్నిహితను=చెంతనున్నదానిని.

౮౭ ప.—పవి=ఇంద్రుని వజ్రాయుధము - పిడుగనుట. భీరువులు = పిఱికివారు—స్త్రీలు. ఉర్విక=భూమిలో. ఉరలింపుము=దొరలింపుము.

౮౮ ప.—ఏదే నొకచెట్టు దావాగ్నికి మండిపోయి నిగుఱు గప్పి నేలకుం గూలక అట్లే నిలిచియున్న నెట్లు కళాహీనముగా నుండునో, అట్లు నీభార్యయగు మెఱపుఁ

ట్లె యున్న దావహుతాశను
వో యనఁ జూపట్టు, నదియె యుష సుమ్ము సఖా. ౭౮.

ఉష.—చెలీ, ఆర్యపుత్త్రుని యీపరిదేవనమును నే నెట్లు సహింతును !

అని.—నీయువిదను డిందుపఱిచినందులకు నీవు అలిగాదవా ? అయ్యా జీమూతా, పతి యేమియుఁ జేయవేని,

ఆ. ధరణి నెల్లవారు దాత వందురు నిన్ను,
నొక్క కోర్కె నాకు నొసఁగవయ్య,
పుడమికెల్ల నమృతపూరంబు వర్షించి,
పిడుగు నొకటి నాకు విసరవయ్య. ౭౯.

ఉష.—అయ్యో చెలీ, ఈవీను లేఖ వినుచున్నవి ! [ఉలుకు.

చిత్ర.—ఉలుకు పెటపెటకు ఉలికిపడిన చిలుకగా పోయి యీముత్యాలహారమును నీమనోవల్లభుని కిచ్చి తత్క్షణమే రమ్ము ఇదె నిన్ను మార్చితిని.

[ఉష చిలుక యైనది. పెటపెట ఉలుకు. హారముతో చిలుక అనిరుద్ధునిమీఁద వ్రాలును.

అని.— ఆహా ! వారిదా, మహోపకారీ, ఇదె నీపిడుగును గ్రహించెద. జన్మజన్మమునకును కృతజ్ఞుఁడను. [అని చిలుకను సహారము నెదం గొని, సుఖస్పర్శమభినయించి, పరికించి] ఏమి యిది పిడుగు గాదు, సహారము శుకరాజము. ఆహా ! ఏమి దైవవంచన ! ఆహా ! ఇ దేమి వింత !

తే. పసుపుఁబట్టులువికజగ్గు పరిషవిల్లు
నరిదితాఁకుడుచేత మోహమున ముంచు
స్తనయుగముతోడిభామవక్షంబుఁ బోలి
చిత్తమున కెక్కె నీముద్దుఁజిల్క యక్క. ౮౦.

దీనితో హారమేమి ? ఇది యెవరిదో బుద్ధిమంతులది పంజరపుఁ జిలుక, తప్పించుకొని

దీఁగ నాప్రియతమ యగు నుష వ్రోల కాంతిహీనమై వెలవెలఁబోవుచుండును, ఆ గుర్తుంబట్టి ఉషను తెలిసికోవయ్యా ఓమిత్త్రుఁడా.

౮౦ ప.—అక్క=వక్షము.

బుద్ధిమంతులది=సిరిగలవారిది.

వచ్చి తరువాత సలవాటులేమి ఘటుమున కులికి యిటుం బడినది, దీనిం దేర్చెద. [అనియెత్తి యక్కున నిడికొని ముద్దుగొని యుపలాలించుచు] ఆహాహా !

ఉ. మాటలు నేర్పి శిష్యవలె, మాటికిఁ బండ్లిడి బిడ్డకైవడిన్,
మేటికుచాద్రులన్ నిలిపి మెచ్చుచు ముద్దిడి కాంతునింబలెన్,
గాటపుఁగూర్మిఁ జెల్లెలినిగాఁ జెలువల్ చెయివీడకున్ననున్,
రాలె యొసంగెనో చిలుకరా! శిరో! నీకును బంధనక్రియల్ ? ౯౧.

ఆహా ! ఇట్టి హారమునే మన్మాణిక్యమును ప్రియావక్షోరుహముల నే నలంకరణ మొంచితిని. [మెలుము.] ఈ మెలుమునం దెలిసినది, అదే యీహారము మేఘభవ మౌక్తికముల రచించినది, విద్యాధర చక్రవర్తి మాతాతకు కానుక యిడినది. [మెలుము.] ఇవి యేమి యీయక్షరములు. [చదువుట నభినయించి] 'ఉష' ! ఆహాహా !

[అని ఆనందజడుఁడై మూర్ఛిల్లును. చిలుక కలకలం గూయుచు ఱెక్కల నల్లవిచ్చును. అనిరుద్ధుఁడు తేరును. చిలుక అనిరుద్ధుని కౌఁగి యెగిరిపోయి చిత్రకడను స్వాకృతిం దాల్చి నిలుచును.

అని.—[చిలుక పోయినవలను సూచుచు] ఏమి యీమాయ ! ప్రియ దీనిం బంధినదా నాప్రాణములు నిలుపుటకు? నాయుపలాలనంబుల నింకనింకఁ గోరినదై వడి నిది నాకు వశంవదయై యుండినది. నాప్రియయే యిది. సందేహము లేదు. అయ్యో! వచ్చియు ప్రియ యిట్లు క్షణదృష్టనష్ట గావలయునా ! హా ! చిలుక యయ్యును పలుకదాయెఁగదా ! హా ప్రేయసీ !

ఉష.—సఖీ, ఒక్క మాటకేని సెలవీయ వయితివే !

చిత్ర.—అనియమితేంద్రియులకు ఆపన్నశుభములును దూరము లగును.

అని.—ఇట్లనుగృహీతునికి మరణాశంస యేల ! వెండియు ఇట్టి యీసమాగమ మేని దైవ మొసంగదా ! ఈమాటు వచ్చినప్పుడు,

క. ఒక్కుమ్మడి ముద్దులజడిఁ
జిక్కువఱిచి పులుపి పల్కుఁ జేసెదఁ జిల్కన్ ;
అక్కజపుంబిగి కౌఁగిట
నుక్కిరిబిక్కిరిగ నొక్కి యుషఁ గావింతున్. ౯౨.

---

౯౧ ప.—మేటికుచాద్రులన్=గొప్పచనుఁగొండలమీఁద. రాలె=ఆయాసమునే.

౯౨. ప. ఒక్కుమ్మడిన్=ఒక్కమాఱుగా. ముద్దులజడిన్=జడివాన కొట్టినట్లు ఎడ తెఱపి లేకుండ ముద్దులు పెట్టుకొని. అక్కజపు=ఆశ్చర్యకరమయిన.

చిత్ర.—సఖీ, వినుచున్నావా ?

ఉష.—[ఆనందబాష్పములతో] ఇంక దారుణారంభములు సేయను.

అని.—ఇపుడె పిడుగుం గోరితిని, ఇపుడె చిరాయువుం గోరుచున్నాను. ఏమి యింతప్రపంచ మిది ? స్వప్నమా ! ఇంద్రజాలమా ! [ఊరకుండును.] మేను దేవా, కాదు వాస్తవ మనుచున్నావా ? నీవు ప్రాణులయాంతర మెఱుఁగుదువు గదా. [ఊరకుండును.

పురుషుఁడు.—[ప్రవేశించి] మహాప్రభూ, ప్రబలవర్షము వచ్చుచున్నది. దేవరవారు లోపల శయన మంగీకరింపఁదగును.

అని.—[ఆత్మగతము] ఆ! ఈచోటు విడువఁ జాల. కానిమ్ము, వెండియు వచ్చెదం గాక. [అని లేచి ఆచెట్టును నిర్వర్ణించును. ఉషికకు చినుకులు రాలును.

అని.—వెండియు ప్రియాసమాగమ మగునందాఁక ఈహారము నాకు జీవగఱ్ఱ. ఓ. హారమా,

తే. నాయెదను మున్ను నీ విట్టినయ మెఱుఁగవు,
మెలఁత చనుగట్లతోఁ గొంత మెలఁగినంత
విరహితుని కిట్లు సంజీవకరఁడ వైతి ;
వున్నతులతోడిసంగడి వన్నె యిడదె ? 3.

[అని నిష్క్రమించును.

ఉష.—హా ! నే నెంతదారుణహృదయను !

చిత్ర.—చెచ్చెలీ, చూడు నీదయితుని నుపచారములు.

ఉష.—ఎంతకాల మార్యపుత్త్రునికి ఈపరోపచారక్లేశము ?

చిత్ర.—తాతకు ఈతనిపై తలఁపు గలుగువఱకు ; నీ తావునకుం బోయి యాయాపన్నశరణ్యు నుపాసింపుము.

ఉష.—నీయాజ్ఞ.

చిత్ర.—మఱి పోదము పద.

ఉష.—ఆర్యపుత్త్రుని వదలి రా నాకాళ్లాడకున్నవి.

చిత్ర.—మనలను వెదకకముందే పోయి చేరవలయును.

ఉష.—అట నన్ను విడనాడవు గదా ?

---

3. ప.—నయము = నేర్పును. ఉన్నతులతోడి = గొప్పవారితో నైన (తుంగము లయిన వానితో నని సుచపరము). సంగడి = సహవాసము.

చిత్ర.—ఆమాట నీనాథుని నీవు గలయుందాఁక నేగదా?

ఉష.—అది గల్గునా?

చిత్ర.—తప్పక, త్వరలో. తడసితిమి. మన కిప్పుడు కుశ మొకనిధి. ఈకార్యమునకుం దొలఁగి పైమార్గమునం బోవుదము. రావమ్మ. ఆర్తత్రాణపరాయణు శ్రీకృష్ణుం బాడుచుం బోదము.

ఉష.—నీయిష్టము.

ఇరువురు—[గాన మభినయించుచు]

(తమవారి)

కావరే పాంచాలిఁ గరుణాసముద్ర?
కావరే మునిరాజుకాంత నహల్యఁ?
గావరే కపిరాజుఁ? గావరే కరిని?
గావరే ప్రణతు లంకాపతియనుజుఁ?
గావరే ప్రహ్లాదుఁ? గావరే ధ్రువునిఁ?
గావరే కుబ్జను? గావరే పశులఁ?
గావవేల త్వదేకగతుల నిమ్ముఁ?
గావు కావుము రమాకాంతాకళత్ర. ౯ర.

[అని నిష్క్రమింతురు.

పంచమాంకము ముగిసినది.

పాంచాలిఁ=ద్రౌపదిని. మునిరాజు=గౌతమునివారి. కపిరాజుఁ = సుగ్రీవుని. కరిని=గజేంద్రుని. లంకాపతియనుజుఁ=విభీషణుని. త్వదేకగతులఁ=నీ వొక్కఁడవే గతిగాఁ గలవారిని (నిన్నే నమ్ముకొని యున్నవారిని). రమాకాంతాకళత్రా=లక్ష్మి రమణి భార్యగాఁ గలవాఁడా.

ప్ర వే శ క ము.

స్థలకము:—ద్వారక, శ్రీకృష్ణప్రాసాదోద్యానము.

బం భ రి కా కీ ర వా ణు లు ప్రవేశింతురు.

బంభ.—[ఊర్ధ్వము గాంచి] వాశేవా శే, కీరవాణీ, చూడు చూడు ఆకోతిని. [ఇరువురును ఊర్ధ్వము పరికింతురు.

బంభ.—ఏమిటే ఆకోతి ? నగర్లోనుంచి వుత్తరంగా వెళ్లి మాయమైంది !

కీర.—యిందాక యిది నగర్లోకి వెళ్లింది. మఱి యిదేమిటో తెలవలేదు. అల్లదుగో నాడాయనయ్య నగరికాణ్ణుంచే యేమో గొణుక్కొంటూ వొస్తున్నాడు. ఆయన్నడుగుదాం:

వి దూ ష కుఁ డు యథానిర్దిష్టుఁడు ప్రవేశించును.

విదూ.—[తనలో తాను నవ్వుకొనుచు] అప్పుడు నేను సభా మంటపంలో తగిలించిన పఠం యిప్పుడు పనికొచ్చింది. ఆహాహా !

కీర.—యేమిటయ్యో నాడాయనయ్యా, ఆంతా నీలో నువ్వే! వెఱ్ఱెత్తిందా అయ్యవారా ?

విదూ.—సంతోషం సంతోషం. ఈరోజు 'ఆనంద మానంద మాయెనే.'

బంభ.--ఏమి సంతోషమయ్యా, మాక్కొంచం చెప్పవయ్యా, మేమూ కొంచం నవ్వుతాం.

విదూ.—హెహెహెహె [అని నవ్వి] మీతో ఎందుకూ చెప్పడం ?

బంభ —అయితే దాచుకోవయ్యా.

కీర.—వేళాకోళం చెయ్యక చెప్పవయ్యా, ఆవెల్తు రేమిటో కొండుతూర్లు అవుపడ్డది.

విదూ.—నారదబ్బ మహాముని.

[అని గడ్డము దువ్వుచు టింగ్టిం గని వీణవాయించుట ననుకరించును.

ఇరువురు.—[ఆశ్చర్యపడుచు, నవ్వి] వెఱ్ఱేమో నిశ్చయమే బాపనయ్యకి.

కీర.—అనిరుద్ధమహారాజుసంగతి యేమైనా తెలిశిందా నాడాయనయ్యా ?

విదూ.—చెప్తా పట్టు. అనిరుద్ధమహారాజు బాణాసురుడికి పట్టుబడి అదేదో ఒకద్వీపంలో, దానిపేరు మరచిపోయినా, బందిఖానాలో వున్నాడట.

[ఇరువురు ఆశ్చర్యపడుచు విందురు.

విదూ.—నేను సభలో వేలగట్టిన పదం బాణాసురుడి కూతురట, వుషగారట. మరేమునికీ తెలిసిందిగాదుగాని యీముని యిక్కడా అక్కడా కూడా తంటాకోరు గనక యీనారదబ్బమునికి తెలిసింది. ఆమెనికూడా తండ్రి ఒక ద్వీపాంతరంలో ఖైదుచేశాడట, కృష్ణమరాజు రుక్మిణయ్యగారూ మనమణ్ణి మనమరాల్నీ తీసుకొని రావడానికోసం యిప్పుడే గరుడయ్యనెక్కి బాణాసురుడిమీదికి ప్రయాణం. సాయంత్రంలోపల అనిరుద్ధమహారాజునీ ఆయనభార్యనీ చూస్తాం. నేడే గృహప్రవేశం. అప్పుడే నగరాలంకారానికికూడా ఆజ్ఞ అయింది; రేపు మేమంతా ప్రప్పుధప్పుళాలు కొట్టడం, మీరంతా యెంగిలాపులెత్తడం. "ఆనంద మానంద మాయెనే!"

[అని చంకలు గ్రుద్దుకొనును.

కీర.—అమ్మయ్యా! యెంతపుణ్యమే! [అని బంధరికను కౌగిలించును.

విదూ.—లంజమూతులారా, నేను శుభవార్త చెప్పితే నువ్వు దాన్ని కాగిలించుకొంటావేమీ? [అని కీరవాణిమీదికి ఎగురును.

కీర.—జంజ మట్టుకొని లాగే, చెడిబదికినబాపడు ముకుదాడు లాగిన యెద్దులాగ లొంగుతాడు.

విదూ.—లంజమూతుల్లారా, నే నేమీ లాగలేనా, నే నేమీ లాగలేనా?

[అని ఒకచేతను మార్చి ఒకచేతను తలుముకొను.

కీర.—వోలే ఆపాడుబాపడికాళ్లొంచి యెల్లే!

[అని యిరువురు పలాయిత లగుదురు.

విదూ.—ఆబాణుడు వాళ్లనిద్దర్ని తలా వొక కోటలో పెడితే, నేను మిమ్మల్నిద్దర్ని తలా వొక తోటలో పెట్టలేనా? లంజలారా!

[అని వెంటబడును. అందఱును నిష్క్రమింతురు.

ప్రవేశకము ముగిసినది.

షష్ఠాంకము.

స్థలకము:—శోణపురి, బాణసభామంటపము.

బాణాహ్లాదనకుంభాండగంభీరవేదులు

ఉపవిష్టులై ప్రవేశింతురు.

బాణు.—మంత్రిసత్తమా, ఈకన్యాంతఃపురద్రోహి యెవఁడో కనుంగొనవైతివుగదా.

కుంభా.—దేవా, ఇతఁడు అసురుఁడుగాఁడు, అమరుఁడుం గాఁడు. ఇతఁ డెవరో మహాప్రభావుఁడు మర్త్యుఁడే గావలయు.

బాణు.—[పండ్లు కొఱుకుచు] మహాప్రభావుఁడేమోయి! నీ కేమేని బట్టుమాన్య మిచ్చినాఁడా? నిన్న త్రోసినత్రోపునకే మహాప్రభావుఁడా? ఆమాట వెండియు నాచెవిని వేసితివేని వానిని మాని నినుఖండన సేయ విధించెద. నీవోఁటిపందలకు అందఱును మహాప్రభావులే.

కుంభా.—అపరాధిని, మన్నింపవలయును.

బాణు.—మఱి మర్త్యుఁడేని మనరాక్షసులచే భక్షింపింతమా?

ఆహ్లా.—నరఖాదనులకు సైతము అట్టిసుకుమారసుందరమూర్తిని గోటమీట నేనియు మనసు వచ్చునా!

బాణు.—వేశ్యాభ్రాతవుగా నీచెల్లెలికి తగిన సరసుఁ డని తెచ్చితివా?

ఆహ్లా.—అప్పుడతఁడు నాచెల్లెలిపల్కుమంత్రమునకుం గట్టుపడఁడేని తమనాగపాశమునకుఁ గట్టువడఁడే దని తలంపుఁడు.

బాణు.—కాపురా, మూర్ఖా, నీమీఁదిశకారముఖదాక్షిణ్యమునకుఁ గట్టువడి నాఁడురా.

గంభీ.—[ఏడ్పుమొగముతో డొక్క మాపుచు] అప్పుడు వాఁడు తన్నినతన్ను నా కిఁక నీజన్మములో కుదురునది గాదు.

బాణు.—ఛీ! నిర్భాగ్యుఁడా! పందమొగము మాపుదువా సాకు! [అని కత్తి యెత్తి] పో నాముంగల నుండకు.

అమరుఁడు=దేవత. మర్త్యుఁడు=మనుష్యుఁడు. నరఖాదనులకు=మనుష్యభోజనులకు. శకారుఁడనఁగా రాజు ఉంచుకొన్నదాని సహోదరుఁడు.

[అని కొట్టఁబోవును. గంభీరవేది ఏడుపు మొగముతో తలఁగి గూరమునఁ గూర్చుండును.

బాణా.—మతీ, చండికి వానిని బలివేయవలసినది.

అఘో.—అసురకులక్షయకారికృత్య మిది. మతీ, మీకు శక్యము గానేరదు.

బాణా.—ఎక్కడ నేర్చితిరిరా యీనీతులు; మూర్ఖా?

[అని కత్తి గూయును. కుంభాండుఁడు కత్తి పట్టి ఆఁపును.

[నేపథ్యమున మహాకలకలము.]

[ప్రచండవాతము.]

పతాకాధికృతుఁడు.—[సంభ్రాంతుఁడై ప్రవేశించి] జయము జయము ఏలినవారికి. పతాకాధికృతుఁడను. లోకాలోకేశ్వరా, ధ్వజము విఱిగిపోయినది! ఉత్పాతవాతము కొట్టినది! చెట్లన్నియు విఱిగి వీథుల కడ్డముగా పడినవి! మేడలు కూలినవి! అగ్నిప్రాకారము ఆఱిపోయి, రోదసీకుహరమెల్ల పొగనిండినది! ఎల్లనాఁటి లేచి పట్టణ మంతయు గూరమునకు మందుచున్న ట్లగపడుచున్నది! ఊపిరి తిరుగదు! కుంచికఁకటిచేతను పొగచీఁకటిచేతను ఎవనియొడలు వాని కగపడుట లేదు! ఊరంతయు ఇక్కడి దక్కడ అక్కడి దిక్కడ! గుర్తు పోయినది. ఇందులో సుడిగాడ్పు! నేను సంభ్రాంతుఁడనై ధ్వజము గౌఁగిలించుకొంటిని. అది పతాలునఁ అక్కడ విఱిగి యిక్కడ సింహద్వారమునఁ బడినది. నేనును దానితో నిట పడి చావు తప్పి లోనికి జాఱితిని. అటుపైన యేలినవారిచిత్తము.

[అందఱును సంభ్రాంతు లగుదురు.

కుంభా.—[ఆత్మగతము] అమ్మో అపశకునము!

బాణా.[స్మరణ మభినయించి] అహహా! భాగ్యము! ఈదినము నాబాహుకంఠాలి వాయును. మంత్రివరా, పోయి త్వరముగ యుద్ధసన్నాహ మొనర్పుము. ముందుగా నిద్రాపాలను బంధి నుంపుము. ఓసీ కెంక్కణముగా, నీపని చూచుకొమ్ము.

పతా.—[ఆత్మగతము] కెంక్కణము విఱిగినది. ఇఁక నాపని యే మున్నది మాముకొనుటకు!

కుంభా.—
పతా.— } దేవరయాజ్ఞ. [అని నిష్క్రమింతురు.

బాణా.—[స్వగతము] ఎవరు నిర్మించియుందు రీయుత్పాతమును?

పతాకా=ధ్వజ. రోదసీకుహరము=భూమ్యాకాశమధ్యప్రదేశము.

[నేపథ్యమున]

(స్రగ్ధర)

చక్షుర్యుగ్మంబు నృత్యత్క్షణరుచి శుచిభాస్వద్ద్వయీబుద్ధిఁ గొల్పన్,
బక్షద్వంద్వంబు సాంధ్యప్రథమచరమదిగ్భాగవిభ్రాంతి సేయన్,
రూక్షత్రోటీపునర్భ్యారుపురుషమణిసంరూపితేంద్రాయుధర్ద్ధిం
బక్షీంద్రుం డద్దిరా యభ్రమున గళగుహావ్యాప్తవిశ్వంబు వొల్చున్.

ఆహ్లా.—గరుడపక్షవాతము నాయనా ద్వారకనుండి తరలినమాత్రాన తమ మయూరధ్వజముం గాల్చినది.

బాణు.—కానీ; గరుడునికి పక్షవాత మొసంగెద.

[నేపథ్యమున ప్రచండశంఖధ్వని.]

బాణు.—ఛీ ! ఏమి యీపాడుధ్వని !

[గంభీరవేది యులికి వెడకిలంబడి తన్నుకొనును.

[నేపథ్యమున]

(పంచచామరము)

నభంబు ప్రీల, మేరురోహణాంబు లుర్ల, నాగలో
కభూము లట్టె వ్రయ్య, సప్తకంధు లింకఁ, గుక్షిలో
గుభి ల్గుభి ల్గుభి ల్మటంచు గొట్టుపిడ్గుగొల్సుగా
భభాం భభా మటంచు మ్రోగుఁ బాంచజన్య మద్దిరా. F-౬.

బాణు.—ఈ నిర్భాగ్యుఁడు కుంభాండుఁడు సేయుచున్న యుద్ధసన్నాహము ఈ బట్టుపొగడికయే గావలయు !

[గంభీరవేది అవర్ణనకు మఱియు నులికి తన్నుకొనును.

F-౫ ప.—రెండుకన్నులును నర్తించుచున్న మెఱపుఁదీఁగలతోఁ గూడుకొన్న యిద్దఱు వేసవిసూర్యు లనెడి భ్రమను పుట్టించుచుండఁగా, రెండు ఱెక్కలును సంధ్యాకాలములయందలి తూర్పుపడమర లనెడి భ్రమను కలిగించు చుండఁగా, కఠోరము లయిన గోళ్లను ముక్కు ననెడి వజ్రనిర్మితేంద్రాయుధముల సమృద్ధితో, గరుత్మంతుఁడు ఆహా లోకమంతయు ఇముడునంతటి గుహవంటి నోరు దెఱచుకొని ఆకాశమున వచ్చుచున్నాఁడు.

పక్ష వాతము= ఱెక్కలగాలి (ఱెక్కలపు వాత వ్యాధి.)

బాణు.—[వీక్షించి] వీని కేమి రోగము ?

అష్ట.—పాంచజన్యజ్వరము. వీఁడే గదా నాయనా తమరు కోరుకొన్న యల్లుఁడు !

బాణు.—యుం దీపాపిష్ఠుని పరిమూర్ఛ్చర.

[అని లేవ నుంకించును. గంభీరవేది వరుఫున నిష్క్రమించును.

కో వు ర ము నా య కుఁ డు.—[సంభ్రాంతుఁడై ప్రవేశించి] జయము జయము ఏలిన వారికి. లోకనాయకా, కోవురమునాయకుఁడను. గరుడారూఢుఁడు సభార్యుఁడు కృష్ణుఁడు వచ్చియున్నాఁడు, ద్వారకావాసి.

బాణు.—[ఆలోచించి] అస్మత్కులైకవిద్వేషి యాదవవటువు మాకఁప్రతాపములకు భీతిల్లి మాపాదములు గొలువ వచ్చినాఁడా ?

కోవు.—మహాప్రభూ, ఆకాశమునుండియే యిట్లు నాతోఁ బలికినాఁడు:—

బాణు.—ఏమని ?

కోవు.—"మామనుమనిని ఆతనిభార్యను చెఱనుంచినాఁడఁట— అనియర్ధోక్తి లో] లోకేశ్వరా, ఆయనమాట వలెనే ఆవేగమున నానోట వచ్చినది. మన్నింపవలయును. దేవా. [అని నేలఁ వ్రాలును.

బాణు.—వానిమాటగానే చెప్పు.

కోవు.—దేవరయాజ్ఞ. "చెఱ నుంచినాఁడఁట బాణుఁడు, వారిని తెచ్చి యీక్షణము మాకడ నిడుటయో, మాతో పోరి యమసదనంబునం బడుటయో, రెంట నొక్కటి ఏతత్క్షణము నిశ్చయించుకొమ్మను బాణుని." అని పలికినాఁడు.

బాణు.—ఏమీ ! ఈయాదవవటువుసహంకారముద్ర ! [తల యూఁచి] వీని మనుమఁడా వాఁడు ! ఇదె యుత్తరము;—

క. చండికి వానిని బలి యిడ
నుండితి; ని న్నతనిదుఃఖ మొందక యుండన్
ఖండించి సిశిరమె మును
ఖండేందువతంసుసతికిఁ గానిక యిడెదన్.

ఇట్లని మామాటగాఁ జెప్పుము.

ఆవేగమునన్=తొట్రుపాటుచేత. సదనంబు=ఇల్లు.

౯౨ ప.—ఖండేందువసంతుసతికిన్ = చంద్రరేఖను శిరమునఁ దాల్చువాఁడగు శివునిభార్యకు చండికి.

కోవు.—దేవరయాజ్ఞ. [అని నిష్క్రమించును.

బాణు.—కయ్యమునకు వీనికి స్త్రీ యేల? అందుదానిపాటి వీఁడు పోరలేఁడా?

ఆహ్లా.—తమబాహుకండూతి యడంప నాతండును, మనుమరాలిని గృహప్రవేశాగ్రము కొనిపోవ నామెయు, వచ్చినారు నాయనా. నేఁ డసుర కులమునకు వారి వలన శరణమంగళమో మరణమంగళమో రెంట నొకటి తప్పదు.

బాణు.—పందా, శరణమంగళ మేమిరా! ఇదె నీతో చండికి మూఁడుబలులు.

[అని కత్తి యెత్తును. అది క్రిందఁ బడును. ఆహ్లాదనుఁడు దాని నెత్తి తండ్రిచేత నిడును. బాణుఁడు దానిం గైకొని కోపజడుఁడై యూఁగులుచు ఊఁగుచు ఉండును.

కుంభా.—[ప్రవేశించి] దేవా, సన్నాహమైనది. ఆయుధాగారముగుండ తరల వచ్చును. [అందఱు తరలుదురు.

[నేపథ్యమున, ఉత్పాతవర్ణన. అందఱు ఆశ్చర్యమున వినుదురు.

రాజధాని నాలుగు బ్రద్దలుగా చీలినది! రక్తము వర్షించుచున్నది! కొండలు నిలువుగా పగలుచున్నవి. గండశిలలు గురియుచున్నవి? వింతమెఱపులు పదలంట పొడ తెంచి కన్నులం బగుల్చుచున్నవి! తుపానులోని యోడవలె భూమి యిటు నటు నొఱగి అల్లల్లాడుచున్నది! కన్నులలో కత్తులు జ్వలించుచున్నవి! ఎటు చూచినను మొండెము లగపడుచున్నవి! హా! ఇట్టియుత్పాతములు ఎన్నఁడును వినము కనము! నేఁడు అసురకులక్షయము!

బాణు.—ఆ నిర్భాగ్యుఁడు గంభీరవేగి యిందులకా బ్రదికి యున్నాఁడు! మంచిది! గుండెగలవారెల్ల నాతోఁ రావచ్చును, ప్రాణము తీపైనవారు పోవచ్చును! [అని 'ధూళీపాళీకరింతున్' ఇత్యాది పఠించి, వామబాహుస్పందనము సూచించి, ఆత్మగతము,] ఏమి యీబాహువులును ఆపాపాత్ముని గంభీరవేదిసే అనువదించుచున్నవి! ఏమైనని గానిమ్ము.

(వనమయూరము)

ఇల్లిదిగో గొల్లవటు నిప్పుడె వధింతున్.
మల్లునికి నాకుఁ బ్రతిమల్లుఁ డిసి వీఁడా!

వామబాహుస్పందనము=ఎడమ భుజములు అదరుట - అపజయ సూచకము.

గాథ.—వటున్=బాలుని. మల్లునికిన్=జెట్టికి. ఇసి=ఛీ. భిల్లుఁడు=కిరాతుఁడు.

భిల్లుఁడహ! ధూర్తుఁడయి వేడబము సేయన్
గల్లవరముం బుడికెఁ గావలయు నాకున్. ౯౮.

ఇదేమి! నేలను నింటికి నొక్కఁడే పురుషుఁడు నాలుగు బాహువులు దక్క కడమ లెక్కలేని బాహువులు ఖండితము లై స్కంధపరంపరనుండి నెత్తురుధారలు దుముక నగపడుచున్నాఁడు! [విమర్శించి] ఏమేని యగుఁగాక. ఈవటువు నంపను.

['ఇల్లిదిగో' ఇత్యాది పఠించుచు వీరావేశంబున నిష్క్రమించును. ఇతరులు మొగమొగంబులు సూచుకొని సాటోపంబుగ నిష్క్రమింతురు.

షష్ఠాంకము ముగిసినది.

—:o:—

(కిరాతరూపముం జెందినశివుఁడు.) ధూర్తుఁడు=వంచకుఁడు. వేడబము=మాయ. పుడికెన్=ఇచ్చెను.—కల్లవర మెట్లనఁగా బాణునిపైఁదికి వీరుని పంపక గొల్లనిఁ బంపుటచేత.

శుద్ధవిష్కంభము.

స్థలము:—శోణపురి, ఆకాశము.

చిత్రరేఖ ప్రవేశించును.

చిత్ర.—ఉష నావలన బాణమాధవసమరసంరంభంబు విని 'పతిపక్షము గెలిచిన తండ్రికిడుమ, తండ్రిపక్షము గెలిచిన పతికిడుమ' అని కలగుండు పడిన విధమునకు ఇప్పటికిని నాగుండియ జల్లుమనుచున్నది! సమరపర్యవసాన మెఱుంగుటకై దాని చిత్తము తామరాకుమీఁదినీటిబొట్టువలె తత్తఱిల్లుచున్నది. [నిర్వర్ణించి] హా! యుద్ధమున నిట్టిదా! బాపురే! బాణమహారాజుతో ద్వంద్వయుద్ధక్రీడ సల్పుచునే ఈద్వారావతీవల్లభుఁడు ఎంతలో సప్తసాగరములకుం బయిగా అష్టమము నీరుధిరసాగరమును సృజించినాఁడు! ఇఁక నీద్వంద్వసమరము నిష్ప్రత్యూహాతరంబుగ వర్ధిల్లం గావలయును. ఆహాహా! ఏమి యిది! బాణమహారాజు ఉవ్వెత్తుగ కత్తిసామునే మెఱపులమేరువైనాఁడు! హా! ఇఁక నేమి గనవలయును! నల్లగల్వతూండ్లకట్టనుం బోలె నీలక్ష్మీకళత్రుఁడు నందకంబున మహారాజబాహుదండభారంబు నొత్తివైచినాఁడు! హా! మహారాజు నెత్తుటిగొట్టములకేళాకూళియై ధరణి కొఱిగినాఁడు! అయ్యో! ఈవృత్తాంతమును ఉష కెట్లు దెల్పుదును! పోయి కోమలహృదయకు ప్రాణసందేహంబు గాకుండం జెప్పెద. [అని నిష్క్రమించును.

శుద్ధవిష్కంభము ముగిసినది.

సమర=యుద్ధ. ఇడుమ=కీడు. రుధిర=నెత్తుటి. నందకంబు = శ్రీకృష్ణులవారి కత్తిపేరు. కేళాకూళి=ఉలయంత్రము (ఫౌంటైనా).

సప్తమాంకము.

స్థలకము:—శోణపురి, బాణసభామంటపము.

రుక్మిణీశ్రీకృష్ణులు బాణాహ్లాదన కుంభాండ
గంభీరవేదులును, రాణియు,
యథావిభవము పరివారంబును, ప్రవేశింతురు.

బాణా.—[శ్రీకృష్ణు నుద్దేశించి] పరమపురుషా, వేయిబాహువులకును నాలుగు శేషించినవి. ఒడలెల్ల దుస్సహవేదనలు పొడుచుచున్నవి. కావుకావు మార్తశరణ్యా.

[అని మూర్ఛిల్లి వ్రాలును.

రాణి.—పతిభిక్షము పతిభిక్షము పతిభిక్ష మిడుము త్రిలోకజననీ.

[అని మోడి మొగ్గి రుక్మిణిపాదములకడం ద్రెళ్లును.

ఆహ్లా.—ప్రహ్లాదరక్షకా, మానాయనం గావుము.

[అని శ్రీకృష్ణునిపాదములకడం ద్రెళ్లును.

రుక్మిణి.—శరణార్థుల ననుకంపనీయులం గావవేమి యార్యపుత్రా?

శ్రీకృష్ణుఁడు.—లే లెమ్ము, వీరావతంసా, బాణదానవా.

[బాణుఁడు నిద్రోత్థితుఁడువోలె లేచి కేల్మోడ్చి శ్రీకృష్ణుని డాయును. రాణియు ఆహ్లాదనుఁడును లేచి కేల్మోడ్చి నిలుతురు.

శ్రీకృష్ణు.—[బాణుని మెయిం దడవుచు] ఓయి వీరప్రకాండ,

(వనమయూరము.)

అచ్చితిని నీతనయ కర్థితము లెల్లన్,
మెచ్చితిని బీరమున మేటి వని నిన్నున్,
ఇచ్చితిని వజ్రతను వింపుమెయి నీకున్,
గ్రుచ్చితిని కౌఁగిటను గూర్మిమెయి నిన్నున్. ౯౯.

బాణా, మహావీర, నీవును మావలె చతుర్భుజుండ వైతివి. నీకు సర్వోత్కర్ష మొసంగితిని. దివ్యజ్ఞానము పిదప నిచ్చెద.

అనుకంపనీయులన్=కనికరింపఁ దగినవారిని.

బాణు.—బహుజన్మముల గొప్పతప మొనర్చితిని. [ఉన్నట్లుండి, ఆశ్చర్యముతో]

శా. దేవా, దేవగురూ, భవత్కరుణచే దివ్యేక్షణంబబ్బె నా;
కీవిశ్వం బఖిలంబు నీక్షణములో నీవే యటంచుం బ్రబో
ధావిర్భావము గల్గె; నాది రహితం బైనట్టి యోతత్త్వమా,
ప్రోవన్వచ్చితివయ్య నన్నడు; నహాహా పుణ్యం! బహాహా శ్రీహరీ!

[అని రుక్మిణీకృష్ణుల పాదములం బ్రదెల్లును.

రుక్మి.—ఓయి బాణా, లేలెమ్ము. ఆర్యపుత్త్రిమిత్త్రునికి నీ కింకేమి కొఱంత! మాశిశువులం జూడ మా చిత్త ముత్తలపడుచున్నది, ఏరీ వా రిరువురు?

బాణు.—[లేచి] జగజ్జననీ,

క. నా దుండగమున నయయో!
గాదిలి శిశు లున్న వారు కడలిపరికిణీ
పైదలి కీవల నావలఁ
బ్రాదోషిక కోకమిథున పరుషవ్రతులై. ౧౦౧

[రుక్మిణి శ్రీకృష్ణుం జూచును. ఇతరులు సంభ్రాంతులై ద్వారములం జూతురు. శివజ్వర విష్ణుజ్వరములు ఎదురెదురుద్వారముల ప్రవేశించి ఒండొరులను జుట్టు పట్టుకొందురు. అందఱు సంభ్రాంతులై కందురు.

శ్రీకృష్ణు.—[చేయెత్తి] ఎవరురా మీరు?

శివ.—దేవా, నేను శివభక్తుఁడను శివజ్వరమను.

విష్ణు.—దేవా, నేను భవద్భక్తుఁడను విష్ణుజ్వరమను.

శివ.—బాణపక్షమున నేనును,

విష్ణు.—దేవపక్షమున నేనును,

ఇరువురు.—పోరాడి ఒకరి నొకరము ముగించుకొనుచున్నారము.

---

౧౦౧ ప.—అయ్యయ్యో! నాదుర్మార్గముచేత ప్రియశిశువులు (ఉషానిరుద్ధులు) సముద్రమే పావడగాఁ గలదైన భూదేవికి రెండువైపులను (ఒకరి కొకరు అత్యంతదూరమున) చక్రవాక దంపతులు రాత్రియం దాచరించు కఠినవ్రతము కలవారై ఉన్నారు. [చక్రవాకములకు రాత్రి ఎడఁబాఫు.]

శ్రీకృష్ణు.—మేలు మేలు! మీమీ సఖుల మైన పిమ్మట మాకై యీకయ్యము లేలరా?

శివ.—[విష్ణుజ్వరమును మాపుచు] వీనికి బుద్ధి లేక.

విష్ణు.—[శివజ్వరమును మాపుచు] వీనికి బుద్ధి లేక.

శ్రీకృష్ణు.—మంచిది. ఈపని చేయుఁడు బుద్ధి వచ్చును. ఓరీ శివజ్వరమా, నీవు సౌమ్యరూపంబున చండికాద్వీపమునుండి అనిరుద్ధుని క్షణములో తెమ్ము, ప్రత్యయార్థము ఆహ్లాదనుని కొనిపొమ్ము.

శివ.— దేవరయాజ్ఞ.

ఆహ్లా.—మహాప్రసాదము. [నిష్క్రమింతురు.

శ్రీకృష్ణు.—ఓరీ విష్ణుజ్వరమా, నీవు దివ్య స్త్రీరూపమున, భ్రాంతిద్వీపమునుండి క్షణములో ఉషను సపరివారం దోడ్కొని రమ్ము. ప్రత్యయార్థము మహారాజ్ఞిని తోడ్కొని పొమ్ము.

విష్ణు.—దేవరయాజ్ఞ.

రాణి.—అహో! లోకగురునికరుణ! [ఇరువురు నిష్క్రమింతురు.

బాణు.—[జనాంతికము] కుంభాండా, ఇంద్రాదులను రంభాదులను విడుదలసేసి రమ్ము.

కుంభా.—[జనాంతికము] చిత్తము. [అని పోయి మరలి వచ్చి] ఆట్లే చేసితిని. వచ్చుచున్నారు.

ఇంద్రాదులు ప్రవేశింతురు.

ఇంద్రుఁడు.—[దేవతలతో జనాంతికము] నాఁడు నారదముని నాటించిననీతిబీజము నేఁటికి ఫలించినది.

దేవతలు.—లేఖర్షభ, సర్వము కాలపక్వము గావలయుఁగదా!

ఇంద్రాదులు.—జయము జయము ఆపదుద్ధారకునకు. అమరులము ప్రణమిల్లుచున్నారము. [అని నమస్కరించి]

ఉ. నీటను డాఁగి కొండతొలి నెక్కొని నేలను బొత్తవెట్టి పె
న్గోటను జక్కఁజేసి యడుగుల్ సగ మేదియు దవ్వ దాఁటి రా
పోటొనరించి కట్టి కలుముచ్చను వొంగిలి లేదటంచుఁ డా
టోటుగఁ గత్తిదూయు టకటొంకరకిక్ సికికిర్ జొహారువుల్. ౧౦౨.

---

౧౦౨. ప.—దీనియర్థమును ప్రతాపరుద్రీయ ద్వితీయ ముద్రణములో నాందిలో చూడవచ్చును.

క. దేవా, మా పగతురపై
మా వైచెడి యంతిమాస్త్రమంత్రము నీవే;
నీవే మా శాంతికముగ;
నీవే మా పౌష్టికంబు, నిగమగ, కృష్ణా. ౧౦౩.

శ్రీకృష్ణ.—స్వస్తి. ఇంద్రాదులారా, వీఁడు మదీయభక్తాగ్రేసరుఁడు, మా ప్రాణసఖుఁడు.

బాణు.—
ఇంద్రా.— } మహానుగ్రహము, మహానుగ్రహము.

రంభాదులు ప్రవేశింతురు.

రంభా.—జయము జయము త్రిలోకజననీజనకులకు, దేవబందీవిమోచయితలకు. అచ్చరలము మ్రొక్కుచున్నాము. [అని మ్రొక్కి]

(గేయము.)

హరికి మంగళము మా యాపద తీర్చు సిరికి మంగళ మిదే.
తాతకు జోహారు మా యమ్మను గన్న తాతకు జోహారిదే.
బావకు సలాము మా లచ్చికనేలు బావకు సలా మిదే.
మఱఁదికి భద్రము మా యింద్రునితోడి మఱఁదికి భద్ర మిదే.
హరికి మంగళము మా యాపద తీర్చు సిరికి మంగళ మిదే. ౧౦౪.

శ్రీకృష్ణ.—కల్యాణము కల్యాణము.

బాణు.—శిరీషకుసుమంబుల నెండలో వయిచినందులకు లజ్జించెద.

రంభా.—బాణమహారాజా, నీవలన జగజ్జననీజనకుల కృపకుం బాత్రమైతిమి.

ఆ. జాతిరత్న మొండు సానఁ దీర్చుటఁ జేసి
రాజమకుట మెక్కు రమ్యగతిని,
క్లేశకారి యైనఁ గేశాదిసంస్క్రియ
వలపువానికూర్మి వఱలఁ జేయు. ౧౦౫.

బాణచక్రవర్తీ, నీవు మాకు గురువవు గాని పరిపంథివి గావు.

---

103 ప.—శాంతికము = కీడుఁ దొలఁగించుకర్మ. పౌష్టికము = శ్రేయముఁ గలిగించు కర్మ. నిగమగ = వేదగోచరుఁడా.

104. అమ్మను గన్న = గంగను కన్నట్టి.

అనిరుద్ధుఁడును ఆహ్లాదనుఁడును ప్రవేశింతురు.

అని.—తాతకు అవ్వకును అనిరుద్ధుఁడను మ్రొక్కుచున్నాను. [అని ప్రణమిల్లును.

రుక్మిణీకృష్ణు.—రా నాయనా రా.

[అని చేరఁదిసి ఒడిఁగూర్చుండఁబెట్టుకొని లాలింతురు.

[నేపథ్యములో దుందుభిధ్వానము పుష్పవృష్టియు.]

రుక్మి.—[అనిరుద్ధుని కపోలమున చేయియుంచి అతని మొగమును తన వైపు త్రిప్పుకొనుచు] కష్టములు పడితివా నాయనా?

అని.—మిముఁ బాసినకష్టమే గాని ఒండు కష్టము లేదు.

ఆహ్లా.—అహో! ఎట్టిమహాసత్త్వుఁడు!

శ్రీకృష్ణు.—ఒరులకు పట్టుపడితివేమి బాలకా?

ఆహ్లా.—జగద్గురూ, మాచెల్లెలియపరాధ మది. ఆసమయమున ఉష 'ఆర్యపుత్త్రా, మానాయనను గావుము' అని వేఁడినది. ఆమాటకు ఈమహాసత్త్వుఁడు కట్టుపడియెనే గాని మానాయనగారి నాగపాశమునకుం గట్టుపడలేదు.

శ్రీకృష్ణు.—[నవ్వుచు] సరి, సరి.

బాణు.—[అనిరుద్ధునికి మోఁకరించి] పుత్త్రిభాండ, ఆసురవృత్తిమై గుణము గ్రహింపనొల్లనినానేరమిని మన్నింపుము. [అని గడ్డము పట్టుకొనును.

అని.—ఎవరవోయి నీవు?

బాణు.—నీమామను బాణాసురుఁడను.

అని.—[ఆశ్చర్యపడుచు] నీ వెక్కడిబాణాసురుఁడవు? బాహుసహస్ర మేది?

బాణు.—వారి నడుగుము. [అని శ్రీకృష్ణుని చూపును.

అని.—[లేచి, బాణునిచేయి పట్టుకొని] నామూలంబున మామకుం గలిగిన ప్రయాసకు మామయే నన్ను మన్నింపవలయును.

[అని వేఱొక యాసనమునం గూర్చుండును.

బాణు.—నీమూలంబునంగదా నాకు సకలాభ్యుదయములుం గలిగినవి!

ఆహ్లా.—[నిర్వర్ణించి] నాయనా, అదె ఉష వచ్చుచున్నది.

ఉషం దోడ్కొని రాణియు, చిత్రరేఖయు,

శిశువుం గొని కరేణుకయు,

ప్రవేశింతురు.

ఉష.—[చిత్రరేఖతోఁడ జనాంతికము] చిత్రరేఖా, సఖీ, అహో ఆర్యపుత్త్రుఁడు పరలశుభదర్శనుఁడు ఈకన్నులకే అగపడుచున్నాఁడు! ఈకల్యాణమున నాడెందము

అనిర్వచనీయ భావ సమ్మర్ద సమాకులం బై మోహాంబుధియందు మునుంగుచున్నది. నా వసము మీఱి బాష్పఝరంబు కనుదోయి కెక్కుచు దరుల నురులఁగొని పోవుచున్నది! [కన్నులు చేలాంచలమునం దుడిచికొని] ఈ దివ్యసాన్నిధ్యంబున ఆత్మ నెట్టులు వసమున నిలుపుకొందును !

చిత్ర.—తేఁకువ గల్గుము సఖీ, తేఁకువ గల్గుము. ఈ మంగళపారాయణంబున సమ్మోహముం గడకొత్తుము.

ఉష.—సఖీ, నీయాజ్ఞ. ఈ లోకగురువుల యెదుర సపుత్త్రినుగా ఆర్యపుత్త్రునిఁ గలయ లజ్జించుచున్నాను. సఖీ, నాఁటి నీకల్యాణోక్తి యిపుడు స్మరణకు వచ్చుచున్నది. వీరగదా ఆర్యపుత్త్రునికి [అనునర్ధోక్తిలో]

చిత్ర.—[జనాంతికము] 'మాకు' అనుము.

ఉష.—[జనాంతికము] సఖీ, నీనోట నమృతము పోవలయును. వీరే గదా మాకు అవ్వయు తాతయు! అహో! అమోఘదర్శనులు. వీరిదర్శనముచే నా చిత్తమున నేమో నిర్వృతి యుదయించుచున్నది.

చిత్ర.—[జనాంతికము] వీరే నీమొఱ ఆలకించినవారు. ఈవ్యాజమున నీయుపాసనకు ఫలముగా నీకుం బ్రత్యక్షమైనారు.

రాణి.—[కరేణుకచేతినుండి శిశువుం గొని రుక్మిణిం దఱిసి] అనిరుద్ధ కుమారుని గ్రహింపుఁడు. [అని రుక్మిణి కిచ్చును.

రుక్మి.—[గ్రహించి, నిర్వర్ణించి, ముద్దు లిడుచు] అహో పుణ్యము! ఆర్యపుత్త్రా, ఈబాలసూర్యోదయముం జూడఁ గోరిక కలదా?

శ్రీకృష్ణు.—[కైకొని] ఈస్వరూపము తండ్రికి వెండియు కందువుఁదనము వచ్చినట్లున్నది!

[రుక్మిణి శిశువును మరలం గైకొని ముద్దులు గొనును. ఇతరులును శిశువును లాలింతురు.

బాణు.—[ఉషం జేరం జని గడ్డము పట్టుకొని] నాకూనా, [తన్ను నిర్దేశించి] ఈక్రూరాత్మునివలన శ్రమపడితివిగదా.

ఉష.—[ఆత్మగతము] అహో! నాయనదైన్యమును నే నెట్లు గందును!

[అని కన్నీళ్లు నించును.

రాణి.—[సబాష్పము] నీదౌహృదమేని యభినందింప నోఁచనైతినిగదా!

తేఁకువ=ధైర్యము.

ఉ. లోకములోనఁ దల్లు లతిలోలలు వేవిధులైనఁ గూఁతు న
స్తోక ముదంబుతో నరిది సూడిదలన్ విభవప్రోత్తరోత్సవా
నీకములన్ విభూషలను నిత్యము నోముదు; రట్టి తల్లి నై
యీఁకతినాత్మ నీ కిడిన యోఁదర లింపులు నాస్తులే గదా. ౧౦౬.

ఉష.—[సబాష్పము] నాయనకుం గ్లేశ మిడ్డిన నేను గదా యపరాద్ధను. నా తప్పులు నాయన మన్నింపవలయును. [అని బాణునిపాదముల వ్రాలును.

బాణు.—లే అమ్మా లే. [అని లేపి] నీకు సర్వశ్రేయములును త్రైలోక్యమాతాపితలు వారొసంగుదురు. నాపెట్టిన క్లేశములు మఱతువా అమ్మా?

[అని బాష్పములు విడుచును.

ఉష.—[స్వగతము] ఈలోకగురువుల ప్రేమాల నాయనకు ఏమి బదులు పలుకఁగలను! [ప్రకాశము] నాయనా, ఎఱుఁగనిదాని, నెట్లు మఱతును?

బాణు.—పట్టీ, నీక్షమచే లజ్జితుఁడను. [అని బాష్పాకులుఁ డగును.

శ్రీకృష్ణ.—గావోయి బాణా, గా; నీదౌహిత్రునిం గనుము.

[అని శిశువును ఇచ్చును.

బాణు.—[కొని కని] అహో!

తే. అమృతమున నూరినట్టి కల్పకపుఫలము!
వెలఁది చక్కెర వెన్నల వింతబొమ్మ!
ఈబుడుతగాని నింక నే నీయఁజాల!
పీనిమొలన వ్వి దెంత నిర్వృతి కరంబు! ౧౦౭.

[అని ముద్దిడి] ఏమి మొగము చిట్లించెదవు? మీసలు గ్రుచ్చినవా? లేక నీవును ఆలోచన వాఁడవా?

రాణి.—అమృతపు బుగ్గా, నిన్ను, మందభాగ్యురాలను లాలింప నోఁచనైతిని.

[అని చెక్కిళ్లు పుణికి తనకపోలమున మెటికలు విఱుచును.

బాణు.—[శిశువును ఉషచేతి కిచ్చి, ఉషను కేలఁ గొని] అనిరుద్ధ మహారాజా, నాదుండగమునకు దండువుగా ఇదె నీకు ఉష నిచ్చుచున్నాను.

---

౧౦౬ ప.—అతిలోలలు=అత్యంతప్రేమ కలవారు.

౧౦౭ ప.—కల్పకపు ఫలము = కల్పవృక్షముయొక్క పండు. వెలఁది = ధావళ్యముగల. ఎలనవ్వు=లేఁతనవ్వు. నిర్వృతి=ఆనంద.

(ధ్రువకోకిల)

దళిత శత్రుఁడ, నీకునై యుష తా సహించిన బన్నముల్
కులగిరుల్ గలయంతకాలము ఘూర్ణిలున్ ధరణీస్థలిన్ ;
గలఁగకో యదువీర, నాపయిఁ ; గన్నె నర్మిలి నేలుమా !
తలఁపకయ్య యుషన్ స్వయంవృతదత్త నుప్పరికింపఁగాన్. ౧౦౮

అని.—పెద్దల చిత్తమును తప్పుచేసికొనను.

శ్రీకృష్ణ.— ఆశిశువు కొసరటోయి బాణా ? సాలంకార కన్యాదాన మెఱుంగుదుముగాని సపుత్త్రికన్యాదానము చేసినవారిని కొన్నవారిని ఎఱుంగము.

[ఉషాచిత్రలు సాకూతముగా నొండొరులం గందురు.
ఉష సలజ్జముగా నధోముఖిగా నుండును.

రుక్మి.—ఉషా, శిశువును నీయార్యపుత్త్రునిచేతి కిమ్ము.

[ఉష ఇచ్చును, అనిరుద్ధుఁడు గ్రహించును. నేపథ్యమున దుందుభిధ్వానము పుష్పవృష్టియు. ఉష చిత్రలేఖను సాకూతముగాఁ గాంచును. చిత్రలేఖ సాకూతముగా మందహాస మొనర్చును. అనిరుద్ధుఁడు శిశువును నిర్వర్ణించి రుక్మిణిచేతి కిచ్చును.

రుక్మి.—[ఉషం జేరఁ బిలిచి] మహాసాధ్వీ, ఉషా, నీకు తెలుగని సౌభాగ్యమిదె యొసంగితిని.

ఉష.—[కేలోడ్చి] మహాప్రసాదము. [స్వగతము] నా చెలి వలవంతయుఁ దీఱినంగదా నేను ధన్యురాలను.

రుక్మి.—[ఆత్మగతము] ఆహా! దీనిహృదయ మెంత మైత్త్రీకోమలము ! [ప్రకాశము] ఆర్యపుత్త్రా, వీరి కిరువురకు కామ సహాయ, ఉషకు అస్మ దుపాసనోపదేశ గురువు, నారదశిష్య మహాయోగిని, గుణఖని ఈ చిత్రరేఖ. దీనియీప్సితమును ఈ యుషాభ్యుదయముతోఁ గూర్పుఁడు.

రాణి, బాణ.—ఆహా ! ఈపుణ్యాత్మురాలా, ఉషకును మాకును ఇంత యభ్యుదయము కావించినది ! [రాణి చిత్రం దఱియఁ దివిచి బుజ్జవించును.

శ్రీకృష్ణ.—ఇయ్యవోయి కుంభాండా, నీతనయను అస్మత్ప్రహ్లాదదేశ్యునికి ఆహ్లాదనునికి.

---

౧౦౮ ప.-బన్నముల్=పాట్లు. కలఁగకు=కోపముచేయకుము. అర్మిలిన్=ప్రేమతో. స్వయంవృతదత్తన్=స్వయముగా నీచేవరింపఁబడి తానుగా తన్ను నీకిచ్చుకొన్నదానిని.

ఉష.— [స్వగతము] ఆహా ! ఏమి నా పుణ్యము ! మాయన్నకే చిత్ర యాభరణ మైనది !

కుంభా.—మహాప్రసాదము. [అని చిత్రరేఖ నొడి నిడుకొని]

ఉ. నాదగుకోర్కిచే భువననాథుని యానతిచేత నిత్తు నా
గాదిలియాత్మజన్ గగనగామిని యోగినిఁ జిత్రరేఖ నీ ;
కోదనుజేంద్రనందన, దయోచితవైఖరి నేలు కూర్మిలోఁ
బేదవు గాకుమన్న ; నినుఁ బెన్నిధిఁ గోరిన దన్ను భర్తగాన్.

[అని యాహ్లాదనుని కిచ్చును.

ఆహ్లా.—పెన్నిధి ప్రథమగదా. మహాప్రసాదము.

బాణు.—ఓహో క్రొత్తవ్యాకరణాధ్యయనము ! [అందఱు నవ్వుదురు.

ఆహ్లా.—పెద్దలయాజ్ఞచేతను నిజేచ్ఛచేతను గ్రహించుచున్నాను.

[నేపథ్యమున దుందుభిధ్వానాదికము.

రుక్మి.—చిత్రరేఖా, నీకు తలఁగని సౌభాగ్య మొసంగితిని

చిత్ర.—[కేల్మోడ్చి) మహాప్రసాదము.

రాణి.—[చిత్రరేఖం జేరం గొని] యూపెత్తిన మాభాగ్యమా రావమ్మా; రారమ్మ యువరాజపట్టమహిషీ.

[కరేణుకా గంభీరవేషు లాండొరులం గని గుటకలు మ్రింగుచుందురు

శ్రీకృష్ణ.—వీ రెవరు ? వీరికిని అన్యోన్యదాంపత్యాభిలాష వోలె నున్నది.

బాణు.—మహానుభావా, వీఁడు నా బంధువు, వీనికై శిశువుల కీయుమదుము. ఇది యుపాధ్యాత్రేయి. ఇది వీనికి తగినదాంపత్యము.

రంభ.—[ఊర్వశితో జనాంతికము] అది కోఁతికి వెన్నెలబోనము.

శ్రీకృష్ణ.—వీరికిని దాంపత్య మగును గాక. మాలలు మార్చుకొండి.

[కరేణుకా గంభీరులు సంతుష్టితో అగ్న్యాదుల సాహాయ్యంబున మాలలు మార్చుకొందురు. నేపథ్యమున దుందుభిధ్వానాదికము.

---

౧౦౫ ప.—భువననాథుని = జగన్నాథుఁడయిన శ్రీకృష్ణునియొక్క. దనుజేంద్రనందన = అసురరాజకుమారుఁడా. పెన్నిధిన్ = పెద్దనిధానమును.

పెన్నిధి ప్రథమగదా—పెన్నిధి ప్రథమావిభక్తి యయిన 'నాకు పెద్దనిధాన మయిన చిత్రరేఖయే నన్ను కోరినది' అని భావ మగును.

ఊర్వ.—[రంభతో జనాంతికము] సఖీ, రంభా, ఆరెంటికిని ఇదిదృష్టిపరిహారమునకు.

శ్రీకృష్ణ.—మీకు నమస్కృతికి సెలవు. కాని మీరు దండెములు తీయలేరు. అందఱకును ఒక్కమారే దొరలుఁడు.

[అందఱు నవ్వుదురు. ఆయిరువురు నట్లే దొరలుదురు గంభీరవేదియు కరేణుకయు యత్నించియు లేవలేరు.

రంభ.—[జనాంతికము] ఊర్వశీ, ఈనాట్యమును నీ వెక్కడ నేని నేర్చితివా?

ఊర్వ.—ఇప్పుడు నేర్చుకొందము.

శ్రీకృష్ణ.—వీరిదాంపత్యము మిగుల శోభిల్లుచున్నది.

[బాణాహ్లాదనేంద్రాదులు గంభీరవేదిని లేపుదురు. అతఁడు లేచును. రాజ్ఞీరంభాదులు కరేణుకను లేప యత్నింతురు. అది లేవదు. గంభీరవేది లేపును.

శ్రీకృష్ణ.—ఇంద్రాదులారా, మీ రెల్ల కడు నలంగితిరి. నిజాస్పదంబులు సేరి సుఖముండుఁడు.

ఇంద్రా.—మహానుగ్రహము. [అని రుక్మిణీ కృష్ణులకు భక్తినమ్రులై, బాణాహ్లాదనులతో] మిత్రములారా, పోయి వచ్చెదము.

[బాణాహ్లాదనులు వారిం గవుంగిలింతురు. ఇంద్రాదులు నిష్క్రమింతురు.

గంభీ. కరే.—[ఒండొరులతో, జనాంతికము) వీళ్లకి పొర్లి పొర్లి దండాలు పెట్టి మనంమాత్రం నలగలేదా?

రంభా.—అంజలి చేసెదము. [అని రుక్మిణీహరులకు సాంజలులై, బాణాహ్లాదనులతో] పోయివచ్చెదము.

బాణాహ్లాద.—మంచిది. [రంభాదులు నిష్క్రమింతురు.

శ్రీకృష్ణ.—ఓయి బాణా, శిశువులకు వియోగభారము లేకుండ మీరెల్ల వీని బాలసాలపు ద్వారకకు మాతో నిపుడే తరలుఁడు.

[కీ యనుచు గరుడుఁడు ప్రవేశించి హరిని ప్రదక్షిణించి ఒక్కడం గూర్చుండును.

శ్రీకృష్ణ.—మే మెల్ల చిత్రాహ్లాదనుల యథావిధివివాహమునకు మరల నిటకు వచ్చెదము.

బాణు.—
రాణి.—
ఆహ్లా.—
కుంభా— } మహాప్రసాదము, మహాప్రసాదము.

శ్రీకృష్ణ.—కుమారా, అనిరుద్ధా, ఈయభ్యుదయములో నీకు ఇంక నేమనో రథముం దీర్తును?

అని.—లోకనాయకా,

ఉ. కూరిమిబంధు లై రసురకుంజరు, లంబుధి వేష్టి తోర్వరా
సార రసాయ నౌషధిగ సన్నుతి గన్నది పత్ని యయ్యె, నిం
డారె ముదంబు చిత్రయు సమంచితశీలునిఁ జెట్టఁ బట్టుటన్,
గోరిక లింక నేమి గలుగున్ గరుణాభరణాత్మ, చెప్పమా. ౧౧౦.

అయిన నిది యగుఁగాక.

(మంగళమహాశ్రీ)

శ్రీసుదతికాంతుకళఁ జెందినఘనుల్ జనుల
సేమమునె సేయుదురు గాతన్,
వాసవుఁడు గాలమున వర్షిలుతఁ, భూమియును
బంటయు నవారి యగుఁగాతన్,
వాసిమెయిఁ బైదలులు భర్తృహితవృత్తలయి
భాగ్యములఁ దేలుదురు గాతన్,
భాసుర మనీషి కవి వాగమృత వాహినుల
వర్తిలుత మంగళమహాశ్రీ. ౧౧౧.

ఉపనాటకము సమాప్తము.

---

౧౧౦ ప.—దానవేంద్రులు ప్రియబంధువు లయినారు. సముద్ర పరీత సర్వ భూమండలములోను శ్రేష్ఠ మైన దివ్యౌషధి యని ప్రసిద్ధి చెందినయుష నాకు భార్య యైనది. మాచెలి యయిన చిత్రరేఖయు మంచి మగనిం బడయుటచేత మాహృదయములకు ఆహ్లాదమయినది. కరుణాలంకృత హృదయుఁడా ఓ దేవా, ఇంకను కోరిక లేమి యుండును?

౧౧౧ ప.—శ్రీ...నుల్=లక్ష్మీనాథునియొక్క- కళను పొందిన గొప్పవారు - అనఁగా రాజులు. వాసవుఁడు=ఇంద్రుఁడు. పైదలులు=స్త్రీలు. భాసుర...శ్రీ=ప్రసిద్ధ విద్వాంసు లయిన కవులయొక్క- వాక్కు- లనెడి యమృత నదులయందు శుభ మయిన మహాశ్రీ వసించుఁ గావుత.

శ్రీ ర స్తు.

శ్రీ జార్జి రాజ చక్రవర్తికి మంగళము.

జయము జయము జార్జిరాజచక్రవర్తికిన్.
జయము జయము జార్జిరాజచక్రవర్తికిన్.

పుడమిఁ బంచమాంశ మెవఁడు ప్రోదిచేసెడిన్, జయము.
వెడల లేవని భువిని వీడి విధుఁడు సూర్యుఁడున్, ,,
ఢిల్లిలోన గద్దె నెవఁడు ఠీవి నెక్కెనో, ,,
తల్లి తండ్రి యెవఁడో మనకుఁ దాననిచ్చలున్, ,,

మంగళం బతనికిఁ జేయు మాధవుఁడు సదా,
మంగళం బతనికిఁ జేయు మాధవుఁడు సదా.